19వ వసంతంలోకి..

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

ప్రకాశం
బాపట్ల

బుధవారం 31 డిసెంబరు 2025 పేజీలు 8




# తగ్గిన నేరాలు పెరిగిన శిక్షలు

- ఈ ఏడాది 6.61 శాతం మేర తగ్గిన నేరాలు
- 2025 సంవత్సరంలో ఆయా కేసుల్లో మొత్తం 425 శిక్షలు
- సమర్ధవంత పోలీసింగ్ అమలులో సక్సెస్
- మహిళలకు సంబంధించి 17.8 శాతం తగ్గిన కేసులు
- రౌడీషీటర్స్ కదలికలపై ప్రత్యేక నిఘా పెట్టిన పోలీసులు
- ఈ ఏడాది పోలీసుల పని తీరుకు జిల్లా ఎస్పీ ప్రశంసలు
- పోలీసు వార్షిక నేర నివేదిక-2025 విడుదల చేసిన ఎస్పీ హర్షవర్ధన్‌రాజు

సూర్యప్రతినిధి, ఒంగోలు

జిల్లాలో ఈ ఏడాది నేరాల సంఖ్య గతంతో పోలిస్తే తగ్గడంతో పాటు, పలు సంచలనాత్మక కేసులను ఛేదించి, కీలక కేసుల్లో నిందితులకు జీవిత శిక్షలు పడేలా పోలీసులు చేశారు. అంతే కాదు,నేరాల నియంత్రణ, శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా సమర్థవంతమైన పోలీసింగ్ అమలు చేస్తూ జిల్లా పోలీస్ శాఖ ప్రణాళికాబద్ధంగా విశేష కృషి చేస్తోందని చెప్పవచ్చు.

పోలీసు శాఖకు సంబంధించిన వార్షిక నేర నివేదిక-2025ను జిల్లా ఎస్పీ వి.హర్ష వర్ధన్ రాజు విడుదల చేశారు. ఈ ఏడాది పోలీసుల పని తీరును ఎస్పీ ప్రశంసించారు. అందరి కృషితో జిల్లాలో నేరాల సంఖ్యను తగ్గించగలిగినట్లు పేర్కొన్నారు. ఈ ఏడాది అన్ని రకాల నేరాలకు సంబంధించి 2024లో 8371 కేసులు నమోదు కాగా.. ఈ ఏడాది ఆ సంఖ్య 7818కు పరిమితమైంది. అంటే 6.61 శాతం మేర నేరాలు తగ్గాయి. అలాగే, విచారణలో ఉన్న కేసులు 2024లో 11705 కేసులు ఉండగా, 2025లో 13018 కేసుల్లో 7897 కేసులను డిస్పోజల్ చేయడం ద్వారా 6 శాతం కేసులు తగ్గించటం జరిగింది. 2025లో బాడిలీ అఫెన్సు కేసులు 1122,

మిగతా 6లో



## సవాళ్లను సమర్ధవంతంగా అధిగమిస్తాం: ఎస్పీ

2026లో కూడా ఎదురయ్యే సవాళ్లను సమర్థవంతంగా అధిగమించి జిల్లా ప్రజలకు మెరుగైన సేవలు అందించేలా ప్రణాళికలు సిద్ధం చేయటం జరుగుతుందని ఎస్పీ హర్ష వర్ధన్‌రాజు స్పష్టం చేశారు. జిల్లాలో నేరాల నియంత్రణ, శాంతి భద్రతల పరి రక్షణలో పోలీస్ అధికారులు, సిబ్బంది సమిష్టిగా కృషి చేసిన ఫలితంగానే ఈ సంవత్సరంలో నేరాల రేటు గణనీయంగా తగ్గింది. ప్రజల సహకారం, ఆధునిక సాంకేతిక పరిజ్ఞాన వినియోగం, సమర్థవంతమైన పోలీసింగ్ విధానాలతో రాబోయే రోజుల్లో మరింత మెరుగైన సేవలు అందిస్తామన్నారు. కార్యక్రమంలో ఒంగోలు డిఎస్పీ ఆర్.శ్రీనివాసరావు, ఎస్‌బి ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు, డిసిఆర్బీ ఇన్స్పెక్టర్ దేవప్రభాకర్, ఐటి కోర్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు సిబ్బంది పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా వైకుంఠ ఏకాదశి



ముక్కోటి ఏకాదశి సందర్భంగా జిల్లాలోని ఆలయాలకు మంగళవారం వేకువజాము నుంచే భక్తుల తాకిడి పెరిగింది. ఉత్తర ద్వారంలో స్వామివారు దర్శనమిచ్చారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా విస్తృతంగా ఏర్పాట్లు చేశారు. ఈనేపథ్యంలో శ్రీ వేంకటేశ్వరస్వామివారిని ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు, సతీమణి నాగసత్యలతలు స్వామిని దర్శించుకున్నారు.

## శ్రీహరిహర క్షేత్రంలో వైభవంగా ముక్కోటి ఏకాదశి



8 లో...

### రెవెన్యూ డివిజన్ ఏర్పాటుతో
# నెరవేరిన ప్రజల ఆకాంక్ష

అద్దంకి, మేజర్‌న్యూస్: అద్దంకిలో రెవెన్యూ డివిజన్ ఏర్పాటుతో నియోజకవర్గ ప్రజల ఆకాంక్ష నెరవేరినట్లుయ్యిందని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. మంగళవారం పత్రికా ప్రకటన విడుదల చేసిన ఆయన మూడున్నరేళ్ల క్రితం జిల్లాల విభజనలో గత ప్రభుత్వం చేసిన తప్పిదాలను కూటమి ప్రభుత్వం సవరించిందని పేర్కొన్నారు. మంత్రి లోకేష్ యువగళం పాదయాత్ర సమయంలో ఇచ్చిన హామీ, ముఖ్యమంత్రి చంద్రబాబు మార్కాపురం జిల్లా ఏర్పాటుకు ఇచ్చిన మాటను ఖాయం చేస్తూ సోమవారం ఆమోదం తెలిపారని ఆనందం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలతో బాపట్ల జిల్లా కేంద్రానికి వెళ్లాలన్నా, చీరాల రెవెన్యూ డివిజన్ కేంద్రానికి చేరాలన్నా ఇబ్బందికరంగా ఉందన్నారు. ప్రజల ఆకాంక్షను తెలుసుకున్న కూటమి ప్రభుత్వం అద్దంకిని అటు ప్రకాశం జిల్లాలో కలపడమే కాకుండా రెవెన్యూ డివిజన్



ఏర్పాటు చేయడం పట్ల సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్, మంత్రివర్గ ఉపసంఘానికి నియోజకవర్గ ప్రజల తరపున కృతజ్ఞతలు తెలియజేశారు.

### నేడు ఆర్డీవో కార్యాలయం ప్రారంభం

అద్దంకి రెవిన్యూ డివిజన్ కార్యాలయం నూతనంగా అద్దంకి పట్టణంలోని ఆర్‌అండ్‌బి బంగ్లాలో బుధవారం ప్రారంభం కానుంది. ఆ మేరకు మంగళవారం రాత్రి తహసీల్దార్ శ్రీచరణ్ వెల్లడించారు. అద్దంకి, దర్శి

మిగతా 8లో

# కూటమి చేతల ప్రభుత్వం

- 95 ఎకరాల విశాలమైన ఎకో ఫారెస్ట్ పార్క్ వినూత్న
- సాంస్కృతిక, సినీ, క్రీడా వైభవాన్ని చాటి చెప్పేలా సెలబ్రేషన్స్
- ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే ఉగ్ర



హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: న్యూ ఇయర్ సందర్భంగా కనిగిరిలో ఒంగోలు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు, కనిగిరి శాసన సభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి ఆద్వర్యంలో జరుగుతున్న ఉత్సవ్ -2026 కళ, సాంస్కృతిక, సినీ, క్రీడా వైభవాన్ని చాటి చెప్పేవిధంగా కనిగిరి వాసులను అలరించనున్నాయి. రెస్టారెంట్‌లో నాలుగు గోడల మధ్య ఏసీలో కూర్చొని ఫుడ్ తినడం పాత పద్ధతి.. కానీ ఆరుబయట ఆహ్లాదకరమైన వాతావరణంలో నచ్చిన వాళ్ళతో కబుర్లు చెబుతూ రుచికరమైన ఆహారాన్ని ఆస్వాదించడం ప్రస్తుతం ట్రెండ్‌గా మారిన నేపధ్యంలో కనిగిరి ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి నూతన సంవత్సరం సందర్భంగా కనిగిరిలో ఏర్పాటు చేస్తున్నారు. కనిగిరి - హెచ్‌ఎం పాడు రోడ్డులో 95 ఎకరాల విశాలమైన ఎకో ఫారెస్ట్ పార్క్ లో గురువారం ఉదయం నుంచి సాయంత్రం వరకు నియోజకవర్గ ప్రజల కోసం ఉత్సవ్ -2026 (మన ఊరు-మన ఉగ్ర) పెద్ద ఎత్తున సెలబ్రేషన్స్

మిగతా 8లో

# కూటమి పాలనతో రాష్ట్రానికి కొత్త ఉత్సాహం

- సూపర్ సీక్స్‌తో సంక్షేమ విప్లవం
- ప్రజాభిప్రాయం మేరకు నూతన జిల్లాలు
- సీఎం చంద్రబాబు పాలన దేశానికి ఆదర్శం
- స్వర్ణాంధ్రంగా తీర్చిదిద్దడమే మా లక్ష్యం
- ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు

పర్చూరు, మేజర్‌న్యూస్: రాష్ట్రాన్ని సమగ్ర అభివృద్ధి దిశగా తీసుకెళ్లడంలో కూటమి ప్రభుత్వం చరిత్రాత్మక విజయాలను సాధించిందని పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అన్నారు. ఈ మేరకు ఆయన పాత్రికేయులతో మాట్లాడారు. ప్రజల సంక్షేమమే లక్ష్యంగా, పారదర్శక

మిగతా 8లో





## మదన గోపాలస్వామి ఆలయంలో వైకుంఠ ద్వార దర్శనం

చీరాల, మేజర్‌న్యూస్: వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని బాపట్ల జిల్లా చీరాల పట్టణంలోని వైష్ణవాలయాలు మంగళవారం తెల్లవారు జామునుంచే భక్తులతో కిటకిటలాడాయి. ముఖ్యంగా పేరాల ప్రాంతంలోని శ్రీ మదన గోపాలస్వామి ఆలయంలో ఉదయం నుంచే భక్తుల రద్దీ కొనసాగింది. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు, విశేష అలంకార సేవలు నిర్వహించి, శాస్త్రోక్తంగా వైకుంఠ ద్వార దర్శనాన్ని భక్తులకు అందించారు. దర్శనానంతరం భక్తులకు తీర్థప్రసాదాల పంపిణీ చేపట్టారు. స్వామివారి దర్శనం కోసం పెద్ద సంఖ్యలో భక్తులు తరలిరావడంతో ఆలయ ప్రాంగణం భక్తిశ్రద్ధలతో నిండిపోయి ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. ఈ పూజా కార్యక్రమాల్లో ఆలయ ప్రధాన అర్చకులు రావులకొల్లు వెంకటరంగా చార్యులు, ఆయన కుమారుడు చెన్న కృష్ణమాచార్యులు విశేష సేవలు అందించారు.



## మేరీ థెరీశమ్మను సత్కరించిన ఉపాధ్యాయులు

వేమురు(భట్టిప్రోలు)మేజర్‌న్యూస్: జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జంపనిలో పని చేస్తున్న కె మేరీ థెరీశమ్మ, సోషల్ అసిస్టెంట్ ఈనెల 31 న ఉద్యోగ విరమణ చేయనున్నారు. వినేపద్యంలో మంగళవారం ఆయనను సత్కరించారు. అందులో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయు లు కే బదరి నారాయణ వేమూరు మండల విద్యాశాఖధికారి 2 అంకా రావు ఎస్ఎంసి ఛైర్మన్ విజయ్ బాబు బంధువులు ఉపాధ్యాయులు పాల్గొని సత్కరించారు.

## నేడు చార్వాక వెంకటేశ్వర్లు సంతాప సభ

ఇంకొల్లు, మేజర్‌న్యూస్: చార్వాక తెలుగు మాసపత్రిక ఎడిటర్, రాడికల్ హ్యూమనిస్ట్ తోటకూర వెంకటేశ్వర్లు సంతాప సభ ఇంకొల్లులోని రావిపూడి వెంకటాద్రి మీటింగ్ హాల్లో బుధవారం ఉదయం జరగుతుందని భారత హేతువాద సంఘం ప్రధాన కార్యదర్శి మేడూరి సత్యనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. సంతాప సభకు బంధుమిత్రులు అందరూ తప్పనిసరిగా హాజరు కావాలని సత్యనారాయణ కోరారు.



## వృద్ధురాలి మెడలో ఆభరణాలు లాక్కెళ్ళిన దుండగులు

అద్దంకి, మేజర్‌న్యూస్: వృద్ధురాలి మెడలో బంగారు ఆభరణాలను గుర్తు తెలియని వ్యక్తులు లాకెళ్ళారు. ఈ సంఘటన అద్దంకి పట్టణంలోని మాధవస్వామి గుడి సమీపంలో మంగళవారం మధ్యాహ్నం జరిగింది. పోలీసులు అందించిన సమాచారం మేరకు పట్టణంలోని అత్తులూరి వారి బజారులో నివాసం ఉంటున్న అమరా శ్రీరాములు, సుశీల దంపతులు ముక్కోటి సందర్భంగా మాధవస్వామి, కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవాలయాలకు వెళ్లి తిరిగి ఇంటికి వస్తున్నారు. ఆ సమయంలో ద్విచక్ర వాహనంపై వచ్చిన ఇద్దరి యువకులు సుశీల మెడలోని తొమ్మిది సవర్ల బంగారు ఆభరణాలను (నాను తాడు నల్లపూసల గొలుసు ముత్యాల దండ) లాక్కెళ్ళారు. ఈ నేపథ్యంలో వృద్ధురాలు కింద పడటంతో తలకు స్వల్ప గాయాలయ్యాయి. గాయపడిన ఆమెను అద్దంకి ప్రభుత్వం వైద్యశాలకు తరలించారు. విషయం తెలుసుకున్న సిఐ సుబ్బరాజు బాధితురాలుని విచారించి చుట్టుప్రక్కల ప్రాంతాలలో నిందితుల కోసం ఆరా తీశారు. బాధితురాలు సుశీల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు సిఐ తెలిపారు.

# వైభవంగా ముక్కోటి ఏకాదశి వేడుకలు

తర్లుపాడు, మేజర్‌న్యూస్: మండల కేంద్రం లోనిశ్రీరుక్మిణి, సత్యభామసమేత వేణుగోపాల స్వామి ఆలయం ముక్కోటి వైకుంఠ పర్వదినాన్ని పురస్కరించుకుని భక్తులతో కిక్కిరిసింది. స్వామివారి ఉత్తర ద్వార దర్శనం అత్యంత వైభవంగా నిర్వహించబడింది. ఆధ్యాత్మికశోభతో ఆలయం ముక్కోటి ఏకాదశిని పురస్కరించుకుని ఆలయ ఈఓ ఈద్గుల చెన్నకేశవ రెడ్డి,ఆధ్వర్యంలో భక్తులకుకట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశారు. ఆలయ ధర్మకర్త జవ్వాజి విజయ భాస్కర్, పర్యవేక్షణలో వేకువజాము నుంచే భక్తులుస్వామివారినిదర్శించుకునేందుకు బారులు తీరారు. ఆలయ అర్చకులు కారంపూడి రమణ చార్యులు, కారంపూడి సాయి మోహన్, స్వామివారికి విశేష పూజలు, అభిషేకాలు నిర్వహించి ఉత్తర ద్వారదర్శనాన్ని ప్రారంభించారు. ముక్కోటి ఏకాదశి ఉభయ దాతలుగా జవ్వాజి విజయ భాస్కర రావు, వారిధర్మపత్ని శేషుకుమారి, కుమారుడు జవ్వాజి సాయికృష్ణ, వ్యవహరించారు. స్వామివారిసేవలో భాగంగావీరు ప్రత్యేకకార్యక్ర మాలను నిర్వహించారు. భక్తులకు ప్రసాదవితరణ విచ్చేసిన వందలాదిమంది భక్తులకు లడ్డు ప్రసాదాన్ని పోలేపల్లి జనార్ధన్, వారి ధర్మపత్నిలక్ష్మి పంపిణీచేశారు. దర్శనం అనంతరంభక్తులకుఆలయ ప్రాంగణంలోనే అల్పాహార ఏర్పాట్లు చేశారు. అల్పాహారం, ధనుర్మాశం, నెలరోజులు స్వామివారికి అలంకరణ పూల దాతలు కి.శే.గోపు వెంకటయ్య, జ్ఞాపకార్ధం వీరిధర్మపత్ని శ్రీదేవి, కుమారులు గోపువెంకటేష్, గంగాధర్ వారు వ్యవహరించారు. కెవిఆర్,హెల్త్



క్లినిక్ ఏర్పాటుచేశారు. స్వామివారికీ దేవతావస్త్ర ములు సమర్పించినవారు. కీ,శే,గాధంశెట్టి సుబ్బ రామయ్య, సహోదరులు గాధంశెట్టి సుబ్బరత్నం, వీరిసతీమణికృష్ణకుమారి, సమర్పించారు. స్వామి వారు మాడవిధుల్లో విహారిస్తూ భక్తులకు దర్శనం ఇచ్చారు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీరుక్మిణి, సత్యభామ, సమేత వేణుగోపాలస్వామి, వారిని సేవించి పునీతులయ్యారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

## తిరుమల నిత్యాన్న ప్రసాదానికి కూరగాలయయలు వితరణ



పర్చూరు, మేజర్‌న్యూస్: ముక్కోటి ఏకాదశిని పురస్కరించుకొని తిరుమల నిత్య అన్న ప్రసాదానికి మండలంలోని నాగుల పాలెం గ్రామానికి చెందిన మాజీ జడ్పిటిసి సభ్యులు, కొల్లా సుభాష్ బాబు భార్య దివంగత కొల్లా గంగాభవాని జడ్పిటిసి సభ్యురాలు జ్ఞాపకార్థం తిరుమలకు కూర గాయలు పంపారు సుమారు లక్షన్నర విలువైన వివిధ రకాలతో కూడిన పదివేల కిలోల కూరగాయలు టీటీడీ దేవస్థానం నుండి వచ్చిన ప్రత్యేకంగా వాహనంలో కూరగాయలను. గ్రామానికి చెందిన మహిళలు సంకీర్తనల నడు మ.నాగులపాలెం గ్రామము నుండి మంగళ వారం తిరుమలకు తరలి వెళ్ళింది దాదాపు లక్ష మంది అన్న ప్రసాదానికి సరిపోయో కూరగాలను సమకూరిచిన దాత సుభాష్ బాబు తో పాటు కుటుంబసభ్యలను విజయ వాడకు చెందిన శ్రీ వెంకటేశ్వర స్వామి భక్త సమాజం సభ్యులు అభినందిచారు . తమ సమాజం ద్వారా దాతల సహకారంతో ఇప్పటి వరకు 232, లారీల కూరగాయలు తిరుమలకు పంపినట్లు భక్త సమాజం ప్రతినిధి శ్రీనివాస్ తెలిపారు.

## ముక్కోటి ఏకాదశి సందర్భంగా ప్రత్యేక పూజలు



పర్చూరు, మేజర్‌న్యూస్: ముక్కోటి ఏకాదశి సందర్భంగా మంగళవారం స్థానిక దేవాలయంలో వేకువజాము నుంచే ప్రత్యేక భక్తులు పూజలు ఘనంగా నిర్వహించారు. తెల్లవారుజామునే ఆలయ అర్చకులు సుప్రభాత సేవతో కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా అభిషేకాలు, ప్రత్యేక అలంకరణలు, వేదమంత్రాల పారాయణం భక్తిశ్రద్ధ లతో సాగాయి. అదే సమయంలో కురిసిన మం చు ఆలయ పరిసరాలను మరింత ప్రశాంతంగా మార్చింది. చలి మంచు ను లెక్కచేయకుండా తెల్లవారుజామునే భక్తులు పెద్ద సంఖ్యలో దేవాలయానికి చేరుకొని స్వామివారి దర్శించు కోని ప్రత్యేక పూజలు నిర్వహిచారు ఆలయ ప్రాంగణంలో దీపారాధన, భజనలు నిర్వహించగా, భక్తులు ఆధ్యాత్మిక వాతావరణంలో భక్తలు పరవశించి పోయారు. భక్తుల సౌకర్యార్థం ఆలయ కమిటీ ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. ము క్కోటి ఏకాదశి పర్వదినం భక్తుల్లో భక్తి, ఆధ్యాత్మిక భావాలను మరింత పెంపొందించింది.

## 'సూర్య' క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఎరిక్షన్‌బాబు



పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: ఎర్రగొండపాలెం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు ఆధ్వర్యంలో సూర్య 2026 నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో సూర్య పత్రిక రిపోర్టర్ కందుల కాశిరెడ్డి, దోర్నాల తెలుగు దేశం పార్టీ నాయకులు సొసైటీ ప్రెసిడెంట్ బట్టు సుధాకర్ రెడ్డి, రాష్ట్ర లీగల్ సెల్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వల్లపునేని కాశయ్య, జిల్లా తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి, కొప్పుల వెంకట సుబ్బారెడ్డి, దోర్నాల తెలుగుదేశం మండల పార్టీ అధ్యక్షులు షేక్ మాబు, బిసి సెల్ నాయకులు, తెలుగుదేశం జిల్లా కార్యదర్శి దేవయ్య యాదవ్, కడిమెట్ల శ్రీనివాస్ యాదవ్, పొందుగుల రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ముక్కోటి ఏకాదశిలో పెంచికల రామకృష్ణ



హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని నందనవనం గ్రామంలోని వెలసిన రామాలయంలో ఉదయం ముక్కోటి ఏకాదశి పండుగ సందర్భంగా తెలుగుదేశం పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షు లు పెంచికల రామకృష్ణ ధర్మపత్ని మంజుల పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారికి నైవేద్యంగా సమర్పించారు. పూజారి గ్రామస్తులు పాల్గొన్నారు.



## మండల విఆర్‌ఓల సంఘం ఏకగ్రీవం

నగరం, మేజర్‌న్యూస్: నగరం మండల గ్రామ రెవెన్యూ అధికారుల సంఘాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పెదపల్లి విఆర్‌ఓ వి. కృష్ణమూర్తి అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో స్థానిక మండల అధ్యక్షుడుగా గంటా శ్యాంకుమార్, ఉపాధ్యక్షుడుగా పేటేటి చిట్టిబాబు, జాయింట్ సెక్రటరీగా జి. విజయలక్ష్మి, జాయింట్ సెక్రటరీగా ఎస్‌కె జబిరుల్లా, ట్రెజరర్‌గా టి. మధునాగబాబులను ఎన్నుకున్నారు. అనంతరం మండల తహశీల్దార్ జి. నాంచారయ్యకు ఎంపికైన కార్యవర్గ జాబితాను అందజేశారు.



## 'సూర్య' క్యాలెండర్‌ను ఆవిష్కరించిన తహసీల్దార్ శ్రీనివాసరావు

కొండేపి, మేజర్‌న్యూస్: నేటి దినపత్రిక సూర్య క్యాలెండర్‌ను మంగళవారం కొండేపి తహశీల్దార్ శీలం శ్రీనివాస రావు తమ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తాహశీల్దార్ మాట్లాడుతూ సూర్య దినపత్రిక ప్రజా సమస్యలను నిష్పక్షపాతంగా వెలుగులోకి తీసుకొస్తు విశ్వసనీయతను సంపాదించుకున్నదని అన్నారు ప్రజలకు ఉపయోగపడే వార్తలతో పాటు సమాజాభివృద్ధికి తోడ్పడే సమాచారాన్ని అందిస్తు పాఠకుల మన్ననలు పొందుతున్న పత్రిక సూర్య పత్రిక అన్నారు. నేటి దిన పత్రిక సూర్య మండల రిపోర్టర్ గంటేనపల్లి మల్లిఖార్జున రావు, టిడిపీ సీనియర్ నాయకులు బూదవాటి సోమయ్య తదితరులు ఉన్నారు.

## సోలో డాన్సులో యామిని శ్రీజకు ద్వితీయస్థానం



కర్లపాలెం, మేజర్ న్యూస్: బాపట్లలో జిల్లా స్థాయిలో పాటలు ,డాన్స్ పోటీలు నిర్వహించారు. కర్లపాలెం మండలం ఇందిరానగర్ పాఠశాల విద్యార్థి పి. యామిని శ్రీజ ప్రతిభకనబరచి సోలో డాన్స్ లో ద్వితీయ బహుమతి సాధించింది. భవిత సెంటర్స్ జిల్లా సమన్వయకర్త మట్ట జోష్నా , న్యాయ నిర్ణీత పెదగొల్లపాలెం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పత్తిపాటి సుభాషిని చేతుల మీదగా బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు నరాలశెట్టి లక్ష్మీప్రసన్న పాల్గొన్నారు.



## ఆలయంలో డిఎస్పీ పూజలు

పీసీపల్లి, మేజర్‌న్యూస్: ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని పామూరులోని శ్రీ మదన వేణుగోపాల స్వామి ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో కనిగిరి డిఎస్పి సాయి ఈశ్వర్ యశ్వంత్ కుటుంబ సభ్యులతో కలిసి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. వేద పండితుల ఆశీర్వచనాలు స్వీకరించి ప్రజలకు శాంతి, భద్రత,సమృద్ధి కలగాలనిహృదయపూర్వకంగా ప్రార్థించారు.

## డీసీపీకి రాయుడు సత్కారం




పీసీపల్లి,మేజర్‌న్యూస్: నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని తెలంగాణాలోని బాలానగర్ డీసీపీ కార్యాలయంలో మంగళవారం ఘనంగా శుభాకాంక్షలు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శేర్లింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఆర్గనైజింగ్ సెక్రటరీ కందిమళ్ళ రాయుడు డీసీపీ సురేష్ కుమార్ ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి, శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా కందిమళ్ళ రాయుడు మాట్లాడుతూ ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణలో పోలీస్ శాఖ సేవలు ప్రశంసనీయమని తెలిపారు. ప్రజలకు న్యాయం చేకూర్చడంలో పోలీస్ విభాగం కీలక పాత్ర పోషిస్తుందన్నారు.

## ఏపిటిఎఫ్ డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ

పీసీపల్లి, మేజర్‌న్యూస్: ఏపిటిఎఫ్ పామూరు మండల శాఖ ఆధ్వర్యంలో నూతన సంవత్సర డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం మంగళవారం సాయంత్రం పట్టణంలోనే ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జరిగింది. విద్యాశాఖ అధికారి పి.కోటిరెడ్డి హాజరై డైరీ, క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏపిటిఎఫ్ అధ్యక్షుడు మేకల శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి షేక్ ఖాజా మస్తాన్, జిల్లా కౌన్సిలర్ మచ్చ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ముక్కోటి ఏకాదశి వేడుకలు



టంగుటూరు, మేజర్‌న్యూస్: మండలంలో మంగళవారం జరిగిన ముక్కోటి ఏకాదశి పర్వదిన వేడుకలలో మండల ప్రజలు భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. మండలంలో తెల్లవారుజామునే భక్తులు పలు దేవాలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. టంగుటూరులో చెన్నకేశవ స్వామి ఉత్తర ద్వారమున భక్తులకు దర్శనం ఇచ్చారు. ఈసందర్భంగా భక్తులు పూజలు నిర్వహించి హారతులు అందుకున్నారు. పురం సెంటర్లోలేదోటమ్మా తల్లి ఉత్తర ద్వారమున భక్తులకు దర్శనం ఇచ్చారు. శివాలయంలో నాగేశ్వర స్వామి ఉత్తర ద్వారం ను భక్తులకు దర్శనమీయుగా భక్తులు పూజలు నిర్వహించి హారతులు అందుకున్నారు. పోలేరమ్మ తల్లి, గంగమ్మ తల్లి, పంచముఖేశ్వర ఆంజనేయ దేవాలయాలలో భక్తులు పూజలు నిర్వహించి తీర్థప్రసాదం స్వీకరించారు. ఈ సందర్భంగా పలువురు దేవుళ్ళ ఉత్సవ విగ్రహాలను గ్రామోత్సవం నిర్వహించారు.

# సూర్యదినపత్రిక క్యాలెండర్‌ను ఆవిష్కరణ



పొదిలి, మేజర్‌న్యూస్: పత్రికా రంగంలో తనదైన ముద్ర వేస్తూ, ప్రజా పక్షాన నిలుస్తున్న సూర్య దిన పత్రిక 2026 నూతన క్యాలెండర్‌ను మంగళ వారం మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి, సీఐ రాజేష్ లు ఆవిష్కరించారు. స్థానిక విశ్వనాథపురం కాలేజీ వద్ద జరిగిన ఈ కార్యక్రమంలో వారు ముఖ్య అతిథిగా పాల్గొని 2026 నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సూర్య దినపత్రిక విలువలతో కూడిన జర్నలిజం చేస్తూ, ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న పత్రికా యాజమాన్యాన్ని, సిబ్బందిని వారు ఈ సందర్భంగా ప్రత్యేకంగా అభినందించారు. భవిష్యత్తులో సూర్య దినపత్రిక మరిన్ని విజయాలు సాధించాలని, దినదినా భివృద్ధి చెందుతూ పాఠకులకు మరింత చేరువ కావాలని ఆకాంక్షించారు. ఆవిష్కరణ కార్యక్రమంలో ఏంసి చైర్మన్లు డాక్టర్ సయ్యద్ ఇమామ్‌సాహెబ్, మాలపాటి వెంకటరెడ్డి, టిడిపి రాష్ట్ర కార్యదర్శి గునుపూడి భాస్కర్, టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వరికుంట్ల అనిల్, రాష్ట్ర తెలుగురైతు కార్యదర్శి ఆవులూరి ఎలమంద, మండల కన్వీ నర్ దోర్నాల అంజిరెడ్డి, పట్టణ కన్వీనర్ ముల్లా ఖుద్దూస్, మాజీ మండల కన్వీనర్ మీగడ ఓబులరెడ్డి, శివాలయం చైర్మన్ ఒగ్గు వెంకట రామయ్య, మాజీ శివాలయం చైర్మన్ సామంతపూడి నాగేశ్వరరావు, రాష్ట్ర లీగల్ సెల్ కార్యదర్శి ఎస్ఎం భాష, జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ రసూల్ మొహమ్మద్, జిల్లా అధికార ప్రతినిధి షేక్ యాసిన్, మాజీ ఉప సర్పంచ్ జిలాని భాష, ప్రముఖ విద్యుత్ కాంట్రాక్టర్ తానికొండ వెంకట్రావు, కాసు చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కాసువెంకటేశ్వర్ రెడ్డి, మాదాలవారిపాలెం సొసైటీ అధ్యక్షులు ఎర్రం రెడ్డి వెంకటేశ్వరరెడ్డి, కొనకొన మెట్ల మండల కన్వీనర్ మోరబోయిన బాబురావు యాదవ్, గొట్ల గట్టు సర్పంచ్ పెరికే సుఖదేవ్, ఏఎంసీ డైరెక్టర్ రోళ్ళ శ్రీను,మాజీ వార్డు సభ్యులు జ్యోతి మల్లికార్జున,టిడిపి మండల, ఎస్సీ సెల్ నాయకులు ముక్కెర కిరణ్, షేక్ అల్లబకాష్, వీరిశెట్టి సురేష్, మాదాలవారిపాలెం సొసైటీ డైరెక్టర్ బత్తిన ఓబయ్య, సామిరాజా, కల్లూరి సోమయ్య, మండల, పట్టణ నాయకులు పాల్గొన్నారు.

## తాళ్ళూరులో ఘనంగా వైకుంఠ ఏకాదశి వేడుకలు



తాళ్లూరు, మేజర్‌న్యూస్: మండలంలోని తూర్పు గంగవరం గ్రామంలో కోదండ రామ దేవాలయంలో వైకుంఠ ఏకాదశి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కోదండ రామాలయ పూజారి సీతారామ దీక్షితులు స్వామివారిని తెల్లవారుజాము నుంచి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించి పట్టు వస్త్రాలతో పలు రకాల పూలదండలతో స్వామివారిని ప్రత్యేకంగా అలంకరణ చేశారు. వచ్చిన భక్తులు స్వామివారి నామస్మరణ చేసి దర్శనం చేసుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. అలాగే.బొద్దు కూరపాడు గ్రామంలోని శ్రీదేవి భూదేవి సమేత మాధవస్వామి దేవాలయంలో వైకుంఠ ఏకాదశి పర్వదినం సందర్భంగ దేవాలయం ఆవరణలో ప్రత్యేక పూజలు నిర్వహించి గ్రామంలోని వీధులలో శ్రీదేవి, భూదేవి, మాధవస్వామి వార్లను భక్తిశ్రద్ధలతో, గ్రామంలో ఉత్సవ కార్యక్రమం నిర్వహించారు. ప్రతి సంవత్సరం పూర్వకాలం నుండి వైకుంఠ ఏకాదశి కార్యక్రమమును వంశపారం పర్యంగా నిర్వహిస్తున్న రాచపూడి మాణిక్యరావు కుమారులు కోటి, రాజు , ప్రసాదు దంపతులు పాల్గొని ఘనంగా నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంచిపెట్టారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, మహిళలు, ఆలయ పూజారి వాసు పంతులు పాల్గొన్నారు.

## కబడ్డీ క్రీడాకారిణి సాయిలతకు అభినందనలు



చీమకుర్తి, మేజర్‌న్యూస్: విద్యానికేతన్ హైస్కూల్లో 10 తరగతి చదువుతున్న అరికాటి సాయిలత ఇటీవల పశ్చిమ బెంగాల్లో డిసెంబర్ 25, 26, 27, 28 తేదీల్లో జరిగినటువంటి జూనియర్ కబాడీ టోర్నమెంట్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తరపున ఆడటం జరిగింది. పాఠశాలలో జరిగిన అభినందన కార్యక్రమంలో క్రీడాకారిణి సాయి లతకు అభినందన వెల్లువ. విద్యానికేతన్ హైస్కూల్ కరస్పాండెంట్ పి రవీంద్ర బాబు జాతీయస్థాయి కబాడీ క్రీడాకారిణి "సాయిలత"ను శాలువా, పుష్ప గుచ్ఛం, పూలతో సత్కరించి అభినందించడం జరిగింది, రవీంద్రబాబు మాట్లాడుతూ మాస్కూల్లో చదువుతోపాటు క్రీడలకు ప్రాముఖ్యత ఇవ్వటం జరుగుతుందని దానికి నిదర్శనం మా విద్యార్థిని సాయిలత అని కొనియాడారు. అభినందన కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, శ్రీనివాసరావు, ప్రమీల, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, పి ఈ టి టీచర్ కోటేశ్వరరావు, కోచ్ కురిచేటి వెంకట్, "సాయిలత"ను తదితరులు అభినందించిన వారిలో ఉన్నారు.

## భక్తిశ్రద్ధలతో వైకుంఠ ఏకాదశి పండుగ



పంగులూరు, మేజర్‌న్యూస్: మండల ప్రజలు వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని ఘనంగా భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. మండలంలోని శైవ క్షేత్రాలన్నీ భక్తులతో కిటకిటలాడాయి. గోవిందా గోవిందా అంటూ భక్తుల నామస్మరణతో దేవాలయ ప్రాంగణాలు మారుమోగాయి. వైకుంఠ ఏకాదశి సందర్భంగా పంగులూరు రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాల స్వామి ఆలయంలో వందలాదిమంది భక్తులు పూజలు నిర్వహించారు. ఉత్తర ద్వార దర్శనం కోసం బారులు తీరారు. మండలంలోని పలు ఆలయాలలో స్వామి వారి ఉత్తర ద్వార దర్శనం కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. అధిక సంఖ్యలో భక్తులు స్వామివారిని అమ్మవారిని దర్శించి పూజలు నిర్వహించారు.



## ఘనంగా గంగసాని కుమారుడి జన్మదిన వేడుకలు

పామూరు, మేజర్‌న్యూస్: పామూరు మండల వైయస్సార్సీపి అధ్యక్షుడు గంగసాని హుస్సేన్ రెడ్డి, ఎంపీపీ గంగసాని లక్ష్మీ చిన్న కుమారుడు యతీంద్ర రెడ్డి పుట్టినరోజు వేడుకలు మంగళవారం బెంగళూరులోని వారి నివాసంలో కుటుంబ సభ్యుల మధ్య ఘనంగా నిర్వహించారు. కేక్ కటింగ్‌చేసి తల్లి తండ్రులు తమ కుమారుడికి నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో సుఖసంపన్న జీవితంతో ముందుకు సాగాలని హృదయపూర్వకంగా ఆశీర్వదించారు. కుటుంబ సభ్యులు, సన్నిహితులు, మిత్రులు ఈ వేడుకలో పాల్గొని హర్షం వ్యక్తం చేసి ప్రేమతో శుభాకాంక్షలు తెలియజేశారు.

## శబరిమల యాత్రకు ప్రజాపతి



పిసీపల్లి, మేజర్‌న్యూస్: శ్రీ కుమ్మర శాలివహన సంఘం అధ్యక్షుడు, నారాయణస్వామి అన్నదాన గౌరవ అధ్యక్షులు గురజాల శ్రీనివాసులు ప్రజాపతి మంగళం భక్తిశ్రద్ధలతో ప్రజాపతి అయ్యప్ప స్వామి మందిరంలో ఇరుముసుడులు కట్టుకొని శబరిమల అయ్యప్ప మందిరానికి యాత్రగా బయలుదేరారు. అయ్యప్ప మాల ధరించి స్వామి నామస్మరణతో ఆధ్యాత్మిక వాతావరణంలో నిర్వహించిన ఈ కార్యక్రమం భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. అయ్యప్ప స్వామి ఆశీస్సులతో ప్రజలకు శాంతి, సుఖసంతోషాలు కలగాలని గురజాల శ్రీనివాసులు ప్రజాపతి ఈ సందర్భంగా ఆకాంక్షించారు.

## నష్టపరిహారం చెక్కును అందజేసిన ఫారెస్ట్ అధికారులు

పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: మండలంలోని బోడే నాయక్ తండాకు చెందిన దుమావత్ బాలాజీ నాయక్ పత్తి పంటను అడవి పందులు తీవ్రంగా నాశనం చేశాయి. పత్తి పంట నష్టపరిహారము కిందదోర్నాల అటవీ శాఖ తరపున అధికారులు 30 వేల రూపాయల చెక్కుల నుమంజూరు. చేశారు. పంట నష్టపోయిన రైతు దుమావత్ బాలాజీ నాయక్‌కు 30 వేల రూపాయల చెక్కును దోర్నాల సెక్షన్ అధికారి యు.ప్రభు కుమార్ ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ జి.గంగాధర్ రావులు మంగళవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో అటవీశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## వైభవంగా సంకీర్తన కార్యక్రమం

త్రిపురాంతకం, మేజర్‌న్యూస్. తొలి ఏకాదశి పండుగ సందర్భంగా స్థానిక కోదండరాం స్వామి వెంకటేశ్వర స్వామి త్రిపురాంతకేశ్వర స్వామి వారి భక్తులు పురవీధులలో మేళ తాళాలతో నగర సంకీర్తన కార్యక్రమం వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో 24 గ్రామపంచాయతీలోని భక్తులందరూ పాల్గొని కార్యక్రమాన్ని ఘనంగా విజయవంతం చేశారు.



సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల



## ప్రసన్నాంజనేయ స్వామి ఆలయంలో ముక్కోటి ఏకాదశి

అద్దంకి, మేజర్‌న్యూస్: అద్దంకి మండలం శ్రీ సింగరకొండ ప్రసన్నాం జనేయ స్వామి దేవాలయంలో ముక్కోటి ఏకాదశి సందర్భంగా ఉత్తర ద్వారం నుంచి స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యే క అలంకరణలో భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. స్వామివారి పూజా కార్యక్రమాలు అంగరంగ వైభవంగా జరిగాయి. స్వామి వారిని భక్తులందరూ స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమిషనర్ మదమంచి తిమ్మ నాయుడు, మేదరమెట్ల శంకర్ రెడ్డి కుటుంబ సభ్యులు, పాలకమండలి సభ్యులు పద్మజ, నాగమ్మ, వెంకటరత్నం ,బత్తుల చంద్రశేఖర్, సురేష్ బాబు, మద్ద ఆంజనేయులు సునీత, ఏల్చూరి గోపికృష్ణ వెంకటనారాయణమ్మ, కోనంకి సుబ్బారావు పాల్గొన్నారు.



## గవర్నర్‌ను కలిసిన కలెక్టర్ వినోద్‌కుమార్

సూర్యప్రతినిధి, బాపట్ల

బాపట్ల జిల్లా, పాండురంగ పురం. గోల్డెన్ సాండ్స్ లో ఉన్న రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ ని బాపట్ల జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్‌కుమార్ మర్యాదపూర్వకంగా కలసి పూల మొక్కను అందజేశారు. అక్కడి ఏర్పాట్లను గురించి ఆరా తీశారు. కొద్ది సేపు గవర్నర్ గారితో కలెక్టర్ మాట్లాడారు.



## పట్టాభి సీతారామస్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు

సిఎస్‌పురం, మేజర్‌న్యూస్: మండలంలోని బోయమడుగుల గ్రామంలో అతిపురాతన చారిత్రాత్మక పట్టాభి సీతారామచంద్రస్వామి దేవస్థానంలో వైకుంఠ ఏకాదశి సందర్భంగా మంగళవారం ఉత్తర ద్వార దర్శనం ఏర్పాటు చేసి ప్రత్యేక పూజలు చేశారు.ఈసందర్భంగా ఉదయం స్వామివార్లకు అభిషేకం పూజలు నిర్వహించి తదుపరి విశేష అలంకరణ చేసి విశేషపూజలు అదేవిధంగా మహాపుష్పాభిషేకం నిర్వహించగా భక్తులు ఉత్తర ద్వారం గుండా స్వామివారిని దర్శించుకుని పూజలుచేసి తీర్థప్రసాదాలు స్వీకరించారు.ఈసందర్భంగా శ్రీదేవి భూదేవి మహావిష్ణువును ప్రత్యేక పల్లకిపై ప్రతిష్ఠించి పూజలు చేశారు. అదేవిధంగా రామధనస్సుకు ప్రత్యేక పూజలుచేసి అలంకరణగా ప్రదర్శించారు.ఈసందర్భంగా భక్తులకు భోజనవితరణ నిర్వహించారు.వైకుంఠ ఏకాదశి సందర్భంగా దేవస్థానం ఆవరణలో సందడి నెలకొన్నది.

# క్రికెట్ విజేతలకు బహుమతులు అందజేసిన ఎమ్మెల్యే ఉగ్ర





సిఎస్ పురం,మేజర్ న్యూస్: మండలంలోని డిజిపేట యూత్ అధ్వర్యంలో నిర్వహించిన మెగా క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు మంగళవారం కనిగిరి ఎమ్మెల్యే,జిల్లా టీడీపీ అధ్యక్షుడు డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి బహుమతులు అందజేశారు. ఈనెల ఏ3వతేది నుండి జరిగిన టోర్నమెంటులో మొత్తం 20జట్లు పాల్గొనగా మంగళవారం జరిగిన ఫైనల్ మ్యాచ్ పామూరు సైలెంట్ కిల్లర్స్ జట్టు డిజిపేట సివైసిఏ జట్టు తలపడగా పామూరు జట్టు విజేతగా నిలిచింది.విజేతలకు ప్రధమ బహుమతి 30,016 రూపాయలు మండలంలోని డిజిపేట పంచాయతీ కిష్టంనాయునిపల్లెకు చెందిన తులాబందుల చినగురవయ్య కుమారులు రవీంద్ర,సురేంద్ర సమకూర్చగా రెండవ బహుమతి 20,016 రూపాయలు ఊటుకూరి ప్రసాద్ సమకూర్చారు. అదేవిధంగా మూడవ బహుమతి 10,016 రూపాయలు పావలి తిరపతయ్య (పెద్దాయన) సమకూర్చారు. ఈసందర్భంగా విజేతలకు బహుమతులు అందజేసిన ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డి అనంతరం మాట్లాడుతూ పండుగలకు యువతను ప్రోత్సహించేలా క్రీడలు నిర్వహించడం అభినందనీయమని క్రీడలు క్రీడాకారుల్లో ఉత్సహం కలిగిస్తాయని టోర్నమెంట్ నిర్వాహకులకు బహుమతులు సహకరించిన దాతలుకు క్రీడాకారులుకు ప్రత్యేక అభినందనలు తెలుపుతున్నట్లు ఎమ్మెల్యే అన్నారు.ఈకార్యక్రమంలో ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డి, నాయకులు బొబ్బూరి రమేష్, డాక్టర్ బొమ్మనబోయిన వెంగయ్య, చెరుకుపల్లె వెంకటరెడ్డి, బోయళ్ల నారాయణరెడ్డి, తులాబందుల రవీంద్ర బ్రదర్స్, పావలి తిరపతయ్య, వి.ప్రసాద్,పావలి శ్రీహరి,వి.శ్రీనివాసులు, షేక్ హాజరత్,సుబ్బారావు, మల్లికార్జున, తిరుపతి, స్థానిక యువకులు క్రీడాకారులు పాల్గొన్నారు.

# నియోజకవర్గంలో అభివృద్ధి, సంక్షేమం ముందంజ: ఎమ్మెల్యే బిఎన్



సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: నియోజకవర్గంలో అభివృద్ధి, సంక్షేమం ముందంజలో ఉన్నట్టు సంతనూతలపాడు శాసనసభ్యులు బి.ఎన్. విజయ్ కుమార్ పేర్కొన్నారు. ఒంగోలులో మంగళవారం సాయంత్రం ఎమ్మెల్యే విజయ్ కుమార్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తదుపరి 60 అంశాలలో సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు చేరువ చేసామన్నారు. గుండ్లకమ్మ ప్రాజెక్టు కొట్టుకుపోతే గత వైసిపి ప్రభుత్వం నిర్లక్ష్యం చేయగా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తదుపరి ఆయా ప్రాజెక్టుకు పూర్తిస్థాయిలో మరమ్మత్తులు చేపట్టినట్టు ఎమ్మెల్యే విజయ్ కుమార్ వెల్లడించారు. మెంత మెంతా తుఫానులో ప్రజలు ఇబ్బందులు పడకుండా, ముఖ్యంగా విపత్తులు జరగకుండా ప్రజలు ప్రాణాలను కూటమి ప్రభుత్వం కాపాడినట్టు ఎమ్మెల్యే విజయ్ కుమార్ పేర్కొన్నారు. ప్రతి నెల ఒకటో తేదీ సెలవులు వస్తే అంతకుముందే ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను కూటమి ప్రభుత్వం పేద వర్గాలకు పంపిణీ చేస్తున్నట్టు ఆయన వెల్లడించారు. సంతనూతలపాడు నియోజకవర్గంలో సుమారు 8 కోట్లకు పైగా నిధులను పేద వర్గాలకు వైద్య ఖర్చులు నిమిత్తం సీఎం రిలీఫ్ చెక్కులను ఈ మేరకు పంపిణీ చేసినట్టు ఆయన వెల్లడించారు. కారుమంచి కాలువకు నిధులు మంజూరైనట్టు త్వరలో డిజైన్ పూర్తి చేసి ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన మాటలను నిలబెట్టుకుంటున్నామని ఎమ్మెల్యే విజయ్ కుమార్ పేర్కొన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా కోట్ల రూపాయల వ్యయంతో సీసీ రోడ్డు, సైడ్ కాలవల నిర్మాణాలను ముమ్మరంగా చేపట్టినట్టు ఆయన వెల్లడించారు. ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను విజయవంతంగా కూటమి ప్రభుత్వం నెరవేర్చినట్టు ఆయన తెలిపారు. రానున్న కాలంలో సంతనూతలపాడు నియోజకవర్గంలో ముమ్మరంగా అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేపట్టనున్నట్టు ఎమ్మెల్యే విజయ్ కుమార్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర పొగాకు ఉత్పత్తి దారుల సహకార సమైక్య చైర్మన్ మండవ జయంతి బాబు, మద్దిపాడు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మన్నం రాజేశ్వరి ప్రసాద్, బాపట్ల పార్లమెంట్ టిడిపి ఉపాధ్యక్షుడు గొల్లపూడి సుబ్బారావు, మండలాల టిడిపి అధ్యక్షులు మద్దినేని హరిబాబు, ఉప్పుగుండూరు నాగేశ్వరరావు, గొట్టిపాటి రాఘవరావు, తెళ్ళ మనోజ్ కుమార్, సంతనూతలపాడు మండల టిడిపి వర్కింగ్ ప్రెసిడెంట్ అబ్బూరి శ్రీనివాసరావు, టిడిపి నాయకులు ఇ. ఏడుకొండలు, ఎం. శ్రీనివాసరావు, నియోజకవర్గం టిడిపి రైతు సంఘం అధ్యక్షులు ఇంటూరి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ కార్యకర్తల పనితీరుకు అధిష్టానం గుర్తింపు



వేమూరు(భట్టిప్రోలు)మేజర్‌న్యూస్: కూటమి ప్రభుత్వం ఏడాదిన్నర కాలంలో రాష్ట్ర అభివృద్ధి ప్రజల సంక్షేమం రెండు,రెండు కళ్ళుగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నేతృత్వంలో నిప్రభుత్వం సుపరిపాలన సాగిస్తున్నదని వేమూరు ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు తెలియజేశారు.మంగళవారం వేమూరు పార్టీ కార్యాలయంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లిన పార్టీ కార్యకర్తలకు రాష్ట్ర పార్టీ కార్యాలయం నుంచి అందించిన మెమొంటోలను అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ కార్యకర్తలు చేసే ప్రతి పనిని పార్టీ అధిష్టానం గుర్తుంచుకుంటుందని అదే రీతిలో తగిన గుర్తింపు నిస్తుందన్నారు.గతంలో ఎన్నడూ లేనివిధంగా పెన్షన్ల పంపిణీ కోసం రూ 50 వేల కోట్లు ఖర్చు పెడుతున్న ఏకైక ప్రభుత్వం కూటమి ప్రభుత్వం అన్నారు. ఈ సందర్భంగా కార్యకర్తకు మెమొంటోళ్లు అందజేశారు.కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ గొట్టిపాటి జయ వెంకట పూర్ణ కుమారి,టిడిపి నాయకులు జొన్నలగడ్డ విజయబాబు, రాష్ట్ర తెలుగు దేశం పార్టీ కార్యదర్శి తూనుగుంట్ల సాయి బాబా,మైనేని మురళీకృష్ణ,గాజుల వెంకటసుబ్బ య్య,అమ్మిశెట్టి కిషోర్, వాక శేషుబాబు,శివారెడ్డి,తదితరులు ఉన్నారు.

## శ్రీవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే



గిద్దలూరు, మేజర్‌న్యూస్: వైకుంఠ ఏకాదశి పర్వదినం సందర్భంగా గిద్దలూరు శాసన సభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి దంపతులు తిరుమలలో శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు. శ్రీవారి దివ్య ఆశీస్సులు ప్రజలందరికీ ఉండాలని, సుఖసంతోషాలు, ఆరోగ్యం, శాంతి ప్రసాదించాలని ప్రార్థించారు. ఈ సందర్భంగా గిద్దలూరు నియోజకవర్గ ప్రజలందరికీ "వైకుంఠ ఏకాదశి" శుభాకాంక్షలు తెలియచేశారు.

# స్టువర్టుపురం గిరిజన రైతులకు పాస్‌బుక్‌లు ఇవ్వాలి

సూర్యప్రతినిధి, బాపట్ల



బాపట్ల జిల్లాలోని స్టువర్టుపురం, రామనగర్ ప్రాంతాల్లో నివసిస్తున్న ఎస్టీ కులానికి చెందిన గిరిజన రైతులు సుమారు 100 ఏళ్లుగా సాగు చేసుకుంటున్న భూములకు వన్‌బీ అడంగల్‌లో నమోదు చేసి పాస్‌బుక్కులు మంజూరు చేయాలని బాపట్ల జిల్లా నేషనల్ ట్రైబల్ ఫెడరేషన్ అధ్యక్షుడు దేవరకొండ రాము డిమాండ్ చేశారు.బ్రిటిష్ పాలన కాలంలో సుమారు 2000 మాగాణి భూమిని గిరిజనులకు కేటాయించినప్పటికీ, ఇప్పటి వరకు వాటిని అధికారికంగా నమోదు చేయలేదని తెలిపారు. ఈ విషయమై చీరాల ఆర్డీవో, తహసీల్దార్, బాపట్ల జిల్లా కలెక్టర్‌లకు పీజీఆర్‌ఎస్ ద్వారా 2014 నుండి 2025 వరకు పలుమార్లు వినతిపత్రాలు ఇచ్చినప్పటికీ న్యాయం జరగలేదన్నారు. అదేవిధంగా, ఈపురుపాలెం–బోయినవారిపాలెం–స్టువర్టుపురం పరిధిలో ఉన్న సుమారు 11 కిలో మీటర్ల డ్రైనేజ్ కాలువ సరిగా నిర్వహణ లేకపోవడంతో వర్షాకాలంలో పొలాలు వరద నీటితో మునిగిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. గిరిజన రైతులకు భూమి పట్టాలు, వన్‌బీ అడంగల్ నమోదు, పాస్‌బుక్కులు మంజూరు చేసి న్యాయం చేయాలని జిల్లా కలెక్టర్‌ను కోరుతూ గిరిజన ప్రజలు ఆశాభావం వ్యక్తం చేశారు.



## నేడే పెన్షన్ల పంపిణీ

సూర్యప్రతినిధి, బాపట్ల

రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న యన్.టి.ఆర్ భరోసా ఫించన్లు బుధవారం రోజున పంపిణీ చేయడం జరుగుతున్నదని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు 2026 జనవరి 1 వ తేదీ (నూతన సంవత్సరం కారణంగా) 2026 జనవరి 1 న పంపిణి చేయవలసిన పెన్షన్లు బుధవారం ఉదయం 7 గంటల నుండి పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. బాపట్ల జిల్లాలో జనవరి, 2026 నెలలో 2,25,485 మందికి వివిధ రకాల పొందుతున్న ఫించన్ దారులకు రూ.96.57 కోట్ల పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. బుధ వారం రోజు వంద శాతం పెంచన్లు పంపిణీ చేయా లని సూచించారు. అనివార్య కారణం ల చేత బుధవారం రోజు తీసుకోని వారికి 2వ తేదీ శుక్రవారం రోజు పంపిణీ చేయా లని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీచేశారు.

# రెవెన్యూ అర్జీలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి






## ప్రతీఅర్జీకు శాశ్వత పరిష్కారం చూపాలి
## వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ అధికారులకు ఆదేశం

ఒంగోలు, మేజర్‌న్యూస్: ప్రజా విజ్ఞప్తుల పరిష్కార వేదికలో అత్యధికంగా రెవెన్యూ సమస్యలపై అర్జీలు వస్తున్న నేపధ్యంలో క్షేత్ర స్థాయిలో రెవెన్యూ అధికారులు రెవెన్యూ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక శ్రద్ధ చూపాలని జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు, రెవెన్యూఅధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు, రెవెన్యూ డివిజనల్ అధికారులు, తహసీల్దార్లు, సంబంధిత అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి రెవెన్యూ అంశాలు, కొత్తస్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ, రేషన్ షాపుల తనిఖీలు, దీపం.2 పథకం అమలు, ధాన్యం సేకరణ, రెవెన్యూ రాబడి, నీటి ఆడిటింగ్, నీటి బడ్జెట్, భూగర్భ జలాల వాస్తవ తనిఖీ నీటి వనరుల విశ్లేషణ, కేంద్ర ప్రాయోజిత పథకాల పనుల పురోగతి, గృహ నిర్మాణాల పురోగతి తదితర అంశాలపై సమీక్షించి తగు సూచనలు, ఆదేశాలు జారీచేశారు. తొలుత రెవెన్యూ అంశాలపై జిల్లా కలెక్టర్ సమీక్షిస్తూ ప్రజాసమస్యల పరిష్కారానికి ముఖ్యంగా రెవెన్యూ సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తున్నదన్నారు. అందులో భాగంగా ఈ నెల 29వ తేదీ నుండి రెవెన్యూ సమస్యల పరిష్కారానికి రెవెన్యూ క్లినిక్‌ల ఏర్పాటుకు శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. సమస్య పరిష్కారం అయిన తరవాత పరిష్కార విధానం, దరఖాస్తుదారుల సంతృప్తి చెందారా...? లేదా...? అన్న విషయాన్నీ అధికారులు స్వయంగా ఫోన్ చేసి తెలుసుకోవాలని, అప్పుడే ప్రభుత్వ సేవలపై ప్రజలకు అనుకూల అభిప్రాయం ఏర్పడుతుందన్నారు. అనంతరం పౌర సరఫరాల విభాగంపై సమీక్షిస్తూ, జిల్లాలోని అన్నీ మండలాల్లో కొత్త స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ ప్రక్రియ వంద శాతం పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ వీడియో సమావేశంలో జిల్లారెవెన్యూ అధికారి చినఓబులేసు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు శ్రీధర్ రెడ్డి, జాన్సన్, మాధురి, కళావతి, కుమార్, సంబంధిత శాఖల అధికారులు పాల్గొనగా, క్షేత్ర స్థాయి నుండి రెవెన్యూ డివిజనల్ అధికారులు, తహసీల్దార్లు, సంబంధిత శాఖల క్షేత్ర స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## నారాయణస్వామి దేవస్థానంలో ఏకాదశి పూజలు



సిఎస్‌పురం, మేజర్‌న్యూస్: ప్రముఖపుణ్యక్షేత్రం మిట్టపాలెం శ్రీనారాయణస్వామి దేవస్థానం నందు మంగళవారం వైకుంఠ ఏకాదశి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా దేవస్థానం నందు ఉత్తర ద్వారదర్శనం ఏర్పాటు చేసి ముందుగా దేవస్థానం కార్యనిర్వాహణాధికారి శ్రీ గిరిరాజ నరసింహాబాబు అధ్వర్యంలో దేవస్థానం ప్రధాన అర్చకులు యం.ప్రసాదుశర్మ అర్చకుల బృందం దేవస్థానంలో స్వామివారికి శ్రీదేవి భూదేవి సమేత శ్రీమహావిష్ణువు శ్రీనారాయణస్వామికి పంచామృత అభిషేకం పూజలు నిర్వహించి అనంతరం పట్టువస్త్రాలు పూలమాలలతో అలంకరణ చేసి పూజలు చేశారు. తదుపరి ప్రత్యేకంగా అలంకరించిన రథంపై గరుడ వాహనం మీద శ్రీదేవి భూదేవి సమేత శ్రీమహావిష్ణువు శ్రీనారాయణస్వామిని ఉత్తర ద్వారం నుండి తీసుకువచ్చి రథంపై ప్రతిష్ఠించి దేవస్థానం ఆవరణలో ప్రదక్షిణలు నిర్వహించి నైవేద్యం సమర్పించారు. అనంతరం భక్తులకు ఉత్తరద్వార దర్శనం కల్పించి స్వామివారి దర్శన అవకాశం కల్పించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇఓ గిరిరాజ నరసింహాబాబు దంపతులు, కుటుంబసభ్యులు, భక్తులు, దేవస్థానం సిబ్బంది పాల్గొన్నారు.

## ఒకటిన ఎంపి మాగుంట పర్యటన

ఒంగోలు, మేజర్‌న్యూస్: జనవరి 1వ తేదీన ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి పర్యటన వివరాలను క్యాంపు కార్యాలయ ప్రతినిధి భవనం సుబ్బారెడ్డి పత్రికా ప్రకటన ద్వారా తెలియజేశారు. ఉదయం 8 గంటలకు ఒంగోలులో మాగుంట కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉంటారు. 9 గంటలకు రామ్ నగర్ 2వ లైన్‌లో మాగుంట కార్యాలయంలో అభిమానులు నిర్వహించు 2026నూతన సంవత్సర వేడుకల్లో పాల్గొంటారు. మధ్యాహ్నం 2.30 గంటలకు మాగుంట కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉంటారని తెలియజేశారు.



## విశ్రాంత పోలీసు అధికారులకు ఆత్మీయ సన్మానం

ఒంగోలు, మేజర్‌న్యూస్: విశ్రాంత పోలీసు అధికారుల సంక్షేమానికి ఎల్లవేళలా కృషి చేస్తామని జిల్లా ఎస్పీ హర్షవర్ధన్‌రాజు పేర్కొన్నారు. పోలీసు శాఖలో సుదీర్ఘ కాలంపాటు విధులు నిర్వర్తించి పదవీ విరమణ పొందిన పోలీస్ సిబ్బంది, అధికారులకు ప్రకాశం జిల్లా విశ్రాంత పోలీసు అధికారుల సంఘం 6వ వార్షికోత్సవం సందర్భంగా పోలీస్ కళ్యాణ మండపంలో నిర్వహించిన ఆత్మీయ సన్మాన కార్యక్రమం నిర్వహించారు. 75 సంవత్సరాలు పూర్తి చేసుకున్న 14 మంది పోలీస్ అధికారులను వారి కుటుంబ సభ్యులను ఎస్పీ శాలువాతో సత్కరించి, జ్ఞాపికలు అందజేశారు. అనంతరం వారి కుటుంబ సభ్యులతో ఎస్పీ మాట్లాడి వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీసు విధులు చాలా కష్టంతో కూడుకున్నవని, పోలీసులు విధి నిర్వహణలో వారి ఆరోగ్య ప్రాధాన్యత కంటే ప్రజా భద్రతకు ఎక్కువ ప్రాధాన్యత ఇస్తారని పేర్కొన్నారు. అనంతరం విశ్రాంత పోలీసు అధికారులు జిల్లా ఎస్పీని శాలువాతో సన్మానించి, మెమెంటోలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ సీతారామరెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు పింఛన్ పంపిణీలో పాల్గొనున్న గొట్టిపాటి లక్ష్మి



ముండ్లమూరు మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన ముండ్లమూరులో బుధవారం ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో దర్శి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి పాల్గొంటారని మండల పార్టీ అధ్యక్షులు కూరపాటి శ్రీను తెలిపారు. ఒక్కరోజు ముందుగానే పెన్షన్లో అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి చంద్ర బాబుకి దక్కుతుందని ఆయన అన్నారు. తెలుగుదేశం పార్టీ మండల, గ్రామ పార్టీ అధ్యక్షులు, వివిధ హోదాల్లో ఉన్న తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, క్లస్టర్లు, యూనిట్ బూత్ ఇంచార్జిలు, తెలుగుదేశం పార్టీ, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొనాలని శ్రీను కోరారు. దర్శిని ప్రకాశం జిల్లాలో కొనసాగించడంలో గొట్టిపాటి లక్ష్మీకీలకం. బాణసంచా కాల్చి స్వీట్లు పంచిన టిడిపి నాయకులు. దర్శి మేజర్ న్యూస్. దర్శి నియోజకవర్గంలోని అన్ని మండలాలను ప్రకాశం జిల్లాలోనే కొనసాగించే విధంగా ఎంతో కృషి చేసినటువంటి దర్శి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ గొట్టిపాటి లక్ష్మీ, టిడిపి యువ నాయకులు కడియాల లలిత సాగర్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడుకి దర్శి మండలం తెలుగుదేశం పార్టీ తరఫున మండల పార్టీ అధ్యక్షులు మారెళ్ల వెంకటేశ్వర్లు హృదయపూర్వక ధన్యవాదములు తెలియచేశారు.

## అక్రమంగా మద్యం విక్రయిస్తే చర్యలు:ఎస్ఐ




ముండ్లమూరు మేజర్‌న్యూస్: గ్రామాలలో అక్రమంగా మద్యం విక్రయిస్తే కఠిన చర్యలు తప్పు అని ఎస్ఐ కే కమలాకర్ హెచ్చరించారు. మండలంలోని నాయుడు పాలెంలో బెల్ట్ షాపుల్లో మద్యం విక్రయిస్తున్న ఒకరిని ఎస్ఐ అదుపులోకి తీసుకున్నారు అతని వద్ద నుండి 12 మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై తెలిపారు. గ్రామాల్లో బెల్ట్ షాపు ద్వారా మద్యం విక్రయాలు చేసిన, జూదాలు నిర్వహించిన, ఆడిన స్థానిక పోలీస్ స్టేషన్కు సమాచారం ఇవ్వాలని ప్రజలను ఎస్సై కోరారు.

# కాసు వెంకటేశ్వర రెడ్డి ప్రత్యేక పూజలు



పొదిలి, మేజర్ న్యూస్: స్థానిక దర్శి రోడ్డులోని శ్రావణి ఎస్టేట్‌లో వెలసిన పద్మావతి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో వైకుంఠ ఏకాదశి వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ పవిత్ర పర్వదినాన్ని పురస్కరించుకుని కాసు చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కాసు వెంకటేశ్వర రెడ్డి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి విచ్చేసిన కాసు వెంకటేశ్వర రెడ్డికి ఆలయ కమిటీ సభ్యులు శ్రావణి వెంకటేశ్వర్లు, విజయ గౌరీ దంపతులు, ఎక్కలి శేషగిరి రావు ఘనంగా స్వాగతం పలికారు. ఆలయ మర్యాదలతో స్వామివారి దర్శన భాగ్యం కల్పించిన అనంతరం, ఆయనను శాలువాతో సత్కరించి, పూలమాలలు వేసి గౌరవించారు. వైకుంఠ ఏకాదశి సందర్భంగా స్వామివారిని దర్శించుకోవడం సౌభాగ్యమని, నియోజకవర్గ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఈ సందర్భంగా కాసు వెంకటేశ్వర రెడ్డి ఆకాంక్షించారు. ఉత్తర ద్వార దర్శనం కోసం తరలివచ్చిన భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ కమిటీ చేసిన ఏర్పాట్లను ఆయన అభినందించారు. కార్యక్రమంలో ఆలయ అర్చకులు, భక్తులు మరియు ట్రస్ట్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## సూర్య క్యాలెండర్ ఆవిష్కరణ



పెద్దదోర్నాల, మేజర్‌న్యూస్: దోర్నాలలో సూర్య 2026 నూతన సంవత్సర క్యాలెండర్‌ను స్థానిక శివ సదనంలో ఆవిష్కరణ చేసిన తాసిల్దార్ సిహెచ్.అశోక్ కుమార్ రెడ్డి, ఎస్సై వెంకట రమణయ్య జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు ప్రభుత్వ ప్రోత్సాహకాలను సద్వినియోగం చేసుకోవాలి

## ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి



పొదిలి, మేజర్‌న్యూస్: మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలనే లక్ష్యంతో ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలను సద్వినియోగం చేసుకోవాలని మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక విశ్వనాథపురంలోని జూనియర్ కాలేజీ వద్ద వెలుగు డిఆర్‌డిఏ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన నేటివ్ అరకు కాఫీ షాపును ప్రాజెక్టు డైరెక్టర్ టి.నారాయణతో కలిసి ఆయన ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మహిళల ఉపాధిపై ప్రత్యేక చొరవ చూపుతున్నారని తెలిపారు. డిఆర్‌డిఏ వెలుగు ద్వారా పొదుపు సంఘాల మహిళలకు వినూత్న వ్యాపారాల్లో అవకాశాలు కల్పించడం శుభ పరిణామమని కొనియాడారు. ప్రాజెక్టు డైరెక్టర్ టి. నారాయణ మాట్లాడుతూ పీఎం ఎఫ్ఎంఈ స్కీం కింద, పొదిలి కెనరా బ్యాంక్ ఆర్థిక సహాయంతో 6 లక్షల 60 వేల రూపాయల వ్యయంతో ఈ యూనిట్‌ను మంజూరు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఏపిడి నీలకంఠారెడ్డి, లైవ్లీహుడ్ డిపిఎం దానం, ఏపిఎం సుబ్బారావు, ఏపిఎం గోపాల కృష్ణ, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ డాక్టర్ సయ్యద్ ఇమామ్ సాహెబ్, మండల కన్వీనర్ దోర్నాల అంజిరెడ్డి, మాజీ కన్వీనర్ మీగడ ఓబుల్ రెడ్డి, పట్టణ కన్వీనర్ ముల్లా కుద్దూస్, టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వరి కుంట్ల అనిల్, టిడిపి రాష్ట్ర కార్యదర్శి గునుపూడి భాస్కర్,రాష్ట్ర తెలుగు రైతు కార్యదర్శి ఆవులూరి ఎలమంద, జిల్లా కార్యదర్శి ఎర్రం రెడ్డి వెంకటేశ్వర రెడ్డి, కాసు చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కాసు వెంకటేశ్వర్ రెడ్డి, జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ రసూల్ మొహమ్మద్, జిల్లా అధికార ప్రతినిధి షేక్ యాసిన్, మాజీ సర్పంచ్ కాటూరి చినబాబు,మండల ప్రధాన కార్యదర్శి కాటూరి శ్రీను, మండల తెలుగు యువత అధ్యక్షులు పోపూరి నరేష్ బాబు, రాష్ట్ర లీగల్సెల్ ఒగ్గు కార్యదర్శి ఎస్.ఎం భాష, శివాలయం చైర్మన్ ఒగ్గు వెంకటరామయ్య, మాజీ శివాలయం చైర్మన్ సామంతపూడి నాగేశ్వరరావు, వివిధ గ్రామాల సిసిలు, విఓఎలు, మండల, పట్టణ టిడిపి నాయకులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం
BAPATLA బాపట్ల



## శ్రీకృష్ణదేవస్థానంలో ఎమ్మెల్యే ఉగ్ర ప్రత్యేక పూజలు

సిఎస్ పురం, మేజర్‌న్యూస్: మండలంలోని చెన్నపునాయునిపల్లె గ్రామంలోని శ్రీకృష్ణదేవస్థానం(సంతాన వేణుగోపాలస్వామి)నందు వైకుంఠ ఏకాదశి సందర్భంగా మంగళవారం జరిగిన ప్రత్యేక పూజల్లో కనిగిరి ఎమ్మెల్యే,జిల్లా టీడీపీ అధ్యక్షుడు డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి పాల్గొని స్వామివారిని దర్శించుకుని పూజలుచేసి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈసందర్భంగా మాజీ ఎంపిపి తోడేటి పెదఅల్లూరయ్య అధ్వర్యంలో దేవస్థానం అర్చకులు స్వామివారి పట్టువస్త్రంతో ఎమ్మెల్యేను సత్కరించి ఆశీర్వదించారు. ఈకార్యక్రమంలో పలువురు మండల నాయకులు, స్థానిక టిడిపి అభిమానులు పాల్గొన్నారు.

## నీటి ఎద్దడి నివారణ చర్యలు తీసుకోండి



అర్ధవీడు, మేజర్‌న్యూస్: రాబోయే రోజుల్లో నీటి సమస్య లేకుండ చూడాలని ఎంపీపీ మేడూరి వెంకట్రావు అధికారులను ఆదేశించారు. స్థానిక మండలపరిషత్ కార్యాలయంలో మంగళవారం జరిగిన సర్వ సభ్య సమావేశం ఎంపీపీ మేడూరి వెంకట్రావు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల ప్రజలు నీటి సమస్య, విద్యుత్ సమస్యలు ఎదుర్కోకుండా చూడాలని ఆయన తెలిపారు. కొందరు సభ్యులు మాట్లాడుతూ శివరాత్రి రోజున అడవిలోని గుండ్ల బ్రహ్మేశ్వర స్వామి దర్శ నార్థం బస్సులు నడపాలని కోరగా అటవీ శాఖ అధికారి ప్రసాదరెడ్డి ప్రభుత్వం అనుమతి ఇవదన్నారు. ఈ సమావేశంలో ఎంపిడివో షేక్ కసీంపేర, విద్యుత్ ఏఈ నరసయ్య, ఇరిగేషన్ అధికారి శ్రీను నాయక్‌తో పాటు పలువురు అధికా రులు సర్పంచులు, ఎంపిటిసిలు, మండలపరిషత్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా వైకుంఠ ఏకాదశి వేడుకలు



అర్ధవీడు, మేజర్‌న్యూస్: మండల కేంద్రం అర్ధవీడు గ్రామంలోని రామాల యంలో మంగళవారం వైకుంఠ ఏకాదశి వేడుకలు ప్రజలు భక్తుల మధ్య మంగళవారం ఘనంగా నిర్వహించారు. ధర్మకర్త మోదాల మల్లికార్జునరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలలో జీవి రమణారావు మోదాల సుధాకర్ రావు పౌరోహితులు చింతపల్లి సుధాకర్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

## ముక్కోటి ఏకాదశి ఉత్తర ద్వార దర్శనానికి భక్తుల రద్దీ



పుల్లలచెరువు, మేజర్‌న్యూస్: మండలంలో మంగళవారం వైకుంఠ ఏకా దశి ఘనంగా నిర్వహించారు. కోదండ రామస్వామి దేవస్థానంలో తెల్లవారు ఝూము నుంచే ఉత్తర ద్వార దర్శనం కోసం భక్తులు భారీగా తరలివచ్చారు. హరిదాసుల నగర సంకీర్తనతో పురవీధులన్నీ మారుమోగాయి. ఆలయ ధర్మకర్తలు జానకీరఘు, ఆర్యవైశ్య సంఘ అధ్యక్షులు గోపవరపు గురునాధం మాట్లాడుతూ వైకుంఠ ఏకాదశి రోజున ఉత్తర ద్వారం ద్వారా దర్శనం చేస్తే మోక్షప్రాప్తి కలుగుతుందని పురాణాల విశ్వాసమన్నారు. పూజారి శేషభట్టారు.

# ఫారెస్ట్ ఎకో పార్కును పరిశీలించిన ఎమ్మెల్యే ఉగ్ర



హనుమంతునిపాడు, మేజర్ న్యూస్: మండల పరిధిలోని హాజీపురం రెవిన్యూ పరిధిలోని కొండ దగ్గర ఫారెస్ట్ ఎకో పార్క్‌ను నూతన సంవత్సర సెలబ్రేషన్స్ కోసం శర వేగంగా జరుగుతున్న పనులను పరిశీలన చేస్తున్న ప్రకాశం జిల్లా పార్లమెంటు తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి, డి.ఎస్‌పి సాయి ఈశ్వర్ యశ్వంత్ సందర్శించి అక్కడ జరుగుతున్న పనులను పరిశీలించారు. భోజనాల కౌంటర్లు స్టేజి పార్కింగ్ సౌకర్యం మహిళలకు ఇబ్బంది లేకుండా మంచినీరు సరఫరా రాకపోకలకు ఇబ్బంది లేకుండా కార్యకర్తలు చూసుకోవాలని తెలియజేశారు. ప్రత్యేకంగా మహిళల గ్యాలరీలో మంచినీటి సదుపాయం ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు అందరూ ఫ్యామిలీతో కలిస వచ్చి పండగ వాతావరణంలా జరుపుకోవాలని తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో కనిగిరి మున్సిపల్ కమిషనర్ పర్వతనేని శ్రీధర్ బాబు, ఎస్సై కె.మాధవరావు కనిగిరి ఎస్సై హనుమంతుని పాడు తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు సానికొమ్ము తిరుపతిరెడ్డి ప్రకాశం జిల్లా ఉపాధ్యక్షులు చీకటి వెంకటసుబ్బయ్య, ఉపాధ్యక్షులు కోటపాటి శేషయ్య, మాజీ మండల పార్టీ అధ్యక్షులు క్లస్టర్ ఇంచార్జ్ గాయం తిరుపతిరెడ్డి, ముప్పాళ్ల పాడు సొసైటీ ప్రెసిడెంట్ కుందూరు నారాయణరెడ్డి, ఆర్‌టిఆర్ నీటి సంఘం అధ్యక్షులు కోటపాటి రమేష్ రెడ్డి, దొడ్డిచింతల సర్పంచ్ సాని కొమ్ము బ్రహ్మారెడ్డి, గాయం కృష్ణారెడ్డి, సానికొమ్ము రామ రాఘవరెడ్డి, మాజీ సర్పంచ్ రమణారెడ్డి సుబ్బారెడ్డి, కనిగిరి తెలుగుదేశం పార్టీ నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

# ఘనంగా వైకుంఠ ఏకాదశి వేడుకలు



తాళ్లూరు, మేజర్‌న్యూస్: మండలంలోని తూర్పు గంగవరం గ్రామంలో కోదండ రామ దేవాలయంలో వైకుంఠ ఏకాదశి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కోదండ రామాలయ పూజారి సీతారామ దీక్షితులు స్వామివారిని తెల్లవారుజాము నుంచి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించి పట్టు వస్త్రాలతో పలు రకాల పూలదండలతో స్వామివారిని ప్రత్యేకంగా అలంకరణ చేశారు వచ్చిన భక్తులు స్వామివారి నామస్మరణ చేసి దర్శనం చేసుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు అలాగే. బొద్దు కూరపాడు గ్రామంలోని శ్రీదేవి భూదేవి సమేత మాధవస్వామి దేవాలయంలో వైకుంఠ ఏకాదశి పర్వదినం సందర్భంగ దేవాలయం ఆవరణలో ప్రత్యేక పూజలు నిర్వహించి గ్రామంలోని వీధులలో శ్రీదేవి, భూదేవి, మాధవస్వామి వార్లను భక్తిశ్రద్ధలతో, గ్రామంలో ఉత్సవ కార్యక్రమం నిర్వహించారు. ప్రతి సంవత్సరం పూర్వకాలం నుండి వైకుంఠ ఏకాదశి కార్యక్రమమును వంశపారంపర్యంగా నిర్వహిస్తున్న రాచపూడి మాణిక్యరావు కుమారులు కోటి, రాజు , ప్రసాదు దంపతులు పాల్గొని ఘనంగా నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంచిపెట్టారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, మహిళలు, ఆలయ పూజారి వాసు పంతులు పాల్గొన్నారు.

# తగ్గిన నేరాలు.. పెరిగిన శిక్షలు

**మొదటి పేజీ తరువాయి** ఆస్తి సంభందిత నేరాలు 632, మహిళా సంభందిత నేరాలు 709, రహదారి ప్రమాదాలు 757, సైబర్ నేరాలు 44 నమోదు కాగా 2024 సంవత్సరంలో నమోదు అయిన కేసుల కంటే తక్కువ కేసులు నమోదు కావడం విశేషం. 2024తో పోలిస్తే 2025 సంవత్సరంలోక్రైమ్ ఎగైనెస్ట్ ఉమెన్ 17.08 శాతం తగ్గడంతో పాటు, 20 సంవత్సరాలు శిక్ష పడిన కేసులు -3 ఉండగా, జీవిత ఖైదు శిక్ష పడిన కేసులు - 3కాగా, 10 సంవత్సరాలు శిక్ష పడిన కేసులు -2 ఉన్నాయి. అలాగే, పదేళ్ల లోపు శిక్ష పడిన కేసులు -8 ఉన్నాయి. 2025 సంవత్సరంలో మొత్తం 425 శిక్షలు పడ్డాయి. అవగహన కార్యక్రమాలు, పల్లెనిద్ర, కేసులపై ప్రత్యేక మానిటరింగ్, బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించకుండా చేయడంలో పోలీసులు కాస్త సక్సెస్ అయ్యారు. 2025 లో 632 చోరీ కేసుల్లో సుమారు మొత్తం రూ. 8.70 కోట్లు రూపాయలు చోరీకాగా రూ. 4.44 కోట్లు రూపాయలు రికవరీ చేశారు. తద్వారా ప్రాపర్టీ నేరాల్లో 51.02శాతం రికవరీ పెరిగింది. ఫింగర్ ప్రింట్స్ 35, సీసీటీవీ ఫుటేజ్ - 37, సాంకేతిక పరిజ్ఞానం -32 కేసులు కనుకోవటం జరిగింది. నైట్ బీట్స్, విజిబుల్ పోలీసింగ్, సీసీ,డ్రోన్ కెమెరాలతో నిఘా ఉంచటం ద్వారా గణనీయంగా నేరాలు తగ్గాయి.

రోడ్డు ప్రమాద మరణాల వార్షిక రేటు గతంతో పోల్చితో 13.29 శాతం తగ్గాయి. అలాగే, రోడ్డు ప్రమాదాల నివారణకు విస్తృతంగా అవగాహన కల్పించడం ద్వారా మరణాలు రేటు 12.05 శాతం తగ్గింది. ఇది ట్రాఫిక్ ఎన్‌ఫోర్స్‌మెంట్, అవగాహన కార్యక్రమాల వల్లే సాధ్యమైంది. స్టాప్ వాష్ అండ్ వాష్ ప్రోగ్రాం, బ్లాక్ స్పాట్‌లో సోలార్ మార్చటం, డ్రోన్ తో నిఘా, సీసీ కెమెరాలు ఏర్పాటు చేయటం ద్వారా నేరాలు తగ్గాయి. ఈ చాలాన ద్వారా ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనపై రూ.2.02 కోట్ల చలానా వసూలు చేసి, ఈ సంవత్సరం 89శాతం చలాన్ల వసూళ్లను సాధించి, సమర్ధవంతమైన పనితీరుకు గాను హైకోర్టు నుండి పోలీసులు ప్రశంసలు అందుకున్నారు. డ్రంకెన్ డ్రైవ్ లో 2025లో 5808 కేసులు నమోదు చేయగా 3363 మంది కోర్టు శిక్షలు, జరిమానా విధించింది. 2025 లో మిస్సింగ్ బాలికలు 136 నమోదు కాగా వాటిలో 129 మంది బాలికలను గుర్తించారు. అలాగే, 2025లో 292 మిస్సింగ్ మహిళా కేసులు నమోదు కాగా వాటిలో 264 మంది మహిళలను గుర్తించారు. మిస్సింగ్ కేసులపై ప్రత్యేక దృష్టి సారించి ప్రత్యేక టాస్క్‌ఫోర్స్ బృందాలతో ఉత్తమ ప్రయత్నాల ఫలితంగా మిస్సింగ్ కేసులు చేధించగలిగారు. 2025 లో మొబైల్స్ మిస్సింగ్ 3877 ఫిర్యాదులకు వెంటనే స్వీకరించి, 2167 మొబైల్స్ గుర్తించి భాదితులకు అప్పగించారు. జాతీయ సైబర్ నేరాల నివేదిక పోర్టల్ లోని ఫిర్యాదులు 2025 సైబర్ నేరాల నమోదులో 4 శాతం తగ్గించారు. బహిరంగ మద్యపానం, ప్రజా ఇబ్బందులకు వ్యతిరేకంగా ఈసంవత్సరం 20,031 కేసులు నమోదు చేయడం జరిగింది. సమర్ధవంతమైన చర్యలు, స్థానిక ప్రజల భాగస్వామ్యంతో 1,025 మద్యపాన ప్రదేశాలను గుర్తించి శుభ్రపరచడం జరిగింది.

జిల్లాలో 1214 మంది రౌడీషీటర్లు ఉండగా, వారిలో 173 చురుగా ఉన్నారని, 962 మందిని బైండ్ ఓవర్ చేయటం జరిగిందని, మరికొంత మందిపై పీడీ యాక్ట్, నగర బహిష్కరణ చేయటం కూడా జరుగుతుంది. 2025లో ఎంఎస్సీడి చెక్స్ ద్వారా 65,576 మందిని చెక్ చేయగా 190 మంది పాత ముద్దాయిలను గుర్తించటం జరిగింది. జిల్లాలో 32 డ్రోన్ కెమెరాలు ఉండగా జిల్లా వ్యాప్తంగా 6474 ప్రదేశాలలో నిఘా ఏర్పాటు చేయటం జరిగింది. సిసి కెమెరాలు 502 మ్యాట్రిక్స్ కెమెరాలు, 5737 ప్రైవేట్ కెమెరాలు.. మొత్తం 6239 కెమెరాల ద్వారా నేరాలు నియంత్రణకు ఎంతగానో ఉపయోగపడుతున్నాయి. తుపాన్ దృష్ట్యా భారీ వర్షాలు కురిసి చెరువులు, వాగులు నదులు పొంగి పొర్లడంతో ప్రజలకు ఇబ్బంది కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టేలా పోలీస్ అధికారులు అప్రమత్తం చేయటం, ప్రజలను సురక్షిత ప్రదేశాలకు తరలించటం జరిగింది. కొండపి పరిధిలోని చోడవరం వద్ద మూసీ వాగు వరదల్లో చిక్కుకున్న 121 మంది వలస కూలీలను పోలీసులు రక్షించగలిగారు. డయల్ 112 కు 18426కాల్స్ చేయగా సిబ్బంది వెంటనే స్పందించి, వెనువెంటనే సహాయం అందేలా కృషి చేశాం.. పలు రకాల సమస్యలతో ఆత్మహత్య చేసుకోబోతున్న వ్యక్తులను రక్షించారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార కార్యక్రమంతో సామాన్య ప్రజలకు చేరువై , పరిష్కారం కానీ సమస్యలను వెంటనే పరిష్కరించి ముఖ్యంగా వృద్దులకు అండగా నిలిచారు. వలస కార్మికుల డాక్యుమెంటేషన్: నేర నివారణ చర్యలను బలోపేతం చేయడానికి 3891 మంది వలస కార్మికుల వివరాలను సేకరించటం జరిగింది.

సవాళ్లను సమర్ధవంతంగా అధిగమిస్తాం: ఎస్పీ

2026లో కూడా ఎదురయ్యే సవాళ్లను సమర్ధవంతంగా అధిగమించి జిల్లా ప్రజలకు మెరుగైన సేవలు అందించేలా ప్రణాళికలు సిద్ధం చేయటం జరుగుతుందని ఎస్పీహర్షవర్ధన్ రాజు స్పష్టం చేశారు. జిల్లాలో నేరాల నియంత్రణ, శాంతి భద్రతల పరిరక్షణలో పోలీస్ అధికారులు, సిబ్బంది సమిష్టిగా కృషి చేసిన ఫలితంగానే ఈ సంవత్సరంలో నేరాల రేటు గణనీయంగా తగ్గింది. ప్రజల సహకారం, ఆధునిక సాంకేతిక పరిజ్ఞాన వినియోగం, సమర్ధవంతమైన పోలీసింగ్ విధానాలతో రాబోయే రోజుల్లో మరింత మెరుగైన సేవలు అందిస్తామన్నారు. ప్రజల భద్రతే మా ప్రధాన లక్ష్యంగా పనిచేస్తూ, నేర రహిత సమాజ నిర్మాణం దిశగా జిల్లా పోలీస్ శాఖ నిరంతరం కృషి చేస్తుంది. ఈ కార్యక్రమంలో ఒంగోలు డిఎస్పీ ఆర్.శ్రీనివాస రావు, ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు, డిసిఆర్బీ ఇన్స్పెక్టర్ దేవప్రభాకర్, ఐటి కోర్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు, తాలూకా సీఐ విజయకృష్ణ, పిసిఆర్ సీఐ దుర్గ ప్రసాద్, ఒంగోలు రూరల్ సీఐ శ్రీకాంత్ బాబు, ఆర్ఐ సీతరామి రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

# నియోజకవర్గంలో రూ. 100 కోట్లతో రహదారుల అభివృద్ధి



రేపల్లె, మేజర్‌న్యూస్: నియోజకవర్గంలో 100 కోట్ల రూపాయలతో రహదారులను ఆధునికరిస్తున్నట్లు రేపల్లె రహదారులు భవనాల సబ్ డివిజనల్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పి రాజేష్ తెలిపారు మంగళవారం స్థానిక కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ తీర ప్రాంతంలో రహదారి వల్ల మత్స్య సంపదను సరఫరా చేసుకోవడానికి అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అలాగే ప్రయాణం చేయడానికి రహదారి వల్ల అనేక ప్రమాదాలు ఏర్పడుతున్నాయని రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ గుర్తించి వెంటనే 10 కోట్ల 20 లక్షల రూపాయలను మంజూరు చేయించారని ఈ నిధులతో పెనుమూడి నుంచి రుద్రవరం చాట్రగడ్డ మైనేని వారి పాలెం కామరాజు గడ్డ మోర్తోట జంగాల వారిపాలెం కనగాల వారి పాలెం బొబ్బర్లంక సోడాయపాలెం పిరాట్లంక చెన్నుపల్లి వారి పాలెం గంగడి పాలెం అడివి పాలెం రాజు కాలువ రాజుల చెరువు లంకెవాని దెబ్బ వరకు రహదారి నిర్మిస్తామని మొత్తం 30 కిలోమీటర్లు ఉంటుందన్నారు. ఈ రహదారి వల్ల సుమారు 30 వేల మంది తమ అవసరాలను తీర్చుకొనుటకు ప్రయాణాన్ని సులువు తరంగా చేసుకో వడా నికి ఈ రహదారి ఎంతగానో ఉపయోగపడుతుంది అన్నారు అంతే కాకుండ నియోజక వర్గంలోని గ్రామాల నుంచి ప్రధాన రహదారులకు అనుసంధానం చేసే రోడ్లు అభివృద్ధి చేస్తున్నామన్నారు ప్రధాన రహదారులైన రేపల్లె నిజాంపట్నం 1.2 కోట్లు నగరం పిట్లవారిపాలెం రెండు కోట్లు బండికాలమోటు పోటుమేరక గ్రామానికి రెండు కోట్లు రేపల్లె గంగదీపాలెం రహదారి నిర్మాణం కొరకు 40 కోట్లు పల్లి కోన పెనుమూడి రేపల్లె రహదారి ఆధునికరణకు 10 కోట్లు ఉప్పూడి గ్రామంలో 1.05 కోట్లు తుమ్మల ఆర్ అండ్ బి రోడ్డు నుంచి గాలి వారి పాలెం రహదారికి 73 లక్షలు చెరుకుపల్లి మండలం రాజవోలు నుంచి వీరాంకివారిపాలెం కు కోటి 20 లక్షలు గుళ్లపల్లి నుంచి నగరం ఆర్ అండ్ బి రోడ్డు వయా పూడివాడ కోటి 10 లక్షలు నిజాంపట్నం పరిశవారి పాలెం నగరం రహదారికి 56.80 లక్షలు కోన పాలెం వయా కొమ్మరవోలు చెక్క వారి పాలెం అండ్ ప్రజ్ఞ రహదారి అభివృద్ధికి రెండు కోట్లు 53 లక్షలు కారంకివారి పాలెం పులిగడ్డవారిపాలెం1. 50 కోట్లు చెరువు నుంచి మెండువారిపాలెం చెరువు నుంచి వెలమవారిపాలెం ఆర్ అండ్ బి రోడ్డు వరకు 1. 20 కోట్లు నిజాం పట్నం రహదారి అభివృద్ధికి 1. 20 కోట్లు నర్రవారి పాలెం గుడి నుంచి బెల్లంకొండ వారి పాలెం ఒక కోటి 20 లక్షలు నిధులతో రహదారులను అభివృద్ధి పరుస్తున్నామని 49 కోట్ల రూపాయలు రహదారుల నిమిత్తం టెండర్ ప్రక్రియలో ఉందని నియోజకవర్గ మొత్తం రహదారులను అభివృద్ధి పరుస్తూ ప్రజలకు సులభతరమైన ప్రయాణాన్ని అందిస్తానికి రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ కృషితో అభివృద్ధి పనులను కొనసాగిస్తున్నామని తెలిపారు ఈ రహదారులు పూర్తి చేయడం వల్ల నియోజకవర్గంలోని ప్రతి గ్రామానికి అంతర్గత రహదారుల నుంచి ప్రధాన రహదారులకు కలుపుతూ చక్కటి సుందరమైన రహదారులను నిర్మిస్తున్నామని తెలిపారు.



## బెల్టుషాపులపై ఎస్సై దాడులు

పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: ప్రకాశం జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు మంగళవారం దోర్నాల పిఎస్.పరిధిలో అక్రమ బెల్ట్ షాపులపై ఎస్సై వెంకట రమణయ్య తమ సిబ్బందితో కలిసి దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా అక్రమంగా మద్యం విక్రయిస్తున్న ఓ వ్యక్తిని అదుపులోకి తీసుకుని వారి నుండి 1 ఫుల్ బాటిల్, 19 క్వార్టర్ మద్యం సీసాలు స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అక్రమ మద్యం విక్రయాలపై కఠిన చర్యలు కొనసాగుతాయని ఎస్సై వెంకట రమణయ్య తెలిపారు.



## సూర్య క్యాలెండర్‌ను ఆవిష్కరించిన్న సిఐ వై.వి.రమణయ్య

ఇంకొల్లు, మేజర్‌న్యూస్: సూర్య తెలుగుదినపత్రిక నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఇంకొల్లు సి.ఐ వై.వి రమణయ్య ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నిజాలను నిర్భయంగా రాస్తూ మంచి పేరు పొందిన పత్రిక భవిష్యత్తులో ఉన్నత స్థానాన్ని పొందాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా సర్కిల్ పరిధిలోని ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఆవిష్కరణ కార్యక్రమంలో ఇంకొల్లు ఎస్సై జి.సురేష్, ఇంకొల్లు రిపోర్టర్ షేక్ జానిభాష, షేక్ అజీమ్ తదితరులు పాల్గొన్నారు.

## తిరుమలనాథస్వామి దేవస్థానంలో ముక్కోటి ఏకాదశి



సిఎస్ పురం,మేజర్‌న్యూస్: వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని మంగళవారం మండలంలోని అయ్యలూరివారిపల్లె పంచాయతీ తిరుమల కొండపై వెలసిన శ్రీదేవి భూదేవి సమేత తిరుమలనాథస్వామి దేవస్థానం నందు ముక్కోటి ఏకాదశి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా దేవస్థానం నందు ఉత్తర ద్వారదర్శనం ఏర్పాటు చేసి ఉదయం శ్రీదేవి భూదేవి సమేత తిరుమలనాథస్వామికి పంచామృత అభిషేకం పూజలు నిర్వహించి అనంతరం పట్టువస్త్రాలు పూలమాలలతో అలంకరణ చేసి పూజలను నిర్వహించారు. తదుపరి ఉత్తరద్వార దర్శనం స్వామిఅమ్మవార్లను ప్రత్యేక పల్లకీ నందు ప్రతిష్టించి పూజలుచేసి భక్తులకు ఉత్తర ద్వారదర్శనం ద్వారా స్వామిఅమ్మవార్లను దర్శించుకుని పూజలుచేసి తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం శ్రీదేవి భూదేవి సమేత తిరుమలనాథస్వామిని దేవస్థానం ఆవరణలో భక్తుల గోవిందనామస్మరణల మధ్య ప్రదక్షిణలు నిర్వహించి తదుపరి మహా నైవేద్యం సమర్పించి హారతులు ఇచ్చి తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. వైకుంఠ ఏకాదశి పర్వదినం సందర్భంగా పరిసర గ్రామాల నుండి భక్తులు అధికసంఖ్యలో పాల్గొని స్వామివార్లను దర్శించుకున్నారు. భక్తులకు ఇబ్బందులు లేకుండా దేవస్థానం అభివృద్ధి కమిటీ చైర్మన్ డాక్టర్ తులాబందుల చలమయ్యనాయుడు, దేవస్థానం నిర్వాహకులు, గ్రామపెద్దలు, స్వామివారి సేవకులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

## ప్రశాంత వాతావరణంలో వేడుకలు జరుపుకోవాలి



పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: నూతన సంవత్సర వేడుకలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని ముఖ్యంగా డిసెంబర్ 31 రాత్రి యువత ప్రజల శాంతి భద్రతలుకు విఘాతం కలిగించే విధంగా రోడ్లపై విన్యాసాలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై. వెంకట రమణయ్య తీవ్రస్థాయిలో హెచ్చరించారు. మండలంలోని ప్రజలందరికీ ఆయన ముందస్తు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు గట్టి పోలీస్ నిఘా ఏర్పాటు చేసినట్లు పేర్కొ న్నారు. వీధుల్లో ఆకతాయి యువకులు డిజె సౌండ్స్, రికార్డింగ్ డాన్స్, అశ్లీల నృత్యాలు, బహిరంగ ప్రదేశాలలో కేకులు కట్ చేయడానికి పాల్పడరాదని అతిక్రమిస్తే క్రిమినల్ కేసులు నమోదుకు పోలీసులు వెనకాడారని ఎస్సై వెంకట రమణ య్య తీవ్ర స్థాయిలో హెచ్చరిం చారు. డిసెంబర్ 31 రాత్రి బహి రంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తూ ద్విచక్ర వాహనాల సైలెన్సర్లు విప్పి రోడ్లపై రేసులకు పాల్పడితే తీవ్ర పరిణామాలు ఉంటాయన్నారు. ఎలాంటి కార్యక్రమాలకైనా పోలీసుల ముందస్తు అనుమతి తప్పనిసరి అని పేర్కొన్నారు. సైబర్ నేరాల పై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సైబర్ నేరగాళ్ళు ఏదేదో ఎత్తులు వేస్తూ తమ బ్యాంకు ఖాతాలోని నగదును ఖాళీ చేస్తున్నారని హెచ్చరించారు.

## రిలయన్స్ ఫౌండేషన్ స్కాలర్‌షిప్ సాధించిన సెయింట్ ఆన్స్ విద్యార్థిని



వేటపాలెం, మేజర్‌న్యూస్ :సెంట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజి, చీరాలలో ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజినీరింగ్ విభాగంలో మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థిని యు. పావని ప్రియ జాతీయ స్థాయిలో నిర్వహించిన రిలయన్స్ ఫౌండేషన్ స్కాలర్‌షిప్‌ను సాధించినట్లు కళాశాల సెక్రటరీ వనమా రామకృష్ణా రావు మరియు కరస్పాండెంట్ యస్. లక్ష్మణ రావు సంయుక్త ప్రకటనలో తెలిపారు. ఇటీవల రిలయన్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయస్థాయి పరీక్షలో విజయం సాధించిన పావని ప్రియకు నాలుగు సంవత్సరాల పాటు స్కాలర్‌షిప్ మంజూరైనట్లు కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ డా. యస్.వి.డి. అనిల్‌కుమార్ వెల్లడించారు. ఈ స్కాలర్‌షిప్ కింద సంవత్సరానికి రూ.50,000 చొప్పున మొత్తం నాలుగు సంవత్సరాలకు రూ.2 లక్షలు అందజేయనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా కళాశాలలో నిర్వహించిన అభినందన సభలో ఫస్ట్ ఇయర్ ఇన్‌చార్జ్ యస్. అమరనాథ్ బాబు, ఈసీఈ విభాగాధిపతి డా. డి. రాజేంద్ర ప్రసాద్, డా. రు. రత్నరాజు, పి. అనిల్ కుమార్, అధ్యాపకులు, విద్యార్థులు మరియు అధ్యాపకేతర సిబ్బంది పావని ప్రియను ఘనంగా అభినందించారు. ఆమె మరింత ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు.



## 'సూర్య' నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: సమస్యలు అధికారులకు చేరేలా కలు రాసి వాటి పరిష్కారానికి కారణమవుతున్న నేటి దినపత్రిక సూర్య పని తీరు భేష్ అని దోర్నాల తాసిల్దార్ సిహెచ్ అశోక్ కుమార్ రెడ్డి ప్రశంసించారు. మంగళవారం తన చాంబర్‌లో సూర్య 2026 క్యాలెండర్ ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో సూర్య దినపత్రిక క్రమశిక్షణతో పని చేసి అధికారులకు పూర్తి సహాయ సహకారాలు అందించి ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరేలా కృషి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో సూర్య రిపోర్టర్ కందుల కాశిరెడ్డి, ఆర్ఐ వెలుదండ్ల నాగేశ్వరరావు, వీఆర్వో రవికుమార్, రిపోర్టర్ నాయక్ పాల్గొన్నారు.



## సూర్య క్యాలెండర్ ఆవిష్కరణలో బిజెపి నాయకులు

గిద్దలూరు, మేజర్‌న్యూస్: నేటి దినపత్రిక సూర్య నూతన క్యాలండర్‌ను గిద్దలూరు సూర్య రిపోర్టర్ మోతుకూరి నెమలిగుండం సమక్షంలో గిద్దలూరు పట్టణ బీజేపీ అధ్యక్షులు అప్పిశెట్టి ఉదయ్ శంకర్ ఆధ్వర్యంలో జిల్లా బీజేపీ ప్రధాన కార్యదర్శి డాక్టర్ జెవి నారాయణ ముఖ్య అతిథిగా క్యాలండర్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా మాజీ ఉపాధ్యక్షులు భవనాసి వెంకట రామాంజనేయులు, మాజీ ఎస్‌సి మోర్చ ప్రధాన కార్యదర్శి మట్టే మల్ల పుల్లయ్య, పట్టణ బీజేపీ ఉపాధ్యక్షులు కొప్పరపు నాగేశ్వర రావు, మునగనూరి రామకృష్ణ, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు పాల్గొన్నారు.



## స్వామి సన్నిధిలో పువ్వాడి వెంకటేశ్వర్లు

పీసీపల్లి, మేజర్‌న్యూస్: ముక్కోటి ఏకాదశి పండుగను పురస్కరించుకుని పట్టణంలోని సత్యనారాయణ స్వామి దేవస్థానంలో మంగళవారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ మండల మాజీ అధ్యక్షుడు పువ్వాడి వెంకటేశ్వర్లు పాల్గొని దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేదపండితుల ఆశీస్సులతో స్వామివారికి ప్రత్యేక అర్చనలు నిర్వహించి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. ప్రజల సంక్షేమం, గ్రామాభివృద్ధి, ప్రాంతంలో శాంతి సౌభాగ్యాలు నెలకొనాలని ఆయన స్వామివారిని ప్రార్థించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల సీనియర్ నాయకులు ప్రముఖ బిల్డర్ పువ్వాడి వెంకటేశ్వర్లు, నియోజకవర్గ మాజీ తెలుగు యువత అధ్యక్షుడు తడికమల్ల సుబ్బారావు, కంబాలదిన్నె గ్రామ టిడిపి అధ్యక్షుడు మన్నం రమణయ్య పాల్గొన్నారు.



## కటాకనిపల్లి, రామచేంద్రకోటలో అవగాహన

పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: డ్రోన్ టెక్నాలజీ ద్వారా పురుగు మందుల పిచికారీపై రైతులకు ప్రదర్శన క్షేత్రం, అవగాహనా కార్యక్రమం కటాకనిపల్లి, రామచేంద్రకోట గ్రామాలలో వ్యవసాయ శాఖ, దోర్నాల వారు నిర్వహించారు. ఈ డ్రోన్ ద్వారా మినుము, మొక్కజొన్న పంటలలో డ్రోన్ ద్వారా పురుగు మందులు, నానో యూరియా పిచికారీ చేపించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి డి.జవహర్ లాల్ నాయక్ మాట్లాడుతూ ఈ డ్రోన్ ప్రభుత్వం 80శాతం రాయితిపై రైతులకు అందజేస్తున్నట్లు తెలిపారు.





# కొప్పోలుకు చిహ్నం అంబేద్కర్ ఆడిటోరియం భవనం

## ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ వెల్లడి

## అంబేద్కర్ ఆడిటోరియం భవనం ప్రారంభం

ఒంగోలు కార్పొరేషన్, మేజర్‌న్యూస్: కొప్పోలు అభివృద్ధిలో ఒక చిహ్నంగా అంబేద్కర్ ఆడిటోరియం భవనం నిలిచిపోతుందని ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు అన్నారు. నగరపాలక సంస్థ సాధారణ నిధులు రూ.2.20కోట్లతో 10వ డివిజన్ కొప్పోలులో నూతనంగా నిర్మించిన అంబేద్కర్ ఆడిటోరియం భవనాన్ని మంగళవారం ఆయన ప్రారంభించారు. అధికారులు, ప్రజాప్రతినిధులు, స్థానిక ప్రజల భాగస్వామ్యంతో ఈ కార్యక్రమం అట్టహాసంగా జరిగింది. ఈసందర్భంగా ఎమ్మెల్యే జనార్ధన్ మాట్లాడుతూ కొప్పోలును అన్నీ విధాల అభివృద్ధి చేసేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్నామని చెప్పారు. అంబేద్కర్ ఆడిటోరియం కొప్పోలు ప్రజలతోపాటు ఎంతో మందికి ఉపయోగకరంగా ఉంటుందన్నారు. సభలు, సమావేశాలు, శుభకార్యాలు అనేక కార్యక్రమాలు ఇక్కడ నిర్వహించుకునే అవకాశం ఉంటుందన్నారు. కార్యక్రమంలో నగర మేయర్ గంగాడ సుజాత, డిప్యూటి మేయర్ వేమూరి బుజ్జి, కమిషనర్ కె వెంకటేశ్వరరావు, ఇంజినీర్ ఏసయ్య, 10వ డివిజన్ కార్పొరేటర్ బెంగళూరు నర్సయ్య, చింతపల్లి గోపి,శాండిల్యా,టిడిపి నాయకులు బండారు మదన్, కొటారి నాగేశ్వరరావు, పసుపులేటి శ్రీను, స్థానిక నాయకులు రఘు,తదితరులు పాల్గొన్నారు. ముందుగా కొప్పోలులోని అంబేద్కర్ విగ్రహానికి ప్రజాప్రతినిధులు, అధికారులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

## రెవెన్యూ డివిజన్ ఏర్పాటుతో నెరవేరిన ప్రజల ఆకాంక్ష

**మొదటి పేజీ తరువాయి** నియోజకవర్గాల్లోని 10 మండలాలతో కలిపి రెవెన్యూ డివిజన్‌ను ప్రభుత్వం ప్రకటించింది. మంగళవారం ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. దీనికి అనుగుణంగా బుధవారం ఉదయం 11:30 గంటలకు పట్టణంలోని ఆర్‌అండ్‌బి బంగ్లా నందు ఆర్డీవో సేవలు ప్రారంభం కానున్నాయని తెలిపారు. ఒంగోలు ఆర్డీవో లక్ష్మీ ప్రసన్న అద్దంకికి ఇన్‌ఛార్జి ఆర్డీవోగా రానున్నట్లు ఆయన తెలియజేశారు.





# శ్రీహరిహర క్షేత్రంలో వైభవంగా ముక్కోటి ఏకాదశి

చీమకుర్తి, మేజర్‌న్యూస్: వైకుంఠ ఏకాదశి సందర్భంగా చీమకుర్తి శ్రీ హరిహర క్షేత్రంలో మంగళవారం ముక్కోటి ఏకాదశి శ్రీవారి, అమ్మవారి ఉత్తర ద్వార దర్శనం భాగ్యం వైభవంగా నిర్వహించారు. రాష్ట్ర మాజీ మంత్రి శిద్దా రాఘవరావు లక్ష్మీ పద్మావతి దంపతులు ఉత్తర ద్వారం ద్వారా స్వామి వారిని దర్శించుకుని విశేష పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా శిద్దా రాఘవరావు దంపతులు మాట్లాడుతూ వైకుంఠ ఏకాదశి సందర్భంగా ప్రకాశం జిల్లా రాష్ట్ర ప్రజలు వెంకటేశ్వర స్వామి ఆశీస్సులతో సుఖ సంతోషాలతో ఉండాలని స్వామివారిని కోరుకుంటున్నట్టు తెలిపారు. ధనుర్మాసం సందర్భంగా శ్రీవారి ఆలయంలో ఆస్థాన అర్చకులు శ్రీమాన్ వెంకట హరి కుమారాచార్యులు ఆధ్వర్యంలో శ్రీవారి మహా మండపం నందు సామూహిక శ్రీ సత్యన్నారాయణ వ్రతములు వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ఆలయ ధర్మకర్తలు శిద్దా పాండురంగ రావు దంపతులు, శిద్దా సుధాకర్ దంపతులు,శిద్దా పెద్ద బాబు, శిద్దా సాయిబాబు దంపతులు,శిద్దా బాలాజీ దంపతులు,శిద్దా సురేష్ దంపతులు, శిద్దా కాశీ దంపతులు,ఏ.ఎమ్.సి చైర్మన్ మన్నం ప్రసాద్ దంపతులు, భక్తులు పాల్గొన్నారు. ధనుర్మాసం ఏకాదశి పునస్కరించుకొని శ్రీవారి మండలంలో గోదాదేవి సమేత శ్రీ రంగనాథస్వామి వారికి విశేష పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వారికి,అమ్మవారికి ప్రత్యేక పూజలు,పాశురం సమర్పణ, తిరుప్పావై, విష్ణు సహస్ర నామ పారాయణం భక్తుల సహకారంతో నిర్వహించారు. అర్చకులు సుబ్రహ్మణ్య శర్మ, హరికృష్ణ శర్మ భక్తులకు అందజేశారు. ఉభయదాతలు ఆధ్వర్యంలో భక్తులకు అన్న సంతర్పణ నిర్వహించారు.

# రాకెట్ స్పీడుతో రాష్ట్ర అభివృద్ధి

## ఏపీ అభివృద్ధి వైపు రాష్ట్రాల చూపు

## సూపర్ సిక్స్ పథకాలు పేదలకు వరం

దర్శి, మేజర్‌న్యూస్: రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో రాష్ట్రంలో రాకెట్ స్పీడుతో అభివృద్ధి సంక్షేమం పరుగులు పెడుతుందని దర్శి నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ అన్నారు. రాష్ట్రాలు దేశంలోని రాష్ట్రాలు ఏపీలో జరుగుతున్న అభివృద్ధిని సంక్షేమాన్ని గమనిస్తున్నాయని అన్నారు. సూపర్ సిక్స్ పథకాలతో వేద ప్రజల జీవితాల్లో హార్దిక భరోసా నింపిందని ఆమె అన్నారు కార్యకర్తల సంక్షేమానికి లోకేష్ పెద్దపేట వేసి ఎప్పటికప్పుడు కార్యకర్తల యోగక్షేమాల గురించి అడిగి తెలుసుకుంటున్నారని అన్నారు. గత వైసీపీ హయాంలో రాష్ట్రంలో విధ్వంసం విద్వేషం తప్ప అభివృద్ధి జాడ లేదన్నారు. సూపర్ సిక్స్ పథకాల సూపర్ హిట్ అని అన్నారు. తల్లికి వందనం : రూ.10,090 కోట్లు చెల్లింపు, 67.27 లక్షల మంది విద్యార్థులకు సాయం అందించినట్లు ఆమె తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ఇప్పటి వరకు 3.25 కోట్ల ప్రయాణాలు. ఇప్పటి వరకు ఈ పథకానికి రూ.1,144 కోట్ల వ్యయం. అయినట్లు డాక్టర్ లక్ష్మీ తెలిపారు. దివ్యాంగులకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం. వీరు ఎక్కడైనా పింఛను తీసుకునే అవకాశం, 46 లక్షల మంది రైతులకు... రూ.6,310 కోట్లు రైతుల ఖాతాలో జమ చేయడం జరిగిందన్నారు. ఏడాదికి 3 ఉచిత సిలిండర్లు, రూ.2,684 కోట్లు, ఇప్పటికి దాదాపు 2 కోట్ల సిలిండర్ల పంపిణీ చేసినట్లు ఆమె తెలిపారు. ఇప్పటివరకు రూ.50, 000 కోట్లకు పైగా పెన్షన్ల కోసం వ్యయం చేసినట్లు, ఏడాదిలో రూ.33,000 కోట్లు పంపిణీ, నెలకు రూ.2,750 కోట్లు కూటమి ప్రభుత్వం పంపిణీ చేస్తున్నట్లు డాక్టర్ లక్ష్మి తెలిపారు. యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మంత్రి లోకేష్ ఆహార్నిశాలు కృషి చేస్తున్నారని డాక్టర్ లక్ష్మీ తెలిపారు.

# కూటమి పాలనతో రాష్ట్రానికి కొత్త ఉత్సాహం

**మొదటి పేజీ తరువాయి** పాలనతో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నామని ఎమ్మెల్యే ఏలూరి పేర్కొన్నారు. ప్రజల సంక్షేమం – ప్రభుత్వ బాధ్యత అనే నినాదంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలో అమలవుతున్న పథకాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలు ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాయని తెలిపారు. ముఖ్యంగా తల్లికి వందనం పథకం ద్వారా 67.27 లక్షల మంది విద్యార్థులకు రూ.10,090 కోట్లు నేరుగా లబ్ధి చేకూరిందని, ఇది దేశంలోనే ఓ వినూత్న కార్యక్రమమని అన్నారు. అన్ని వర్గాల అభ్యున్నతికే... అన్ని వర్గాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని మహిళలు రైతులు కార్మికుల సంక్షేమానికి పెద్ద పీట వేస్తుందన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పిస్తూ స్త్రీ శక్తి పథకం కింద ఇప్పటివరకు 3.25 కోట్ల ప్రయాణాలు జరిగాయని, ఇందుకోసం రూ.1,144 కోట్లు వెచ్చించినట్లు తెలిపారు.అలాగే అన్నదాత సుఖీభవ పథకం ద్వారా 46 లక్షల మంది రైతుల ఖాతాల్లో రూ.6,310 కోట్లు జమ చేసినట్లు వెల్లడించారు.దివ్యాంగులకు ఉచిత బస్సు ప్రయాణం, ఎక్కడైనా పింఛన్ పొందే వెసులుబాటు కల్పించడంతో పాటు, మత్స్యకారులకు భరోసా, నేతన్నలకు ఉచిత విద్యుత్, ఆటో డ్రైవర్లకు ఆర్థిక సహాయం,అన్న క్యాంటీన్ల ద్వారా కోట్లాది మందికి భోజనం అందించడం ప్రభుత్వ సామాజిక బాధ్యతకు నిదర్శనమన్నారు. విద్య, వైద్యంలో విప్లవాత్మక మార్పులు,మెగా డీఎస్సీ ద్వారా 15,941 ఉపాధ్యాయ పోస్టుల భర్తీ చేపట్టామని, 75 లక్షల మంది విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించామని తెలిపారు. డిజిటల్ హెల్త్ కేర్, యూనివర్సల్ హెల్త్ పాలసీ, ఎన్టీఆర్ బేబీ కిట్లు, డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం వంటి కార్యక్రమాలు విద్యా–ఆరోగ్య రంగాల్లో కొత్త దిశ చూపుతున్నాయని పేర్కొన్నారు. పరిశ్రమలు – ఉపాధి – పెట్టుబడులు... సీఐఐ సమ్మిట్‌లో రూ.13.25 లక్షల కోట్ల పెట్టుబడులు రావడం రాష్ట్ర ఆర్థిక బలాన్ని సూచిస్తుందని ఎమ్మెల్యే ఏలూరి తెలిపారు. విశాఖ ఐటీ హబ్, అమరావతి అభివృద్ధి, సెమీకండక్టర్ పరిశ్రమలు, క్లీన్ ఎనర్జీ ప్రాజెక్టులతో రాష్ట్రం భవిష్యత్తు వైపు దూసుకుపోతోందన్నారు. సాగునీరు – మౌలిక వసతులు... పోలవరం, వెలిగొండ, హంద్రీనీవా వంటి ప్రాజెక్టులకు వేగం పెరిగిందని,భూగర్భ జలాలు 6.08 మీటర్ల వరకు పెరిగాయని చెప్పారు. రికార్డు స్థాయిలో 34.23 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి రైతులకు రూ.8,120 కోట్లు చెల్లించామని తెలిపారు. పారదర్శక పాలన – ప్రజలతో ప్రభుత్వ అనుసంధానం వాట్సాప్ గవర్నెన్స్, డేటా డ్రివెన్ డెసిషన్స్, స్పీడ్ ఆఫ్ డెలివరీ ద్వారా ప్రజలకు తక్షణ సేవలు అందుతున్నాయని ఎమ్మెల్యే ఏలూరి పేర్కొన్నారు. గ్రామ స్థాయిలో పంచాయతీరాజ్ వ్యవస్థను బలోపేతం చేసి, 13,326 గ్రామ సభల ద్వారా ప్రజల సమస్యలను నేరుగా పరిష్కరిస్తున్నామని తెలిపారు. వైసిపి ప్రభుత్వం లో అనాలోచితంగా అస్తవ్యస్తంగా ఏర్పాటుచేసిన జిల్లాలతో ప్రజల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని కూటమి ప్రభుత్వం 26 జిల్లాలను ప్రజల అభిప్రాయాలు మేరకు 28 జిల్లాలుగా ఏర్పాటు చేసేందుకు నిర్ణయం తీసుకుందన్నారు. కూటమి ప్రభుత్వం మాటలకే పరిమితం కాదు%ఔ%చేసే ప్రతి పని ప్రజల జీవితాల్లో మార్పు తీసుకొస్తోందన్నారు.రాష్ట్రాన్ని స్వర్ణాంధ్రంగా తీర్చిదిద్దడమే మా లక్ష్యం"అని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు స్పష్టం చేశారు.

# కూటమి చేతల ప్రభుత్వం: ఎమ్మెల్యే ఉగ్ర

**మొదటి పేజీ తరువాయి** కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ ఉత్సవ్‌లో పాల్గొనే మహిళలకు, మగ వారికి, పిల్లలకు ప్రత్యేకంగా వివిధ రకాల క్రీడాలతో పాటు, సాంస్కృతిక కార్యక్రమాలు, జబర్దస్ టీంతో ప్రత్యేక ఈవెంట్ ను ఏర్పాటు చేశారు. తిను బండారాలకు సంబంధించి వివిధ రకాల వంటకాలతో కూడిన క్యాంటీన్ల ను ఏర్పాటు చేస్తున్నారు. నియోజకవర్గ ప్రజలు న్యూ ఇయర్ సెలబ్రేషన్ చేసుకునే విధంగా ఏర్పాట్లు చేశారు. గతంలో ఎప్పుడు చేయని సరికొత్త ఆలోచనతో చేస్తున్న ఈ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకునేందుకు ఉత్సాహం చూపుతున్నారు. ఏకో పార్క్‌లో జరుగుతున్న ఏర్పాట్లను ఉగ్ర ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ అధికారులు, నాయకులకు తగు సూచనలు చేస్తున్నారు. ఈ సంద



ర్భంగా ఏర్పాటు చేసిన విలేక రుల సమావేశంలో ఆయన మాట్లా డుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రతిష్టాత్మకంగా అర్హులైన ప్రతి ఒక్కరికి సూపర్ సిక్స్ పథకాలను అందజేయడం జరుగుతుందన్నారు. అలాగే వెలుగొండ ప్రాజెక్ట్ 2026 కల్లా పూర్తి చేసేందుకు మంత్రి నిమ్మల రామా నాయుడు పర్యవేక్షణలో శరవేగంగా పనులు జరుగుతు న్నా యని చెప్పారు. బైపాస్ రోడ్డు పూర్తి చేయడం జరిగిందని చెప్పారు. రైల్వే లైన్ త్రిబుల్ ఐటీ నిమ్స్ ఇంటింటికి తాగు నీరు సిసి రోడ్లు డ్రైనేజీ కాలువలు పనులు వేగవంతంగా జరుగుతున్నాయని విద్యా శాఖ మంత్రి నారా లోకేష్, యువ గళం పాదయాత్రలో ఇచ్చిన మాట ప్రకారం బయోగ్యాస్ సోషల్ పార్కు ఏర్పాట్లు చేయడం జరుగుతుందని అన్నారు

# రౌడీయిజానికి తావులేకుండా కఠిన చర్యలు అమలు: ఎస్పీ



నగరం, మేజర్‌న్యూస్: జిల్లా వ్యాప్తంగా రౌడీయిజానికి తావులేకుండా ప్రజలకు శాంతిభద్రతలను పరిరక్షించే బాధ్యతను కఠినంగా అమలు చేస్తున్నామని జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీసు బి. ఉమామహేశ్వర్ అన్నారు. మంగళవారం వార్షిక తనిఖీలో భాగంగా మండల కేంద్రమైన నగరం పోలీస్ స్టేషన్‌ను ఆయన సందర్శించి మాట్లాడుతూ ప్రజాశ్రేయస్సు దృష్ట్యా మహిళలు, చిన్నారుల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. చెడునడత కలిగిన వ్యక్తుల కదలికలపై ఎప్పటికప్పుడు నిఘా ఉంచామంటూ శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిపట్ల కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించారు. తరచూ నేరాలకు పాల్పడే వారిని గుర్తించి పీడీ యాక్టు అమలుతో పాటుగా జిల్లా బహిష్కరణ చేస్తామని తీవ్రంగా హెచ్చరించారు. రౌడీషీటర్లలో మార్పును కోరుకుంటున్నామని, ఆయా కేసుల్లో ముద్దాయిలకు మంచిప్రవర్తన కోసం కౌన్సిలింగ్ ఇచ్చారు. గతంలో కంటే భిన్నంగా వాహనాల రద్దీ అధికమయ్యిందని, రోడ్డు ప్రమాదాలు జరగకుండా ప్రజలకు అవగాహన కల్పిస్తూ తగు జాగ్రత్తలు తీసుకుంటున్నామన్నారు. ఆయా కేసుల పురోగతిపై ఆరాతీసి, స్టేషన్‌లో రికార్డులు పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. గ్రామ సచివాలయ మహిళా పోలీసులతో ఆయన మాట్లాడుతూ ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని, మహిళల ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలన్నారు. నగరంలో ట్రాఫిక్ సమస్యలు పరిష్కారానికి తగిన చర్యలు చేపట్టామన్నారు. తొలుత పోలీసు సిబ్బంది నుంచి ఆయన గౌరవ వందనం స్వీకరించి, స్టేషన్ పరిసరాలు పరిశీలించారు. కార్యక్రమంలో రేపల్లె డివైఎస్పీ ఏ. శ్రీనివాసరావు, ఎస్బీ ఇన్‌స్పెక్టర్ జి. నారాయణ, రేపల్లె రూరల్ సిఐ ఆర్. సురేష్‌బాబు, నగరం ఎస్‌ఐ భార్గవ్, ఆయా పోలీస్ స్టేషన్ల సబ్ ఇన్‌స్పెక్టర్లు, పోలీసులు, సిబ్బంది పాల్గొన్నారు.




## మున్సిపల్ ఛైర్మన్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు

చీరాల, మేజర్‌న్యూస్: మంగళవారం చీరాల మున్సిపల్ కార్యాలయంలోని ఛైర్మన్ ఛాంబర్‌లో ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ యుటిఎఫ్ నాయకులు మున్సిపల్ ఛైర్మన్ మించాల సాంబశివరావును మర్యాదపూర్వకంగా కలిశారు. నూతన సంవత్సరం సందర్భంగా 2026 క్యాలెండర్, డైరీని ఛైర్మన్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా కార్యదర్శులు పి.సురేష్, బిక్షాల బాబు, జిల్లా ఆడిట్ కమిటీ సభ్యుడు సీతారామరాజు, జిల్లా ఎయిడెడ్ కమిటీ కన్వీనర్ కే.శ్రీనివాసరావు, చీరాల పట్టణ శాఖ అధ్యక్షుడు ఎన్.రాజేష్, ప్రధాన కార్యదర్శి ఎస్.డి. జానీ బాషా, కోశా ధికారి ఇ.శ్రీను, మండల ప్రధాన కార్యదర్శి ఎం.శ్రీనివాసరావుతో పాటు సీనియర్ నాయకులు బి.పిచ్చయ్య, గవిన నాగేశ్వరరావు, సూరిబాబు, కే.అంజి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ఎక్సైజ్ శాఖ కార్యాలయంలో ఆకస్మిక తనిఖీ

నగరం, మేజర్‌న్యూస్: పండుగ సందర్భంగా ఎక్సైజ్ నేరాపై నిఘా ఉంచి, మద్యం షాపులు రాత్రి 10 గంటల నుంచి 12 గంటల వరకు పొడిగించామని, పెండింగ్ ఇన్వెస్టిగేషన్, ట్రయల్ కేసులను సత్వరమే విచారించి చార్జిషీటు దాఖలు చేయాలని జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ అధికారి డాక్టర్ సిహెచ్. నరేష్‌కుమార్, అసిస్టెంట్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ సూపరింటెండెంట్ బి. వెంకటేశ్వర్లు ఆదేశించారు. మంగళవారం స్థానిక ప్రొహిబి ఓషన్ అండ్ ఎక్సైజ్ శాఖ కార్యాలయాన్ని వారు ఆకస్మిక తనిఖీ చేశారు. స్టేషన్‌లో రికార్డులు పరిశీలించి, పెండింగ్ కేసుల వివరాలు సిఐ మార్టూరి శ్రీరామ్‌ప్రసాద్ అడిగి తెలుసుకున్నారు.

## కనిగిరి కమిషనర్‌గా శ్రీధర్



కనిగిరి, మేజర్‌న్యూస్: మునిసిపల్ కమీషనర్‌గా పర్వతనేని శ్రీధర్ మంగళవారం కనిగిరిముని సిపల్ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఈయన పిడుగురాళ్ల మున్సిపాలిటీలో రెవెన్యూ ఆఫీసర్‌గా పనిచేస్తూ కనిగిరికి కమీషనర్‌గా రావడం జరిగింది. ఇక్కడ పనిచేస్తున్న కమీషనర్ కృష్ణ మోహన్ రెడ్డిని అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్‌గా అమరావతికి బదిలీ అయ్యారు. మునిసిపల్ సిబ్బంది, పట్టణ ప్రముఖులు కమీషనర్ ను ఘనంగా సన్మానించారు. కమీషనర్ పి.శ్రీధర్ మాట్లాడుతూ పురపాలక సంఘం పరిధిలో నెలకొన్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు.

## విద్యార్థులకు రూ.50 వేలు ఆర్థిక సాయం



అద్దంకి, మేజర్‌న్యూస్: సమాజంలో విద్యకు అత్యంత ప్రాధాన్యం ఇస్తూ నిరంతరం సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న బండి సాహితి చారిటబుల్ ట్రస్ట్ మరో ప్రశంసనీయమైన కార్యక్రమాన్ని చేపట్టింది. ట్రస్ట్ ఛైర్మన్ బండి అశోక్ రెడ్డి నేతృత్వంలో,ఆర్థిక ఇబ్బందులతో బీటెక్ చదువుతూ సతమతమవుతున్న అద్దంకి రామ్ నగర్‌కు చెందిన రిజ్వాన్, షావింగ్ అనే ఇద్దరు విద్యార్థులకు రూ.50,000 ఆర్థిక సహాయం అందజేశారు. కుటుంబ ఆర్థిక పరిస్థితి బలహీనంగా ఉండటంతో విద్యను కొనసాగించడం కష్టంగా మారిన సమయంలో, ట్రస్ట్ ముందుకొచ్చి సహాయం చేయడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ట్రస్ట్ ఛైర్మన్ బండి అశోక్ రెడ్డి మాట్లాడుతూ విద్యే సమాజ అభివృద్ధికి మూలాధారం. ఆర్థిక ఇబ్బందుల కారణంగా ఏ విద్యార్థి చదువు ఆగకూడదనే ఉద్దేశంతో పేద విద్యార్థులకు అవసరమైన సహాయం అందించడం మా ట్రస్ట్ ప్రధాన లక్ష్యం" అని తెలిపారు. ఈ కార్యక్ర మంలో డాక్టర్ ఐకేవి ప్రసాద్, ప్రొఫెసర్ మస్తాన్,అబ్దుల్ కలాం వాకర్స్ గ్రూప్ సభ్యులు ఆజాద్ లతో పాటు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## మైలవరం, ఉప్పలపాడులో 'పొలం పిలుస్తోంది'




అద్దంకి, మేజర్‌న్యూస్: ఈ పంట నమోదు తప్పని సరిగా చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి కొర్రపాటి వెంకటకృష్ణ సూచించారు. మైలవరం మరియు ఉప్పలపాడు గ్రామాలలో నిర్వహించిన పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా వ్యవసాయాధికారి మాట్లాడుతూ ప్రతి రైతు తాము సాగు చేసిన పంట నమోదు చేసుకోవాలని, రబీ సాగు చేసిన మొక్కజొన్న మార్క్ ఫెడ్ ద్వారా అమ్ముకోవాలంటే ఈ పంట నమోదు తప్పనిసరి అని తెలిపారు. మండలం లో అన్ని రైతు సేవా కేంద్రాలలో యూరియా అందుబాటులో ఉంచుతున్నామని రైతులు తమ గ్రామాల్లోనే యూరియా కొనుగోలు చేసుకోవాలని సూచించారు. మొక్కజొన్న లో కత్తెర పురుగు నివారణ కొరకు ఇమామెక్టిన్ బెంజోఏట్ మందు ను 1 గ్రాము లీటర్ నీటికి కలిపి పిచికారీ చేయాలని సూచించారు. కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు పవన్ సాయి, ఆత్మ బ్లాక్ టెక్నాలజీ మేనేజర్ శేషారావు, తదితరులు పాల్గొన్నారు.

## అధిక దిగుబడి సాధించాలి: శాస్త్రవేత్త అచ్యుతరాజు




నగరం, మేజర్‌న్యూస్: భూసారాన్ని కాపాడుకుంటూ రబీలో అధిక దిగుబడి సాధించాలని జిల్లా ఏరువాక కేంద్రం శాస్త్రవేత్త డాక్టర్ అచ్యుతరాజు అన్నారు. మంగళవారం మండల పరిధిలోని చినమట్లపూడి రైతు సేవా కేంద్రంలో ఆత్మవారి కిసాన్ గోష్టి కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా డాక్టర్ అచ్యుతరాజు పాల్గొని మాట్లాడుతూ రబీ పంటలైన మొక్కజొన్న, జొన్న, మినుము, పెసర పంటల సాగుకు ఎరువులు, తెగుళ్ళ యాజమాన్యం, పురుగు మందుల వినియోగంపై రైతులకు అవగాహన కల్పించారు. స్థానిక మండల వ్యవసాయాధికారి వి. రమేష్‌బాబు మాట్లాడుతూ ఖరీఫ్ పంటకు మంజూరైన మినీ కిట్ బీపీటీ-2846, బీపీటీ-5204 వెరైటీల్లో వ్యత్యాసాన్ని వివరించారు. కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణాధికారులు, గ్రామ వ్యవసాయ సహాయకులు, టీడీపీ మండల అధ్యక్షుడు చింతల సుబ్బారావు, నాయకులు ఎస్‌కె కరీముల్లా, సమ్మెట శ్రీహరి, రైతులు పాల్గొన్నారు.

## కత్తెర పురుగు నివారణకు చర్యలు




బల్లికురవ, మేజర్‌న్యూస్: మొక్కజొన్న పంటలు కత్తెర పురుగు వ్యాప్తి ఆరంభమైందని దీని నివారణకు సకాలంలో సస్యరక్షణ చర్యలు చేపట్టాలని వ్యవసాయ అధికారి పి.శ్రీనివాసరావు రైతులకు సూచించారు. మంగళవారం మండలంలోని బల్లికురవ గుంటుపల్లి గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఆయా గ్రామాలకు చెందిన రైతులతో కలిసి మొక్కజొన్న పంటను పరిశీలించారు. ఈ కార్యక్రమం వ్యవసాయ కార్యాలయ సిబ్బందితోపాటు రైతులు పాల్గొన్నారు.




## పావులూరు, నక్కలపాలెంలో పొలం పిలుస్తోంది

ఇంకొల్లు, మేజర్‌న్యూస్: ఇంకొల్లు మండలంలోని పావులూరు మరియు నక్కలపాలెం గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమం జరిగింది. మండల వ్యవసాయాధికారినణి ఎన్. మేరమ్మ రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రభుత్వం ద్వారా అందజేయబడుతున్న వివిధ పథకాలను రైతులకు వివరించారు. అన్నదాత సుఖీభవ, పిఎం కిసాన్ సమృద్ధి యోజన గురించి రైతులకు వివరించారు. రైతులందరూ తప్పనిసరిగా పంట నమోదు చేయించుకోవాలని సూచించారు. పంట నమోదు చేయించుకున్న రైతులకే వారి పంటలను మార్కెట్ ఫెడ్ ద్వారా కొనుగోలు చేయగలమని తెలిపారు. నల్లబర్లీ పొగాకును రైతులు ఎవరు సాగు చేయవద్దన్నారు. మొక్కజొన్నలో ఎరువులు యాజమాన్యం గురించి రైతులకు వివరించారు. ఎక్కువ ఎరువులు వాడటం వలన భూమి చౌడుగామారుతుందని, పైరులో జింకులోపం వస్తుందని వివరించారు. కార్యక్రమంలో పావులూరు మరియు నక్కలపాలెం గ్రామ వ్యవసాయ సహాయకులు ధీరస్ మరియు కిషోర్, పావులూరు, నక్కలపాలెం గ్రామాల రైతులు పాల్గొన్నారు.




## బాల్య వివాహాలపై తల్లులు అవగాహన

అమృతలూరు(భట్టిప్రోలు) మేజర్‌న్యూస్: బాల్య వివాహాల వల్ల జరిగే అనర్థాలపై తల్లులకు అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్లు అమృతలూరు సెక్టార్ సూపర్వైజర్ నాంచారమ్మ అన్నారు. మంగళవారం కూచిపూడి అంగన్వాడి కేంద్రంలో బాల్య వివాహాల నిర్మూలనలో భాగంగా తల్లులకు అవగాహన సదస్సు జరిగింది. ఈ సమావేశంలో నాంచారమ్మ మాట్లాడుతూ ఆడపిల్లలకు 18 సంవత్సరాలు,మగ పిల్లలకు 21 సంవత్సరాలు నిండకుండా వివాహాలు చేయరాదన్నారు.బాల్యవివాహాలు జరగటం వలన కలిగే నష్టాల గురించి ఆరోగ్య సమస్యల గురించి వివరించారు.పిల్లలకు విద్యను అందించి వారి భవిష్యత్తును తీర్చిదిద్దే విధంగా తల్లిదండ్రులు చేయాలన్నారు. అంగన్వాడీ కార్యకర్తలు బాల్య వివాహాలపై తల్లులకు అవగాహన సదస్సులను నిర్వహిస్తూ ఉండాలన్నారు.ముందుగా బాల్య వివాహాల వల్ల జరిగిన నష్టాలపై గ్రామంలో అంగన్వాడీ కార్యకర్తలు ర్యాలీ కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు దుర్గ,సజని,రాణి, జయశ్రీ,విమల, గోవిందమ్మ,భాగ్యలక్ష్మి,తల్లులు పాల్గొన్నారు.



## గిరిజన సంక్షేమ బాలుర వసతిగృహం అస్తవ్యస్తం

బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణం సంజయ్ గాంధీ కాలనీలోని గిరిజన సంక్షేమ బాలుర వసతిగృహం అస్తవ్యస్తం తయారైంది పట్టించుకూనే నాధుడి కరువయ్యారు పేరుకు జిల్లా ఒక్క అధికారి కూడా అటువైపు చూడడు పట్టించుకోడు అక్కడ ఉన్న వారిదే ఇస్తారాజ్యం, గిరిజన సంక్షేమ బాలుర వసతి గృహానికి వాచ్మేన్ ఉన్న కూడాను అతను రాడు, వచ్చిన నన్ను ఎవరు ఏం చేయలేరు అన్న ధీమాతో ఉంటాడు. ప్రభుత్వం నుంచి వస్తున్న బెనిఫిట్స్ అన్నీ కూడాను ఎటువైపు వెళుతున్నాయో తెలి యదు.అపరిశుభ్రమైన గదులు భోజనశాల, డోర్లకి కిటికీలకి దోమలు తెరలు ఏర్పాటు చేయని హాస్టల్ యజమానీ సీసీ కెమెరాలు పనిచేయట్లేదు మంచి నీళ్ల ట్యాంకర్లులో మురుగు వాసన, పాడైపోయిన, పురుగులు అన్నం చలికాలంలో విద్యార్థులకు దుప్పట్లు ఇవ్వని యాజమాన్యం, పనిచేయని ఫ్యాన్లు లైట్లు విద్యార్థులు బట్టలు వారి సామాగ్రి పుస్తకాలు పెట్టుకునేందుకు కూడా వసతులు లేవు. ఒకసారి జిల్లా అధికారులు ఇటువైపు వస్తే విద్యార్థులు గోడు విన్నవించుకునేందుకు సిద్ధంగా ఉన్నాం అని విద్యార్థులు తెలుపుతున్నారు.

సూర్య www.suryaa.com

PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల



## భూముల రీ సర్వేకు రైతులు సహకరించాలి

నిజాంపట్నం, మేజర్‌న్యూస్ : భూముల రీ సర్వేకు రైతులు సహకరించాలని తహసీల్దార్ మోర్ల శ్రీనివాసరావు అన్నారు.మంగళవారం మండలంలోని కూచినపూడి సచివాలయంలో భూముల రీ సర్వేపై రైతులకు అవగాహన కల్పించారు.అనంతరం గ్రామంలో ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనవరి 4 నుంచి మండలంలో భూముల రీ సర్వే కార్యక్రమాన్ని ప్రారంభించనున్నట్లు తెలిపారు.రైతులు అందరూ రీ సర్వే సమయంలో హాజరు కావాలని కోరారు.రీ సర్వే సమయంలో రైతులు తప్పనిసరిగా హాజరై, అవసరమైన పత్రాలు సమర్పించాలని సూచించారు. రీ%-%సర్వేతో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు నల్లపాటి ఎల్లయ్య, విఆర్వో వేణు, గ్రామ సర్వేయర్లు, రైతులు పాల్గొన్నారు.



## పాఠశాలకు కంప్యూటర్లు బహుకరణ: దుద్దుకూరు

ఇంకొల్లు, మేజర్‌న్యూస్: పాఠశాల స్థాయిలోనే విద్యార్థులు కంప్యూటర్ పరిజ్ఞానాన్ని పొంది వాటిని వినియోగించి ప్రపంచంలోని అనేక విషయాలు తెలుసుకోవాలని గ్రామవికాస్ సొసైటీ దుద్దుకూరు ప్రతినిధి చెన్నుపాటి జనార్ధన రావు విద్యార్థులను కోరారు. ఆచార్య రంగా జిల్లా పరిషత్ హై స్కూల్ దుద్దుకూరుకు చెందిన పూర్వ విద్యార్థి మరియు రిటైర్డ్ ఉపాధ్యాయులు జాగర్లమూడి ప్రభాకర్ రావు, మరో విద్యార్థిని చెన్నుపాటి రాజేశ్వరి భర్త డాక్టర్ వట్టికూటి మోహన్ రావు జ్ఞాపకార్థం వారి కుమారుడు అనిల్ కుమారుడు రెండు కంప్యూటర్ సిస్టమ్స్ అందించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు కటారి భాస్కరరావు దాతలు అందించిన కంప్యూటర్లు చక్కగా ఉపయోగించుకోవాలని కోరారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. పాఠశాలలో ఇంతకుముందు దాతలు ఇచ్చిన 8 కంప్యూటర్లు మరియు మూడు లాప్టాప్లతో ప్రత్యేక గదిలో ప్రత్యేక శిక్షకునితో శిక్షణ ఇస్తున్నామని ఈ రెండు కంప్యూటర్లతో మొత్తం 10 కంప్యూటర్లు తో పాటు మూడు లాప్టాప్ లు విద్యార్థులకు అందుబాటులో ఉంటాయని ప్రధానోపాధ్యాయులు వివరించారు.



## టిడిపి క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఆనందబాబు

భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు బలిజేపల్లి అర్జున్ రావు సొంతంగా రూపొందించిన తెలుగుదేశం పార్టీ క్యాలెండర్ ను రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి తూనుగుంట్ల సాయిబాబా ఆధ్వర్యంలో రాష్ట్ర మాజీ మంత్రి వేమూరు శాసనసభ్యులు నక్క ఆనందబాబు ఆయన చేతుల మీదుగా మంగళవారం ఆవిష్కరించా రు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు,డొక్కు శ్రీనివాసరావు,యడ్ల జయశీలరావు, అన్వర్ ఆలీబేగ్,ఆలే శ్రీనివాసరావు,డొక్కు చిన్న శ్రీనివాసరావు,మాచర్ల నాగరాజు, దీపాల శివప్రసాద్,వామనపల్లి కోటేశ్వరరావు,కూరేటి బాలాజీ,కనపర్తి వెంకయ్య,కౌతరపు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## నేడు అద్దంకిలో ఆర్డీవో కార్యాలయం ప్రారంభం

అద్దంకి, మేజర్‌న్యూస్: అద్దంకి రెవిన్యూ డివిజన్ కార్యాలయం నూతనంగా అద్దంకి పట్టణంలోని ఆర్ అండ్ బి బంగ్లా నందు బుధవారం ప్రారంభం కానుంది. ఆ మేరకు మంగళవారం రాత్రి తహసిల్దార్ శ్రీ చరణ్ వివరాలు వెల్లడించారు. అద్దంకి దర్శి నియోజకవర్గాల్లోని 10 మండలాలతో కలిపి రెవిన్యూ డివిజన్ ను ప్రభుత్వం ప్రకటించింది. మంగళవారం ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. దీనికి అనుగుణంగా బుధవారం ఉదయం 11:30 నిమిషాలకు పట్టణంలోని ఆర్ అండ్ బి బంగ్లా నందు ఆర్డీవో సేవలు ప్రారంభం కానున్నాయని తహసిల్దార్ వెల్లడించారు.

# ఉత్తమ ఎన్‌ఎస్‌ఎస్ కార్యక్రమాధికారిగా డాక్టర్ దాసు




రేపల్లె, మేజర్‌న్యూస్: విద్యార్థులను ఎన్‌ఎస్‌ఎస్ సేవా కార్యక్రమాల ద్వారా ప్రోత్సహిస్తు వారిని చైతన్య పరుస్తున అధ్యాపకులు డాక్టర్ ఎం దాసు చేస్తున్న కృషి అభినందనీయమని ఆచార్య నాగార్జున యూనివర్సిటీ ఉపకులపతి ప్రొఫెసర్ కే గంగాధర్ రావు అన్నారు మంగళవారం ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో 2024-25 విద్యా సంవత్సరానికి గాను ఉత్తమ ఎన్‌ఎస్‌ఎస్ కార్యక్రమాధికారి అవార్డును శ్రీ ఏ.బి.ఆర్. ప్రభుత్వ డిగ్రీ కళాశాల రేపల్లె చరిత్ర అధ్యాపకులు ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డా. ఎం. దాసు కి ప్రదానం చేశారు. ఈ కార్యక్రమానికి ఏఎన్‌యూ ఎన్‌ఎస్‌ఎస్ సమన్వయకర్త డా. వి. దివ్య తేజోమూర్తి అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా ఉపకులపతి మాట్లాడుతూ అధ్యాపకులు విద్యార్థులకు చదువుతోపాటు సమాజ సేవా కార్యక్రమాలు పట్ల కూడా అవగాహన కల్పించి సేవలో వారు పాల్గొనే విధంగా ప్రోత్సహించాల్సిన బాధ్యత ప్రతి అధ్యాప కుల పైన ఉందని సూచించారు. సమాజంలో సేవ చేసే వారికి అవార్డులు వాటి అంతట అవే వస్తాయని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా అవార్డు గ్రహీత డాక్టర్ ఎం దాసు ను శ్రీ ఏ.బి.ఆర్. ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా. టి.సి. రవి చంద్ర కుమార్ కళాశాల అధ్యాపకులు సిబ్బంది విశ్వవిద్యాలయ స్థాయి ఎన్‌ఎస్‌ఎస్ ఉత్తమ కార్యక్రమాధికారి అవార్డు సాధించినం దుకు హృదయపూర్వకంగా అభినంది ంచారు. ఈ ఘనత కళాశాలకే గర్వకారణమని వారు పేర్కొన్నారు. తోటి అధ్యాపకులు ఆయన చేసిన సామాజిక సేవలను గుర్తిస్తూ, అభినందిస్తూ, ఇదే ఉత్సాహంతో జాతీయ స్థాయిలో కూడా రాష్ట్రపతి అవార్డు కూడా పొందాలని ఆకాంక్షించారు.

## ఘనంగా సాహిత్య -సంగీత సాంస్కృతిక కార్యక్రమం



అద్దంకి, మేజర్‌న్యూస్: అద్దంకి పట్టణంలోని పుట్టంరాజు కళాక్షేత్రం లో మంగళవారం సాయంత్రం 'సాహితీకౌముది - అద్దంకి' ఆధ్వర్యంలో సాహిత్య సంగీత సాంస్కృతిక కార్యక్రమం వైభవంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి సాహిత్యాభిమాని మలాది శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో ప్రత్యేక ఆకర్షణగా కవితా గాండీవి, నాట్యశ్రీనాథ, అభినవ ఘంటసాలగా ప్రసిద్ధులైన అక్కిరాజు సుందరరామకృష్ణ 'హరిశ్చంద్ర' నాటకంలోని పద్యాలను హృద్యంగా ఆలపించి ప్రేక్షకులను అలరించారు. ఆయన గానం శ్రోతలను ఆద్యంతం మంత్రముగ్ధులను చేసింది. అనంతరం పద్యకవితా రంగంలో విశేష సేవలందించిన ప్రముఖ పద్యకవి డి.వి.యం. సత్యనారాయణ 28వ గోదావరీమాత పురస్కారం అందుకున్న సందర్భంగా సాహితీకౌముది సంస్థ పక్షాన పుట్టంరాజు శ్రీరామచంద్రమూర్తి, శైలజ మరియు సాహితీకౌముది సభ్యులు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ, పద్యసాహిత్యానికి ఆయన చేసిన సేవలు అనితరసాధ్యమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కె.వి. పోలిరెడ్డి, కె. పాపారావు, చప్పిడి వీరయ్య, నిమ్మరాజు నాగేశ్వరరావు, కూరపాటి రామకోటేశ్వరరావు, మోటుపల్లి రామదాసు, ఆర్టిస్టు బాలు, పి.ఎల్.వి. నరసింహారావు, కె. రామమోహనరావు, కందికంటి సత్యం మాష్టారు, వర్యం సీతారామశాస్త్రి, మిద్దెబోయిన ఆంజనేయరాజు. తన్నీరు నాగేశ్వరరావు, ఆలకుంట శ్రీనివాసరావు, గోవాడ శ్రీకాంత్, వినుకొండ సుధాకర్, పి.సి.హెచ్. కోటయ్య ,భువనేశ్వరి తదితరులు పాల్గొన్నారు.



## ధేనువకొండలో వేణుగోపాలస్వామి, కాశీవిశ్వేశ్వరస్వామికి గ్రామోత్సవం

అద్దంకి, మేజర్‌న్యూస్: గుండ్లకమ్మ జలాశయం ముంపు గ్రామం ధేనువకొండలోని రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాలస్వామి, కాశీవిశ్వేశ్వరస్వామి ఆలయాల్లోని ఉత్సవమూర్తులకు గ్రామోత్సవం కార్యక్రమాన్ని మంగళవారం కన్నుల పండువగా నిర్వహించారు. ముక్కోటి ఏకాదశి సందర్భంగా దేవతామూర్తులకు ఊరేగింపు చేశారు. ధేనువకొండలో 'నాగినేని' కుటుంబీకులు ఆనవాయితీగా తొలిపూజ నిర్వహించారు. రాష్ట్ర వ్యవసాయమిషన్ సంచాలకులు నాగినేని రామకృష్ణ నేతృత్వంలో సహకారసంఘం అధ్యక్షులు అన్నాబత్తిన అజయ్ బాబు, నీటిసంఘం అధ్యక్షులు నాగినేని రంగా, వేణుబాబు తదితరులు పాల్గొన్నారు. మధ్యాహ్నం 12 గంటలకు ప్రారంభమైన గ్రామోత్సవం సాయంత్రం నాలుగు గంటల వరకు సాగింది. ఇళ్ల వద్దకు వచ్చిన దేవతామూర్తులకు మహిళాభక్తులు పూజలు చేశారు.

# రెవెన్యూ సమస్యలన్నీ పరిష్కరించాలి

**సూర్యప్రతినిధి, బాపట్ల**



రెవెన్యూ క్లినిక్స్ పేరుతో రెవిన్యూ సమస్యలన్ని పరిష్కరించాలని సి.సి.ఎల్.ఏ ప్రత్యేక కార్యదర్శి జయలక్ష్మి కోరారు. రాష్ట్ర రాజధాని అమరావతి నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లతో మంగళవారం ఆమె వీక్షణ సమావేశం నిర్వహించారు. జిల్లా నుంచి జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ హాజరయ్యారు. భూ సమస్యలపై వచ్చిన ఫిర్యాదులను పరిపూర్ణంగా పరిష్కరించడమే ముఖ్య ఉద్దేశమని అన్నారు. నమోదైన అర్జీల పరిష్కారం కొరకు సంబంధిత గ్రామాలలోకి దస్త్రాలను తీసుకువెళ్లి విచారించాల్సి ఉందన్నారు. తొమ్మిది జిల్లాలలో ఈ కార్యక్రమం జరుగుతుందని, బాపట్ల జిల్లాలోనూ ఈ కార్యక్రమం సమర్థంగా నిర్వహించాలన్నారు. ఎస్సీ, ఎస్టీలకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని ప్రభుత్వం ఆదేశించిందన్నారు. ఐ వి ఆర్ ఎస్ ద్వారా అర్జీదారుల అభిప్రాయాలను తెలుసుకుంటామన్నారు. ఈ నేపథ్యంలో నాణ్యతతో అర్జీలను పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమాలలోనే రెవిన్యూ దస్త్రాలను డిజిటైజేషన్ చేయాలన్నారు. పాత దస్త్రాలన్నింటిని అత్యంత భద్రతతో స్కానింగ్ చేసి, తదుపరి సంబంధిత పోర్టల్ లో నిక్షిప్తం చేయాల్సి ఉందన్నారు. కొత్త జిల్లాల ఆవిర్భావ చట్టం అనుసరించి కలెక్టర్లు సహాయక చర్యలు చేపట్టాలన్నారు. సమావేశంలో జిల్లా సంయుక్త కలెక్టర్ భావన విశిష్ట, బాపట్ల ఆర్డిఓ పి గ్లోరియా, కలెక్టరేట్ ఏవో మల్లికార్జున్, తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక అక్రమ టిప్పర్ల పట్టివేత



చిన్నగంజాం మేజర్‌న్యూస్: చిన్నగంజాం మండలం మోటుపల్లి పంచాయతీ అడవిదిపాలెం గ్రామం నుంచి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్న మూడు టిప్పర్లను మంగళవారం అధికారులు పట్టుకున్నారు. తహశీల్దార్ జె. ప్రభాకరరావు ఆదేశాల మేరకు పట్టుబడిన టిప్పర్లను చిన్నగంజాం పోలీస్ స్టేషన్‌కు తరలించినట్లు మోటుపల్లి విఆర్వో పి. నాగరాజు రెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా విఆర్వో నాగరాజు రెడ్డి మాట్లాడుతూ, అక్రమ ఇసుక తరలింపును అరికట్టేందుకు తహశీల్దార్ ఆదేశాల మేరకు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. భవిష్యత్తులోనూ అక్రమ ఇసుక రవాణాపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో విఆర్వోలు పి. నాగరాజు రెడ్డి, షేక్ మునీర్ పాల్గొన్నారు.



## ఉత్తర ద్వారా దర్శనంలో భక్తులు

కర్లపాలెం, మేజర్‌న్యూస్: ముక్కోటి ఏకాదశి ఉత్తర ద్వారా దర్శనంకు పోటెత్తిన భక్తులు. జనార్ధనస్వామిని దర్శించుకొని శంకు తీర్థం స్వీకరించిన భక్తులు కర్లపాలెం అగ్రహారంలోని శ్రీ బూనీల సమేత జనార్ధనస్వామి దేవాలయంలో ముక్కోటి ఏకాదశిని పురస్కరించుకుని ఆలయ అర్చకస్వామి బృందావనం శ్రీనివాసాచార్యులు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గోక్షీర స్టపన, తిరుప్పావై పఠనం, విష్ణు సహస్రనామ పారాయణం,స్వామివారి ఉత్సవ విగ్రహాలతో ఆలయ ప్రదక్షిణలు,కోలాటం కార్యక్రమాలు నిర్వహించారు.ఉదయం 5 గంటల నుంచే భక్తులు స్వామి వారికి నిర్వహించిన పూజా కార్యక్రమాలలో పాల్గొని జనార్ధన స్వామి దర్శనం చేసుకొని శంకు తీర్థం స్వీకరించారు.ఈ కార్యక్రమంలో వేదాంతం శ్రీనివాసాచా ర్యులు, మంతెన వెంకటరామరాజు, శివాజిరాజు, మంతెన వెంకటారామరాజు,పెనుమెత్స బాపిరాజు, పార్వతమ్మ,తునుగుంట్ల వెంకట సుబ్బారావు, రామ్మోహన్ రావు,పానుగంటి హరినాదబాబు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ వైద్యశాలల్లో నాణ్యమైన వైద్యసేవలు అందించాలి

◆ రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమశాఖ కమిషనర్ వీరపాండ్యన్

సూర్యప్రతినిధి, బాపట్ల



ప్రభుత్వ వైద్యశాలల్లో ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమశాఖ కమిషనర్ వీర పాండ్యన్ కోరారు. బాపట్ల మండలం వెదుళ్ళపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని రాష్ట్ర కమిషనర్ వీర పాండ్యన్, జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ కలిసి మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రజలకు మెరుగైన వైద్యం అందించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. పి హెచ్ సి లో చాలా సేపు తనిఖీలు నిర్వహించారు. ఓ.పి., ఆన్ లైన్ రిజిస్ట్రేషన్, యాప్ పని తీరు అడిగి తెలుసుకున్నారు. డాక్టర్ వద్ద రోగులు పొందుతున్న వైద్యం, రక్త నమూనాలు, ల్యాబ్ లో రక్త పరీక్షల నిర్వహణను పరిశీలించారు. అక్కడికి వచ్చే రోగులకు ఏ.ఎన్.ఎం.లు అందిస్తున్న సేవలు, ఔషధాల పంపిణీ, వైద్య పరీక్షలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. "డి చంద్రమోహన్" అనే వ్యక్తి వైద్య పరీక్షలకు రాగా అతని పేరు రిజిస్ట్రేషన్ ప్రారంభం నుంచి వైద్యం ముగిసే వరకు ఆయన పక్కనే ఉండి వైద్యం ఎలా అందుతుందని నిశితంగా పరిశీలించారు. వైద్య ఆరోగ్యశాఖలో అమలయ్యే వివిధ యాప్ ల పనితీరుపై ఆరా తీశారు. రోగులకు అవసరమైన ఔషధాలను వైద్యాధికారులు సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు. ప్రస్తుతం ప్రభుత్వ వైద్యశాలలో 214 రకాల ఔషధాలు అందుబాటులో ఉన్నాయని చెప్పారు. వాటిని జాగ్రత్తగా వినియోగించుకోవాలన్నారు. కుష్టి రోగులకు పంపిణీ చేస్తున్న ఔషధాల దస్త్రాన్ని పరిశీలించారు. ఔషధాల గడువు తేదీలు, నిల్వలపై ఆరా తీశారు. పి హెచ్ సి వైద్య సిబ్బంది ఆన్ లైన్ లో వేస్తున్న ఎఫ్ ఆర్ ఎస్ హాజరును పరిశీలించారు. ఒక్కొక్కరిని పిలిచి వారి పనితీరుపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎం.ఏడుకొండలు రెడ్డి, వెంకటేశ్వర్లురెడ్డి, కె.ఏడుకొండల రెడ్డిలతో మాట్లాడారు. వైద్యం ఎలా అందుతుంది..., వైద్య అధికారులు సక్రమంగా చూస్తున్నారా, సక్రమంగా జవాబు చెబుతున్నారా,.. మందులు సక్రమంగా ఇస్తున్నారా,.. ఎవరైనా లంచాలు అడుగుతున్నారా... అంటూ రోగులకు హలో ప్రశ్నలు వేసి అభిప్రాయాలను సేకరించారు. ప్రజల నుంచి మంచి స్పందన లభించేలా వైద్య అధికారులు, సిబ్బంది చిత్తశుద్ధితో పని చేయాలని ఆదేశించారు. ఆయన వెంట జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డాక్టర్ ఎస్ విజయమ్మ, బాపట్ల ఆర్డిఓ పి.గ్లోరియా, ఎన్టీఆర్ వైద్య ఆరోగ్యశ్రీ జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ ప్రవీణ్, వైద్యాధికారులు ఉన్నారు.



## భక్తిశ్రద్ధలతో ముక్కోటి ఏకాదశి మహోత్సవం

భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: వైకుంఠ ముక్కోటి ఏకాదశి మహోత్సవం సందర్భంగా మండల కేంద్రమైన భట్టిప్రోలు లోని శ్రీ వేణుగోపాల స్వామి వారి దేవస్థానం,శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానం,శ్రీ సాయిబాబా దేవాలయాలలో మంగళవారం వైకుంఠ ఏకాదశి కార్యక్రమాలను దేవస్థానం కమిటీ సభ్యులు ఘనంగా నిర్వహించారు.మంగళవారం తెల్లవారుజామున 5 గంటల నుండి భక్తులు దేవాలయాలకు తరలిరాగా దేవాలయాలు కిటకిటలాడాయి.శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాల స్వామి వారి దేవస్థానం నందు శ్రీ స్వామివారి వైకుంఠ(ఉత్తర)ద్వార దర్శనం జరిపారు.ఉదయం 10 గంటలకు సంక్షిప్త భగవద్గీత మరియు విష్ణు సహస్రనామ పారాయణ,అనంతరం తిరుమల..తిరుపతి దేవస్థానములు తిరుపతి దాస సాహిత్య ప్రాజెక్ట్ వారి ఆధ్వర్యంలో శ్రీ పద్మావతి శ్రీనివాస భజన మండలి వారిచే భజన కార్యక్రమము జరిగింది.అదేవిధంగా శ్రీ వాసవి అమ్మవారి దేవస్థానంలో అధ్యక్షులు తూనుగుంట్ల సాయిబాబా ఆధ్వర్యంలో ముక్కోటి ఏకాదశి కార్యక్రమాలు షిరిడి సాయిబాబా ఆలయంలో అధ్యక్షులు తమ్మన రమేష్ బాబు ఆధ్వర్యంలో వైకుంఠ ఏకాదశి కార్యక్రమాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు.శ్రీ వేణుగోపాలస్వామి దేవస్థానం ధర్మకర్తలు మానేపల్లి వంశీయులు మానేపల్లి రఘునాధ బాబు,పార్వతి శంకర సాయి,మానేపల్లి శైలజ కుమారి తదితరులు.పర్య వేక్షించారు.

## ఎస్సై రవీంద్రారెడ్డిని అభినందించిన ఎస్పీ



బేస్తవారిపేట, మేజర్‌న్యూస్: బేస్తవారిపేట పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన వివిధ కేసులను అత్యంత వేగంగా, సమర్థవంతంగా మరియు న్యాయబద్ధంగా పరిష్కరించి ప్రజల విశ్వాసాన్ని చూరగొన్నందుకు గాను ఆ పోలీస్ స్టేషన్‌కు చెందిన ఎస్సైలు రవీంద్రారెడ్డిని జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు మంగళవారం ప్రశంసాపత్రం అందించి సత్కరించారు. శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా విధి నిర్వహణలో నిబద్ధత, క్రమశిక్షణ, అంకితభావంతో పనిచేస్తూ కేసుల విచారణను వేగవంతంగా పూర్తి చేసి న్యాయం అందించడంలో కీలక పాత్ర పోషించినందుకు ఈ గౌరవం లభించింది. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ, సమస్యల పరిష్కారంలో ముందుండే విధంగా వ్యవహరిస్తున్న ఎస్సై రవీంద్రారెడ్డి సేవలను జిల్లా ఎస్పీ ప్రశంసించారు. ఈ సందర్భంగా పలువురు అధికారులు, సిబ్బంది అభినందనలు తెలిపారు.




## పంటను ఈ-పంటలో నమోదు చేయించుకోవాలి

టంగుటూరు, మేజర్‌న్యూస్: మండలంలోని వ్యవసాయ రైతులు సాగుచేసిన ప్రతి పంటను ఈ పంటలో నమోదు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి డి, యుగంధర్ రెడ్డి తెలిపారు. మండలంలోని కొణిజేడు, మర్లపాడు గ్రామాలలో మంగళవారం వ్యవసాయ అనుబంధ శాఖల ఆధ్వర్యంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంటలు పండించే ప్రతి రైతు తప్పక ఈ పంటలో నమోదు చేయించుకోవాలని తెలిపారు. ప్రభుత్వం నుండి అనుమతి వచ్చిన వెంటనే రైతులకు వ్యక్తిగత యంత్ర పరికరాలు ఏర్పాటు చేస్తామని తెలిపారు. క్షేత్ర పరిశీలనలో భాగంగా మర్లపాడు గ్రామంలో సాగు చేసిన వరి పంట పొలాలను సందర్శించి రైతులకు తగు సూచనలు సలహాలు ఇవ్వడం జరిగిందని తెలిపారు. ప్రకృతి వ్యవసాయ సిబ్బంది రైతు పొలంలో ద్రవ జీవామృతం తయారుచేసి ఇవ్వటం జరిగింది అని తెలిపారు. రైతులు రసాయన ఎరువులకు ప్రత్యామ్నాయంగా ప్రకృతి వ్యవసాయం పద్ధతిలో వ్యవసాయం చేసి దిగుబడులు తగ్గకుండా నాణ్యమైన పంట ఉత్పత్తులను పొందవచ్చు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి ఎన్ వెంకటేశ్వర్లు, ప్రకృతి వ్యవసాయ మాస్టర్ ట్రైనర్ నరసింహులు, రైతు మాస్టర్ ట్రైనర్ విజయలక్ష్మి, గ్రామ వ్యవసాయ సహాయకులు జగదీష్, కొణిజేడు, మర్లపాడు రైతులు పాల్గొన్నారు.




## వాహనాలను తనిఖీ చేసిన చందోలు ఎస్ఐ వెంకట శివకుమార్

పిట్టలవానిపాలెం, మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లా ఎస్పీ ఉమామహేశ్వరరావు ఉత్తర్వులు మేరకు బాపట్ల డిఎస్పి రామాంజనేయులు మరియు బాపట్ల రూరల్ సర్కిల్ సిఐ హరికృష్ణ ఆదేశాల ప్రకారం నేషనల్ హైవే 216 జాతీయ రహదారిపై బైక్ నడిపేటువంటి వ్యక్తి హెల్మెట్లను ధరించి వాహనాలను నడపాలని మరియు హెల్మెట్ యొక్క ఉపయోగాలను తెలియపరచి, వాహనాల యొక్క పత్రాలను తనిఖీ చేస్తూ సరియైన పత్రాలు లేని వాహనదారులకు చలానాలు విధించుచూ, వాహనాలు నడిపేటప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలను వాహనదారులకు వివరించుచున్న చందోలు ఎస్సై మర్రి వెంకట శివకుమార్ , ట్రైనింగ్ ఎస్సై రాజ్యలక్ష్మి పోలీసు సిబ్బంది, హైవే పెట్రోలింగ్ సిబ్బంది పాల్గొనడం జరిగినది.




## విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి: ఎస్సై కృష్ణపావని

కనిగిరి, మేజర్‌న్యూస్: విద్యార్థులు చెడు వ్యసనాలకు బానిసై జీవితాలు నాశనం చేసుకోవద్దని వెలిగండ్ల ఎస్సై జి కృష్ణ పావని అన్నారు. స్థానిక మోడల్ స్కూల్‌లో డ్రగ్స్ వద్దు జీవితమే ముద్దు అనే అంశంపై వెలిగండ్ల ఎస్సై జి.కృష్ణ పావని అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. నేటి కాలంలో విద్యార్థులు అవగాహన లోపంతో చెడు అలవాట్లకు లోనవుతున్నారని కొందరు స్వార్ధపరులు విద్యార్థులకు డ్రగ్స్, ఇతర మత్తు పదార్థాలను అలవాటు చేయడానికి అనేక రకాలుగా ప్రయత్నిస్తున్నారని తెలిపారు. విద్యార్థులు తోటి మిత్రుల ఒత్తిడితోనో లేదా సరదా కోసమో వాటిని అలవాటు చేసుకుంటే చదువు నాశనం అవ్వడమే కాక జైలు శిక్ష పడి జీవితాలు నాశనం అవుతాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు తులసి పద్మావతి, ఎస్ఎంసి చైర్మన్ పందిటి మోహన్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## రబి పంట సాగుకు యాజమాన్య మెళకువలు



రేపల్లె, మేజర్‌న్యూస్: రవి పంట సాగుకు యాజమాన్య మెలకువలు పాటించి అధిక దిగుబడులను సాధించాలని ఏరువాక జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ కే అచ్యుతరాజు సూచించారు. మంగళవారం పేటేరు పంచాయతీలో ఆత్మ వారి సౌజన్యంత కిసాన్ గోష్టి కార్యక్రమం మండల వ్యవసాయ శాఖ అధికారి అవ్వారు మహేష్ బాబు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ కే అచ్యుతరాజు మాట్లాడుతూ ఇప్పుడు ఉన్న రబి సీజన్లో సాగు చేయు పంటలైన మొక్కజొన్న ,జొన్న, మినుము ,పెసర ,పంటల సాగు పై అధికారుల సూచనలతో సాగు చేస్తే అధిక దిగుబడులు సాధించవచ్చు అని తెలిపారు. దీనిలో భాగంగా మొక్కజొన్న సాగులో ఎరువుల యాజమాన్యం, తెగుళ్ల యాజమాన్యం, పురుగు మందుల వినియోగం గురించి రైతులకు పూర్తి అవగాహన కల్పించారు. అలాగే పలువురు రైతులు తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు అలాగే మండల వ్యవసాయ అధికారి మహేష్ మాట్లాడుతూ నేలకు సారం పంటకు ప్రాణం నేల సంరక్షణ మన కర్తవ్యం అని భూ యాజమాన్యం గురించి వివరించారు అధిక యూరియా వాడడం వల్ల నేలలో అనేక రకమైన సమస్యలు తలెత్తుతాయని రైతు సోదరులకు విసిదీకరించారు, అలాగే అపరాలు మినుము పెసర లో కలుపు యాజమాన్యం, చీడపీడలు తెగుళ్ల యాజమాన్యం గురించి వివరించారు. అలాగే ఖరీఫ్ పంటకు సంబంధించి మన ద్వారా మంజూరు చేయబడిన మినీ కిట్ వెరైటీ బిపిటి-2846 మరియు బిపిటి - 5204 వెరైటీ ల మధ్య వ్యత్యాసాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో అభ్యుదయ రైతులు, ఏ ఈ ఓ కే సుమంత్, విఏఏలు కె రాయల్ బాబు, బి శివకృష్ణ, అలాగే మల్టీపర్పస్ ఎక్స్టెన్షన్ ఆఫీసర్ పి వీఎస్ ఆర్కే ప్రసాద్ , తదితరులు పాల్గొన్నారు.

## ముక్కోటి ఏకాదశి పర్వదిన వేడుకలు



బల్లికురవ, మేజర్‌న్యూస్: ముక్కోటి ఏకాదశి పర్వదిన వేడుకలు మంగళవారం మండలంలో ఘనంగా కొనసాగాయి.ఈ సందర్భంగా రామాలయాలు, వెంకటేశ్వర స్వామి దేవాలయాలలో భక్తులకు ఉత్తర ద్వార దర్శనంతో స్వామి వారు కనువిందు చేశారు. ఈ సందర్భంగా వేద పండితులు ఈ పర్వదినం ప్రాముఖ్యతను వివరిస్తూ,ఏడాదిలో 24 ఏకాదశులు వస్తాయని, సూర్యుడు ఉత్తరాయణానికి మారే ముందు వచ్చే ధనుర్మాస శుద్ధ ఏకాదశిని ముక్కోటి ఏకాదశిగా పిలుస్తారన్నారు.ఈ పర్వదినం రోజున వైకుంఠంలో వాకిళ్ళు తెరంచుకుంటాయని, వైష్ణవాలయాలలో గల ఉత్తర ద్వారం దగ్గర భక్తులు వేచి ఉంటారని వివరించారు.ఈ శుభదినాన శ్రీమహావిష్ణువు గరుడ వాహన దారియై మూడు కోట్ల దేవతలతో భూలోకానికి వచ్చి భక్తులకు దర్శనమిస్తారని వివరించారు. అందువల్లనే ఈ పర్వదినానికి ముక్కోటి ఏకాదశి అనే పేరు వచ్చిందని ఈ ఒక్క ఏకాదశి మూడు కోట్ల ఏకాదశిలతో సమానమైన పవిత్రతను సంతరించుకుంటుందని వివరించారు.

## మంగళకుంట, తాడివారిపల్లిలో పొలం పిలుస్తోంది




తర్లుపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని మంగలకుంట, తాడివారిపల్లి డిమాండ్ ఆధారిత పంటలు జొన్న, సజ్జ, రాగి, కొర్ర వారిగా మొదలగుపంటలు రైతులు సాగుచేసుకోవాలని ఆమె తెలిపారు. మారుతున్న ఆహారపు అలవాట్లు జీవనశైలివిధానాన్నిబట్టి, మానవుల ఆరోగ్యంపైప్రభావం ఉన్నందు నతృణధాన్యాల సాగును చేపట్టి శరీర రుగ్మతల నుండి రైతులు తప్పించుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో ఏఈఓదేవేంద్రగౌడ్, గ్రామ వ్యవసాయ సహాయకులు వెంకటేశ్వర రెడ్డి, మంగళ కుంట, తాడివారి పల్లిగ్రామ రైతులు పాల్గొన్నారు.

# వైభవంగా వైకుంఠ ఏకాదశి వేడుకలు

## శ్రీ వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్న వరికుంట్ల అనిల్ కుమార్ దంపతులు

పొదిలి, మేజర్‌న్యూస్: ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని మంగళవారం పట్టణంలోని శ్రీ లక్ష్మీ పద్మావతి సమేత వేంకటేశ్వర స్వామి దేవస్థానం ఆధ్యాత్మిక శోభతో విరాజిల్లింది. కలియుగ దైవమైన శ్రీనివాసుని దర్శించుకునేందుకు భక్తులు వేకువజాము నుండే ఆలయానికి పోటె త్తారు. ఈ సందర్భంగా రాష్ట్ర టీఎన్ఎస్ఎఫ్ ప్రధాన



కార్యదర్శి వరికుంట్ల అనిల్‌కుమార్,సురేఖ దంప తులు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వైకుంఠ ఏకాదశిని పురస్కరించు కుని స్వామివారు గరుడ వాహనంపై ఉత్తర ద్వార దర్శనం ఇచ్చారు. పచ్చ కర్పూర అలం కరణలో దేదీప్యమానంగా వెలుగుతున్న స్వామివారిని దర్శిం చుకుని భక్తులు పులకించిపోయారు. అనిల్‌కుమార్ దంపతులకు ఆలయ అర్చకులు వేద మంత్రోచ్చార ణలతో ఆశీర్వచనాలు అందజేశారు. వరికుంట్ల అనిల్ కుమార్ విలేకరులతో మాట్లాడారు. భక్తులు బారులు తీరి స్వామివారిని దర్శించుకుని, టెంకా యలు కొట్టి తమ మొక్కుల ను చెల్లించుకున్నారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా దేవస్థానం వారు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

## గ్రామ సభల్లో పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ

చీమకుర్తి, మేజర్‌న్యూస్ : జిల్లా కలెక్టర్ ఆదేశముల మేరకు చీమకుర్తి మండలంలో రీ-సర్వే పూర్తి అయిన 10 రెవిన్యూ గ్రామాలకు వచ్చియున్న పట్టాదారు పాసుపుస్తకములను రెవెన్యూ గ్రామంలో గ్రామ సభ నిర్వహించి పంపిణీ చేయటం జరుగుతుందని 2వ తేది ఉదయం 10.30 గంటలకు గాడిపర్తివారిపాలెం గ్రామ సచివాలయం నందు మరియు మధ్యాహ్నం 2.30 గంటలకు గ్రామ పంచాయతీ కార్యాలయం నేకునంబాదు, 3వ తేది ఉదయం 10.30 గంటలకు పడమటి నాయుడుపాలెం గ్రామ సచివాలయం నందు, మధ్యాహ్నం 2.30 గంటలకు బండ్లమూడి గ్రామ సచివాలయం నందు మరియు 6వ తేది ఉదయం 10 గంటలకు గ్రామ పంచాయతీ కార్యాలయం పిడతలపూడి నందు, మధ్యాహ్నం 2.30 గంటలకు యం.పి పి. స్కూల్ గుండువారి లక్ష్మీపురం నందు, 7వ తేది ఉదయం 10.30 గంటలకు తొర్రగుడిపాడు గ్రామ సచివాలయం నందు మధ్యాహ్నం 2.30 గంటలకు యం.పి.పి స్కూల్ కాండూరీ వారి అగ్రహారం నందు, 8వ తేది ఉదయం 10.30 గంటలకు యం.పి పి స్కూల్ భూసరపల్లి గ్రామం , మధ్యాహ్నం 2.30 గంటలకు గ్రామ సచివాలయం రాజుపాలెం లక్ష్మీపురం గ్రామం నందు పంపిణీ చేయుట జరుగుతుందని కావున గ్రామ సభలు నిర్వహించే తేదీలలో సంబంధిత గ్రామాల రైతులు పాల్గొని వారికి ప్రభుత్వం వారు మంజూరు చేసిన పట్టాదారు పాసుపుస్తకములను అందుకోవాలని చీమకుర్తి మండల తహశీల్దార్ ఆర్.బ్రహ్మయ్య ఒక ప్రకటనలో తెలిపారు..

### 2న రీ సర్వే గ్రామాలు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన రీసర్వే కార్యక్రమములో భాగంగా 2వ తేది నుండి చీమకుర్తి మండలంలోని ఇలాపావులూరు, పల్లామల్లి, చంద్రపాడు గ్రామాలలో రీసర్వే కార్యక్రమం ప్రారంబించడం జరుగుతుందని కావున సదరు గ్రామాల పరిధిలో భూములు కలిగిన రైతులు సర్వే చేయు సమయంలో వారికి కేటాయించిన తేదీలలో హాజరు అయి సర్వే టీం వారికి సహకరించి సదరు భూములకు సంబంధించిన డాక్యుమెంట్స్, పట్టాదారు పాసు పుస్తకములు, ఆధార్ కార్డు జీరాక్స్, ఫోన్ నెంబరు, పాస్ ఫోటోలను అందజేయాలని చీమకుర్తి మండల తహసిల్దార్ ఆర్.బ్రహ్మయ్య తెలిపారు.

## శివాలయాలలో విశేష పూజలు



త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: తొలి ఏకాదశి పర్వదినాన హరిహరులను దర్శించుకుంటే సకల దోషాలు పోయి ఆరోగ్యంతో ఐశ్వర్యంతో సుఖసంతోషాలతో ఉంటారని మండలంలోని 24 గ్రామపంచాయతీలోని భక్తులంతా శివాలయాలలో ప్రత్యేక పూజలు చేసి దర్శించుకున్నారు కాగా మండలంలోని గణపవరంలో గణపేశ్వర స్వామి వారికి కార్తీకమాసం నుండి 365 రోజులు నిత్య అభిషేకం పూజలు నిర్వహించి దర్శించుకుంటున్నారు త్రిపురాంతకేశ్వర స్వామి వారి ఆలయంలోని త్రిపురాంతకేశ్వర స్వామిని త్రిపురంబ అమ్మవారిని స్థానిక వెంకటేశ్వర స్వామి ఆలయంలో వెంకటేశ్వర స్వామి గోదాదేవిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. సందర్భంగా ఉభయ దేవాలయాల్లో భక్తులకు దేవస్థానం పు రోహితులు కౌతా సత్య సాయి శర్మ తదితరులు ప్రత్యేక పూజలు చేసి వచ్చిన భక్తులకు తీర్థప్రసాదాలు అందించి ఆశీర్వదించారు.

## వెంకయ్య ఆశ్రమంలో రోటరీ అన్నదానం

మార్టూరు, మేజర్‌న్యూస్: వెంకయ్య ఆశ్రమంలో రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో వల్లాపల్లి గ్రామానికి చెందిన చింతల వెంకాయమ్మ మూడో వర్ధంతి సంద ర్భంగా కుమారులు చింతల రామారావు, సుబ్బారావు,మురళీకృష్ణ మరియు కుటుంబ సభ్యులు ఆశ్రమంలో అన్నదానం చేశారు. మరియు స్వీటు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాదాల.సాంబశివరావు(రోటరీ అధ్యక్షులు), రావి అంకమ్మ చౌదరి(రోటరీ అసిస్టెంట్ గవర్నర్) జాష్ఠి.సాంబశివరావు (రోటరీ మాజీ అధ్యక్షులు),చెరుకూరి.నాగేశ్వరావు(రోటరీ సెక్రటరీ), షేక్ .కాజా హుస్సేన్ (రోటరీ మాజీ అధ్యక్షులు),డాక్టర్ కొర్రపాటి సుబ్రమణ్యం, ఆశ్రమ నిర్వాహకుడు తన్నీరు శివ రాజేష్ మరియు ఇతరులు పాల్గొన్నారు.





## సీఎం చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం

గిద్దలూరు, మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 29న జరిగిన రాష్ట్ర క్యాబినెట్ సమావేశంలో ఏపీ జిల్లాల పునర్విభజన ప్రతి పాదనలకు ఆమోదం తెలపడంతో నూతనంగా మార్కాపురం జిల్లా ఏర్పాటు చేస్తూ మంగళవారం ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జి. సాయిప్రసాద్ జి.ఓ ఎం.ఎస్. నెం.524ను జారి చేసినట్లు జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు నేడు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్బంగా గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి ఆదేశాలతో, గిద్దలూరు పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో టీడీపీ నాయకులు ముత్తుముల కృష్ణ కిషోర్‌రెడ్డి ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చిత్రపటానికి పాలభిషేకం చేశారు. కార్యక్రమంలో గిద్దలూరు పట్టణ అధ్యక్షులు సయ్యద్ శానేశా వలి, గిద్దలూరు, కంభం మార్కెట్ యార్డ్ చైర్మన్లు బైలడుగు బాలయ్య, పూనూరు భూపాల్‌రెడ్డి గిద్దలూరు జడ్పీటీసీ సభ్యులు బుడతా మధుసూదన్,గిద్దలూరు మండల పార్టీ అధ్యక్షుడు మార్థాల సుబ్బారెడ్డి, టీడీపీ నాయకులు దప్పిలి కాశిరెడ్డి, పార్లమెంట్ కోశాధికారి అంబవరం శ్రీనివాస్‌రెడ్డి, కోమరోలు మండలపార్టీ అధ్యక్షుడు బొనేని వెంకటేశ్వర్లు, రాష్ట్ర ఎడ్యుకేషన్ వెల్ఫేర్ కార్పొరేషన్ డైరెక్టర్ గోన చెన్నకేశవులు, మాజీ ఎంపీపీ రెడ్డి కాశిరెడ్డి, గిద్దలూరు పట్టణ కౌన్సిలర్లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ముక్కోటి ఏకాదశి వేడుకలు



చీమకుర్తి, మేజర్‌న్యూస్:పట్టణంలో ముక్కోటి ఏకాదశి వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. పల్లపోతు వారి వీధిలోని వేణుగోపాలస్వామి దేవస్థానంలోని వేణుగోపాల స్వామిని దర్శించుకునేందుకు, శ్రీ సీతారాముల స్వామి దేవస్థానంలో సీతారాములను దర్శించుకునేందుకు ఆలయంలో భక్తులు జయ జయ ద్వనాలతో శ్రీవారి నామస్మరణతో మారు మారు మ్రోగాయి. తెల్లవారుజాము నుంచే వందలాదిమంది భక్తులు తరలివచ్చి శ్రీవారిని దర్శనం చేసుకున్నారు. ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని చీమకుర్తి పురవీధులలో మేళ తాళాలతో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వాహనాలలో ఉత్సవమూర్తులను ఊరేగించారు. భక్తులు భక్తిశ్రద్ధలతో కొబ్బరికాయలు కొట్టి మొక్కులు తీర్చుకొని శ్రీవారి ఆశీస్సులు పొందారు.

## సూర్య క్యాలెండర్ ఆవిష్కరణ



పెద్దదోర్నాల, మేజర్ న్యూస్: దోర్నాలలో సూర్య 2026 క్యాలెం డర్‌ను స్థానిక శివ సదనంలో ఆవి ష్కరణ చేసిన తాసిల్దార్ సిహెచ్. అశోక్ కుమార్ రెడ్డి, ఎస్సై వెంకట రమణయ్య జర్నలిస్టులు పాల్గొన్నారు.

## వెంకన్న సేవలో తరించిన వరికుంట్ల అనిల్

### ప్రతి ఏటా రూ.3.60 లక్షలతో పుష్పాలంకరణ

### తూర్పురాజగోపుర నిర్మాణానికి భారీ విరాళం



పొదిలి, మేజర్‌న్యూస్: కలియుగ దైవం శ్రీ లక్ష్మీ పద్మావతి సమేత వేంకటేశ్వర స్వామి వారి సేవలో రాష్ట్ర టిఎన్ఎస్ఎఫ్ ప్రధాన కార్యదర్శి వరికుంట్ల అనిల్ తన భక్తి చాటుకుంటున్నారు. రాజకీయాలతో పాటు ఆధ్యాత్మిక కార్యక్రమాల్లోనూ చురుగ్గా పాల్గొంటూ, ఆలయ అభివృద్ధికి ఆయన అందిస్తున్న సహకారంపై భక్తుల నుంచి ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి. శ్రీ లక్ష్మీ పద్మావతి సమేత వేంకటేశ్వర స్వామి దేవస్థానానికి సంబంధించి అనిల్ కుమార్ గత నాలుగు సంవత్సరాలుగా అప్రతిహతంగా సేవలు అందిస్తున్నారు. స్వామివారి అలంకరణ కోసం ప్రతి ఏటా రూ.3.60 వేలను వెచ్చిస్తున్నారు. ఈ క్రమంలో ఇప్పటివరకు సుమారు రూ.14లక్షల సొంత నిధులతో స్వామివారికి పుష్ప అలంకరణ సేవను జరిపించారు. లోకకళ్యాణం కోసం భవిష్యత్తులో కూడా ప్రతి సంవత్సరం ఇదే రీతిన పుష్ప కైంకర్యం కొనసాగిస్తానని ఆయన ఈ సందర్భంగా ప్రకటించారు. ఈ సందర్భంగా అనిల్ విలేకరులతో మాట్లాడుతూ ఆ వేంకటేశ్వర స్వామి సేవలో ఉండే భాగ్యం కలగడం నా పూర్వజన్మ సుకృత మన్నారు. తాను ఈ స్థితిలో ఉన్నానంటే అది స్వామివారి ఆశీస్సులేనని స్పష్టం చేశారు .ఆలయ అభివృద్ధి పనుల్లో తన వంతు కృషి ఎప్పుడూ ఉంటుందని పేర్కొన్నారు. తనపై భక్తులు చూపిస్తున్న ప్రేమాభిమానాలకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## కాసు వెంకటేశ్వర రెడ్డి ప్రత్యేక పూజలు



పొదిలి, మేజర్ న్యూస్: స్థానిక దర్శి రోడ్డులోని శ్రావణి ఎస్టేట్‌లో వెలసిన పద్మావతి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో వైకుంఠ ఏకాదశి వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ పవిత్ర పర్వదినాన్ని పురస్కరించుకుని కాసు చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కాసు వెంకటేశ్వర రెడ్డి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయానికి విచ్చేసిన కాసు వెంకటేశ్వర రెడ్డికి ఆలయ కమిటీ సభ్యులు శ్రావణి వెంకటేశ్వర్లు , విజయ గౌరీ దంపతులు, ఎక్కలి శేషగిరి రావు ఘనంగా స్వాగతం పలికారు. ఆలయ మర్యాదలతో స్వామివారి దర్శన భాగ్యం కల్పించిన అనంతరం, ఆయనను శాలువాతో సత్కరించి, పూలమాలలు వేసి గౌరవించారు.వైకుంఠ ఏకాదశి సందర్భంగా స్వామివారిని దర్శించుకోవడం సౌభాగ్యమని, నియోజకవర్గ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఈ సందర్భంగా కాసు వెంకటేశ్వర రెడ్డి ఆకాంక్షించారు. ఉత్తర ద్వార దర్శనం కోసం తరలివచ్చిన భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ కమిటీ చేసిన ఏర్పాట్లను ఆయన అభినందించారు. కార్యక్రమంలో ఆలయ అర్చకులు, భక్తులు మరియు ట్రస్ట్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# పార్టీ కోసం 20 ఏళ్లు పని చేశా



- ఈ మనోవేదన వ్యక్తిగతం కాదు: నరసింహారావు
- ఎమ్మెల్యే ఉగ్ర నమ్మకంతోనే ఈ స్థాయికి వచ్చాను
- బీసీ వర్గానికి ఇది సరైన సంకేతమా అనే ఆలోచన కలిగింది
- పార్టీ ఆశయాలకు అనుగుణంగా మండల స్థాయి వ్యవహారాలు ఉండాలి

పామూరు, మేజర్‌న్యూస్: నేను గత 20 సంవత్సరాలుగా తెలుగుదేశం పార్టీలో కొనసాగుతున్నాను. పార్టీ కోసం కష్టకాలాల్లోనూ మంచి రోజుల్లోనూ వెంటే నిలబడ్డాను. నా రాజకీయ జీవితం మొత్తం పార్టీ సిద్ధాంతాలకే అంకితం చేశాను అని టిడిపి నాయకులు, మోపాడు రిజర్వాయర్ వైస్ చైర్మన్ మేరు బోయిన నరసింహారావు అన్నారు. ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి నాపై నమ్మకంతో మోపాడు రిజర్వాయర్ వైస్ చైర్మన్ బాధ్యతలు అప్పగించారు. ఆయన నాయకత్వంపై నాకు సంపూర్ణ గౌరవం ఉంది. బీసీ వర్గాలకు గౌరవం కల్పించాలనే ఉగ్ర ఆలోచనలతోనే నేను ముందుకు సాగుతున్నాను అని స్పష్టం చేశారు. పామూరు మండల నూతన టిడిపి కార్యాలయ ప్రారంభోత్సవం పార్టీకి ఒక ముఖ్యమైన కార్యక్రమం అలాంటి కార్యక్రమంలో నామినేటే పదవుల్లో ఉన్న నాయకులను వేదికపైకి పిలిచినప్పుడు సోమవారం సాయంత్రం టిడిపి కార్యాలయ ప్రారంభోత్సవం అనంతరం జరిగిన సమావేశంలో వేదికపైకి నన్ను పిలవకపోవడం నాకు బాధ కలిగించింది. ఇది పదవుల కోసం కాదు, పేరు కోసం కూడా కాదు పార్టీ కోసం పనిచేసే బీసీ వర్గానికి ఇది సరైన సంకేతమా అనే ఆలోచన మాత్రం కలిగింది అని తెలిపారు. తెలుగుదేశం పార్టీ ఎప్పుడూ సామాజిక న్యాయాన్ని ముందుండి నడిపింది. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వర్గాలకు సముచిత స్థానం కల్పించడమే పార్టీ బలంగా నిలిచిన కారణం. అలాంటి పార్టీ కార్యక్రమంలో నా వంటి నాయకుడికి గుర్తింపు లేకపోవడం మనోవేదనకు గురి చేసింది. ఇది వ్యక్తిగత అసంతృప్తి కాదని పార్టీపై ఉన్న ప్రేమతో చెప్పిన మాటగా భావించాలి అని నరసింహారావు అన్నారు. మండల స్థాయిలో జరిగే కార్యక్రమాలు ఎమ్మెల్యే ఉగ్ర ఆశయాలకు అనుగుణంగా ఉండాలి. పార్టీ కోసం పనిచేసే ప్రతి కార్యకర్తను, నాయకుడిని కలుపుకొని ముందుకు వెళ్లినప్పుడే తెలుగుదేశం మరింత బలోపేతం అవుతుందన్నారు. రాబోయే రోజుల్లో ఈ అంశాన్ని పార్టీ నాయకత్వం గమనిస్తుందని ఆశిస్తున్నానని మేరుబోయిన నరసింహారావు తెలిపారు.



## చీకటికి వీరరామపురం గ్రామ ప్రజలు సన్మానం

హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: ప్రకాశం జిల్లా పార్లమెంట్ టిడిపి పార్టీ ఉపాధ్యక్షులు చీకటి వెంకటసుబ్బయ్య హనుమంతునిపాడు మండల పార్టీ అధ్యక్షులు సానికొమ్ము తిరుపతి రెడ్డి ఆధ్వర్యంలో హనుమంతునిపాడుమండలంలోనివీరాపురం గ్రామ పంచాయతీ టిడిపి నాయకులు యువకులు టిడిపి శ్రేణులు మండల నాయకులు పూలమాలవేసి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఎస్కే బాషా గోన యెహోనా గోన కొండయ్య, గోన దేవ సహాయం గోన ఏసేపు, గోన పెద్ద కొండయ్య, గోన జై రావు, గోన రాజేష్, గోన లోకయ్య, గోన మరి దాసు, గోన బాబు, గోన జస్వంత్, గోన శేఖర్, గోన ప్రభుదాస్, గోన పృథ్వి, గోన అంకయ్య, గోన కాంతారావు, గోన అంతోని, గోన సామెల్, గోన అచ్చయ్య, నందనవనం పంచాయతీ గిద్దా గరటయ్య, నందనవనం మాజీ ఎంపిటిసి కొండమల కృపయ్య తదితరులు పాల్గొని మండల సీనియర్ నాయకులు కార్యకర్తలు కలిసి సన్మానించడం జరిగినది.



## ప్రకృతి వ్యవసాయ విభాగం సమన్వయ సమావేశం

జరుగుమల్లి, మేజర్‌న్యూస్: రైతు సాధికార సంస్థ ఆంధ్రప్రదేశ్ కమ్యూనిటీ మేనేజ్ నేచురల్ వారి ఆధ్వర్యంలో మంగళవారం మండల సమైక్య కార్యాలయంలో మండల లెవెల్ వెలుగు వ్యవసాయ శాఖ ప్రకృతి వ్యవసాయ విభాగం సమన్వయ సమావేశం నిర్వహించారు ఈ కార్యక్రమానికి సింగరాయకొండ సబ్ డివిజన్ ఏడిఏ నిర్మల ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కొత్తగా నేషనల్ మిషిన్ అన్ నేచురల్ ఫార్మింగ్ పథకంలో భాగంగా ప్రకృతి వ్యవసాయం చేయించడం కోసం కొన్ని గ్రామాలు తీసుకోవడం జరిగిందని మరోసారి గుర్తు చేశారు.ఆ గ్రామాల్లో ఈ ఏడాది పంటలో ప్రకృతి వ్యవసాయ అమలు చేసే విధానం కార్యక్రమాలు గుర్తించారు. ఈ సమావేశంలో చర్చించుకోవడం జరుగుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో మెరాడ ఎన్జీవో రాణి ప్రకృతి వ్యవసాయ విభాగ రాజలక్ష్మి, ధనలక్ష్మి, శ్రీలక్ష్మి, మధు, గోపి పాల్గొన్నారు.



## విద్యార్థులకు శక్తి బృందం అవగాహన

చీరాల రూరల్, మేజర్‌న్యూస్: చీరాల పట్టణంలో, బాపట్ల జిల్లా ఎస్పీ పి ఉమామహేశ్వర్ ఆదేశాల మేరకు చీరాల డిఎస్పీ మొయిన్ సూచనలతో చీరాల 2వ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని లక్ష్మీపురంలో ఉన్న ఎమ్మెస్సార్ స్పోర్ట్స్ అకాడమీ లో శక్తి బృందం ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు, యువతకు శక్తి యాప్ యొక్క ఉపయోగాలు మరియు ప్రాముఖ్యత గురించి వివరిస్తూ అవగాహన కల్పించబడింది. అదనంగా, పోక్సో చట్టం, రహదారి భద్రత, ఆరోగ్య సంరక్షణ, మంచి అలవాట్లు, సానుకూల ఆలోచన, సాధారణ జ్ఞానం, కష్టపడి పని చేయడం ద్వారా విజయాన్ని సాధించే మార్గాలు వంటి అంశాలపై కూడా వివరాలు ఇచ్చారు.శక్తి బృందం సభ్యులు తెలిపారు, ఈ అవగాహన కార్యక్రమం యువతలో భద్రతా చైతన్యం, నైతిక విలువలు, ఆరోగ్యకర జీవన విధానం పట్ల అవగాహన పెంపొందించడంలో సహాయపడిందని. శక్తి టీం ఇంచార్జ్ ఎస్సై హరిబాబు, కానిస్టేబుల్ కె. సుబ్బారావు పాల్గొన్నారు.

## ముక్కోటి ఏకాదశి ఉత్తర ద్వార దర్శనానికి పోటెత్తిన భక్తులు



పిట్లలవానిపాలెం, మేజర్‌న్యూస్: మండలంలోని అల్లూరు గ్రామంలో కొలువై ఉన్నశ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారి దేవస్థానము లో ముక్కోటి (వైకుంఠ) ఏకాదశి ఉత్తర ద్వార దర్శనానికి భక్తులు పోటెత్తారు.ఉదయం 4 గంటలు నుండే భక్తులు క్యూ లైన్ లో అత్యధిక సంఖ్యలో బారులు తీరారు.క్యూకట్టారుఉదయం 5 గంటల నుండిఉత్తర ద్వార దర్శనంతో దక్షిణావృత శంఖు తీర్థాన్ని భక్తులకు ప్రత్యేకంగా అందజేసేలాఆలయ చైర్మన్ పెనుమత్స రవి వర్మ ప్రతిష్ట ఏర్పాట్లు చేశారు.ఈ ఉత్తర ద్వార దర్శనానికి దక్షిణావృత శంఖు తీర్థానికిభక్తులు రాష్ట్ర నలు ఓమూలల నుండే కాకుండా బాపట్ల జిల్లా లోని కర్లపాలెం పిట్లలవాని పాలెం నిజాంపట్నం నగరం చెరుకుపల్లి మండలాల్లోని పరిసర గ్రామాల్లోని భక్తులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.భక్తుల కోసం ప్రత్యేక క్యూ లైన్ కౌంటర్లనుఆలయానికి ఇరువైపులా ఏర్పాట్లు ఆలయ నిర్వహణ అధికారి ఎం వి ఎస్ వర్మ ఏర్పాట్లు చేశారు.ఆలయాన్ని విద్యుత్ దీపాలతో ప్రత్యేకంగా అలంకరించారు ఆలయ ప్రాంగణం భక్తులతో కిక్కిరిసి పోయి కిటకిటలు ఆడాయి పండుగవాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలోఆలయ ధర్మకర్తల మండలి ఉన్నారు.

## హిందూ సమ్మేళనాన్ని జయప్రదం చేయాలి



వేటపాలెం మేజర్‌న్యూస్ : వేటపాలెం బీబీహెచ్ జూనియర్ కళాశాల ఆవరణలో జనవరి 11వ తేదీన నిర్వహించనున్న హిందూ సమ్మేళన కార్యక్రమాన్ని హిందూ ప్రజలందరూ తమ ఇంట్లో పండుగగా భావించి జయప్రదం చేయాలని నిర్వాహకులు కోరారు. ఈ మేరకు మంగళవారం సాయంత్రం 6 గంటలకు పందిళ్లపల్లి గ్రామంలోని శ్రీ గంగా పార్వతీ సమేత పునుగు రామలింగేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో హిందూ బంధువుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో గ్రామ పెద్దలు పాల్గొని హిందూ సమాజ ఐక్యతను మరింత బలోపేతం చేసేలా రానున్న సమ్మేళనంలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కార్యక్రమ చైర్మన్ పత్తి వెంకట సుబ్బారావు, కార్యదర్శి కరణం మురళి పాల్గొని సమ్మేళనం లక్ష్యాలు, ప్రాధాన్యతను వివరించారు. అలాగే స్థానిక పెద్దలు పొగడదండ సుబ్బారావు, బండారు వెంకటేశ్వర్లు, ఏరాసు బసవేశ్వరరావు, పోలకం చంద్రశేఖర్, ఊటుకూరి శ్రీమన్నారాయణ, గుమ్మడి సుశీల, పృథ్వి రమేష్, పృథ్వి ముసలయ్య, పేరిచెర్ల బాలచంద్రతో పాటు గ్రామంలోని ఆలయ కమిటీ సభ్యులు, ఇతర గ్రామ పెద్దలు పాల్గొని తమ సంఘీభావాన్ని తెలియజేశారు.

## పూలమాలలు, శాలువాలు వద్దు.. పుస్తకాలు - పెన్నులే ముద్దు



గిద్దలూరు, మేజర్‌న్యూస్: నియోజకవర్గ కూటమి శ్రేణులకు, ప్రజలకు పిలుపునిచ్చిన ఎమ్మెల్యే అశోక్ రెడ్డి ..2026 నూతన సంవత్సర వేడుకల సందర్భంగా గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి ఒక ఆదర్శవంతమైన నిర్ణయం తీసుకున్నారు.జనవరి 1న తనకు శుభాకాంక్షలు తెలియజేయడానికి వచ్చే నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, నియోజకవర్గ ప్రజలు మరియు అధికారులు ఎవరూ కూడా పూలమాలలు, శాలువాలు, బొకేలు తీసుకురావద్దని ఆయన విజ్ఞప్తి చేశారు.పూలమాలలు, శాలువాల కోసం వృధాగా ఖర్చు చేసే బదులు, ఆ మొత్తంతో పుస్తకాలు మరియు పెన్నులు తీసుకురావాలని ఆయన కోరారు. ఇలా సేకరించిన విద్యా సామాగ్రిని నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పేద విద్యార్థులకు పంపిణీ చేద్దామని ఆయన తెలిపారు. "శుభాకాంక్షలు తెలిపే వారు ఇచ్చే "ఒక్క పుస్తకం – ఒక పెన్ను" ఒక పేద విద్యార్థి చదువుకు ఎంతో ఉపయోగపడుతుందని ఆడంబరాల కంటే అక్షర రూపంలో చేసే ఈ సాయం చిరస్థాయిగా నిలిచిపోతుందని" ఎమ్మెల్యే అశోక్ రెడ్డి పేర్కొన్నారు. రాజకీయ వేడుకలను సామాజిక బాధ్యతగా మార్చటం అనవసరమైన పూలమాలలు, శాలువాల ఖర్చును తగ్గించడం ద్వారా నిరుపేద విద్యార్థుల చదువుకు అండగా నిలువవచ్చన్నారు.



## ఎస్పీతో ప్రశంసలు అందుకున్న ఎస్ఐ నాగరాజు

కొమరోలు, మేజర్‌న్యూస్: కేసుల చేదింపు విషయంలో తక్కువ సమయంలో కేసులను పరిష్కరించిన ఎస్సై నాగరాజుకు జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు ప్రశంసిస్తూ ఉత్తమ ప్రశంసా పత్రాన్ని అందజేయడం జరిగింది. మార్చి నెలలో ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన ఎస్సై జె. నాగరాజు కేసుల పరిష్కార విషయంలో తనదైన శైలిలో అన్వేషించి, సిబ్బందిని వెంటపెట్టుకొని, పై అధికారుల సలహాలతో ఎప్పటికప్పుడు నిర్దేశించిన కేసుల్లో ముద్దాయిలను గుర్తించడం, తీసుకురావడం అరెస్టు చేయడం, అలాగే దొంగతనం కేసుల్లో చాకచక్యంగా వ్యవహరించి, దొంగలను గుర్తించటం వారి వద్ద నుంచి సొమ్మును ఫిర్యాదుదారులకు రికవరీ చేయడంలో చూపిన ప్రతిభకు నిదర్శనంగా జిల్లా స్థాయిలో జరిగిన పోలీసు సమీక్ష సమావేశంలో జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు స్థానిక ఎస్సై నాగరాజుకు ఉత్తమ ప్రశంస పత్రాన్ని అందించడం జరిగింది. ప్రశంసా పత్రాన్ని అందుకున్న ఎస్ఐకి పై అధికారులు, స్థానిక సిబ్బంది అభినందించడం జరిగింది.



## శ్రీవారి సేవలో ఉగ్గిరాల మార్కండేయులు

వేటపాలెం, మేజర్‌న్యూస్: వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని జనసేన పార్టీ వేటపాలెం మండల అధ్యక్షులు ఉగ్గిరాల మార్కండేయులు కుటుంబ సమేతంగా తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామిని దర్శించుకున్నారు. కలియుగ ప్రత్యక్ష దైవమైన తిరుమలేశుని దివ్య దర్శనంతో మనసుకు అపారమైన శాంతి, ఆనందం కలిగిందని ఆమె తెలిపారు. శ్రీవారి ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. అలాగే చీరాల నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని శ్రీవారిని మనస్ఫూర్తిగా ప్రార్థించినట్లు పేర్కొన్నారు.



## మ్యాథ్స్‌లో వందకు 100 సాధనతోనే సాధ్యం

తాళ్లూరు, మేజర్‌న్యూస్: 10వ తరగతి చదువు చున్న విద్యార్థులకు 100 రోజుల ప్రణాళికను అమలు చేయలని విద్యాశాఖ ఆదేశించినందున పరిశీలనాధికారిగా మండలస్థాయి అధికారులని నియమించడం జరిగిందని వ్యవసాయ శాఖ అధికారి బి ప్రసాద్ రావు తెలిపారు తాళ్ళూరు హైస్కూల్లో ను సందర్శించి, పదవ తరగతి విధ్యార్థులకు పలు సూచనలు చేయడం జరిగిందని ఆయన తెలిపారు.విధ్యార్థులతో ఏవో మాట్లాడుతూ సాధనలో మ్యాథ్స్‌లో 100 కి 100 సాధ్యమని, ప్రతి విధ్యార్థి, బాగా ప్రాక్టీస్ చేసి - మెళకువలు తెలుసుకొని, గుర్తించుకొని, ప్రతి అడుగు సరిగా వేస్తే, మంచి ఫలితాలు సాధిస్తారని ఆయన విద్యార్థులకు తెలిపారు.



## వెంకటరత్నంకు నివాళులర్పించిన వరికూటి

భట్టిప్రోలు,మేజర్ న్యూస్: మండల కేంద్రమైన భట్టిప్రోలు మండలానికి చెందిన వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు అదిన వెంకటరత్నం సోమవారం స్వర్గస్తులైయారు.వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి వేమూరు నియోజకవర్గ సమన్వయకర్త వరికూటి అశోక్ బాబు వైసీపీ నాయకులతో కలిసి అదిన వెంకటరత్నం పార్థివ దేహాన్ని మంగళవారం సందర్శించి ఘన నివాళు లర్పించారు.అశోక్‌బాబుతో పాటు టౌన్ ప్రెసిడెంట్ కుందేటి రమేష్,వైసీపీ నాయకులు కౌతరపు పిచ్చియ్య శాస్త్రి,కౌతరపు శ్రీనివాసరావు,సయ్యద్ నభి, గాదెల దాసు,పేరికిల శ్యాంసుందర్,కుక్కల వెంకట్రామయ్య ,వేల్పూరు చిన్నారి,కనపర్తి విక్టర్ రవి,లింగం శ్రీను,కొల్లిపర బుల్లియ్య,కనపర్తి కోటేశ్వ రరావు తదితర నాయకులు వెంకటరత్నం మృతదేహానికి నివాళులర్పించారు.

## గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి పంచాయతీ కార్యదర్శుల సహకారం: డిప్యూటీ ఎంపీడీవో



జరుగుమల్లి, మేజన్‌న్యూస్: గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ఆయా గ్రామాల సర్పంచులు తో పాటు పంచాయతీ కార్యదర్శుల సహకారం ఎంతో అవసరమని డిప్యూటీ ఎంపీడీవో కామేశ్వరరావు పేర్కొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 24 గ్రామాలు ఉన్నాయని అయినప్ప టికీ 15 సచివాలయాల్లో ఉన్నాయ న్నారు అయితే పడకేసిన పారిశుధ్యం వల్ల రోడ్డు మీద పశువులు కట్టివేయడం చెత్తాచెదాల రోడ్లమీద వేయటం మురుగునీరు తొలగించకపోవడం బీజింగ్ పౌడర్ చల్లగా పోవడం వీధిలైట్లు వెలకపోవటం వీటిపై ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు నిర్లక్ష్యం వహిస్తున్నట్లు సమాచారాలు వస్తున్నాయని మరోసారి గుర్తు చేశారు ఎవరో వస్తారు ఏదో చేస్తారని అనే విషయాలు మర్చిపోవాలి. తీసుకున్న జీతానికి న్యాయం చేయాలి మీ పంచాయితీలో సమస్యలు ఏంది ఆలోచించారా ఆ సమస్యలు పరిష్కారంకు నిధులు ఏ విధంగా చేపట్టాలో మండల స్థాయి అధికారులు సంప్రదించాలి కానీ కొన్ని పంచాయితీలలో పంచాయతీ కార్యదర్శులు సమాధానం నిర్లక్ష్యం వహిస్తున్నారు కాస్త పద్ధతి మార్చుకోవాలి లేకపోతే భవిష్యత్తులో ఇబ్బంది పడతారు చెప్పిన పని సక్రంగా చేస్తే ఆ సమస్య అప్పుడే పరిష్కారం మార్గం అవుతాయి పట్టించుకోకపోతే ఇక సమస్య అక్కడే ఉంటుంది మీ పంచాయతీలో ఏ గ్రామాలైన తాగునీటి సమస్య లోపించి ఉంటే వెంటనే మండల స్థాయి అధికారులకు తెలియపరచండి అంటూ డిప్యూటీ ఎంపీడీవో పంచాయతీ కార్యదర్శులకు తెలిపారు.





# టిడిపి ఉత్తమ కార్యకర్తలకు ఘన సన్మానం



పుల్లలచెరువు, మేజర్‌న్యూస్: యర్రగొండ పాలెం పట్టణ టిడిపి కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో సుపరిపాలన 4.1 కార్యక్రమంలో విశేష పాత్ర పోషించిన ఉత్తమ కార్యకర్తలను సన్మానించిన యర్రగొండపాలెం టిడిపి ఇంచార్జి గూడూరి ఎరిక్షన్ బాబు కార్యకర్తలందరికీ ప్రశంసా పత్రాలను అందజేసి వారి సేవలను అభినందించారు. సుపరిపాలన 4.1 కార్యక్రమం ద్వారా కూటమి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలపై ఇంటింటికీ వెళ్లి ప్రజల్లో అవగాహన పెంచడంలో కార్యకర్తలు కీలకంగా వ్యవహరిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. ప్రజలకు ప్రభుత్వ కార్యక్రమాలు చేరే విధానంలో కార్యకర్తల పాత్ర ఎంతో ప్రధానమైం దని,ఈ ప్రశంసా పత్రాలు వారి కష్టానికి, కట్టుబా టుకు గుర్తింపుగా నిలుస్తాయని ఎరిక్షన్ బాబు అన్నారు.ఈ సందర్భంగా కార్యకర్తల తో సమావే శమైన ఆయన పార్టీ బలోపేతం, గ్రామస్థాయి సమస్యలు, ప్రభుత్వ పథకాలను మరింత సమర్థంగా ప్రజలకు చేరవేయడం వంటి అంశాలపై సూచనలు చేశారు. కార్యకర్తలు ప్రజల్లో నమ్మకం పెంచడానికి నిజాయితీ, సేవాదృక్పథం చాలా ముఖ్యం అని గుర్తుచేశారు. కార్యక్రమానికి స్థానిక టిడిపి నాయ కులు, యూత్ నాయకులు, కార్యకర్తలు, గ్రామ స్థాయి ప్రతినిధులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

**స్వచ్ఛ భారత్ చెత్త ఆటోల ప్రారంభం**

యర్రగొండపాలెం పంచాయితీలో శుభ్రత సేవలను మరింత బలోపేతం చేయడానికి ప్రభు త్వం పంపిన స్వచ్ఛ భారత్ చెత్త ఆటోలను నియోజ కవర్గ టీడీపీ ఇంచార్జి గూడూరి ఎరిక్షన్ బాబు రిబ్బన్ కట్ చేసి ఆటోలను ప్రారంభించారు.శుభ్రత మీద ప్రత్యేక దృష్టి పెట్టిన ప్రభుత్వం పంపిన ఈ వాహనాలు గ్రామంలో చెత్త సేకరణను సులభతరం చేయనున్నాయి. ఈ సందర్భంగా ఎరిక్షన్ బాబు మాట్లాడుతూ స్థానిక ప్రజలకు మెరుగైన పారిశుధ్య సేవలు అందించేందుకు కృషి చేస్తామని తెలిపారు. లి2025లో కూటమి ప్రభుత్వం ప్రవేశ పెట్టిన పథకాలు చేసిన అభివృద్ధిలి రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తూ ముందుకు సాగుతున్నామని ఎరిక్షన్ బాబు పేర్కొన్నారు. తల్లికి వందనం పథకం ద్వారా ఇప్పటివరకు 10,090 కోట్లు విడుదలయ్యాయి. 67.27 లక్షల మంది విద్యార్థులకు సాయం చేరింది. విద్యాకి పెట్టుబడి పెడుతున్న ఈ ప్రభుత్వం నిజమైన భవిష్యత్ నిర్మాణం చేస్తోంది. స్త్రీ శక్తి పథకం ఆగస్టు 15 నుంచి ప్రారంభమై ఇప్పటివరకు 3.25 కోట్ల ఉచిత ప్రయాణాలు జరిగాయి. రైతు బలపడ్డాడంటే రాష్ట్రమే బలపడుతుందన్నారు. దీపం2 ద్వారా సంవత్సరానికి 3 ఉచిత గ్యాస్ సిలిండర్లు ఇప్పటికి 2 కోట్ల సిలిండర్లు పంపిణీ చేయడం చిన్న విషయం కాదని ఇందుకోసం 2,684 కోట్లు ఖర్చు చేశారన్నారు. ఎన్టీఆర్ భరోసా ద్వారా ఇప్పటి వరకు పించన్లకు మొత్తం50,000 కోట్లకు పైగా ఖర్చయిందని నెలకు 2,750 కోట్లు పంపిణీ అవుతున్నాయని ఇదే నిజమైన సామాజిక భద్రత అని ఆయన అన్నారు.మత్స్యకారులకు సంవత్సరానికి 20,000 చొప్పున భరోసా ఇచ్చి 250 కోట్లు ప్రభుత్వం విడుదల చేశారని తెలిపారు. నేతన్నలకు ఉచిత విద్యుత్, మర మగ్గాలకు 500 యూనిట్లు,మగ్గాలకు 200 యూనిట్లు అందిస్తున్నామని తెలిపారు.ఆటోడ్రైవర్ల కు 2.90 లక్షల మందికి సాయం 436 కోట్లు జమయ్యాయని తెలిపారు. 20 లక్షల ఎస్సి ఎస్టీ కుటుంబాలకు ఉచితంగా సోలార్ రూఫ్‌టాప్ క్రైమ్ రేట్ తగ్గించి, గంజాయి డ్రగ్స్‌పై ఈగిల్ టాస్క్ ఫోర్స్ కఠిన చర్యలు,3 రీజియన్ల అభివృద్ధి విశాఖ, అమరావతి, తిరుపతి,విశాఖ రైల్వే జోన్ కార్యాలయం పనులు,కేంద్రంతో సమన్వయం 90 కేంద్ర పథకాల పునరుద్ధరణ,సెమీకండక్టర్, స్టీల్ ప్లాంటుకు భారీ నిధులు, 1 లక్ష కోట్లు విలువైన నేషనల్ హైవే ప్రాజెక్టులు,రైల్వే ప్రాజెక్టులు, ప్రజామోదంతో 26 జిల్లాలని 28కి పెంచే ప్రక్రియ ఇవన్నీ మాటలు కాదు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కూటమి ప్రభుత్వంలో తీసుకువచ్చిన మార్పు,చేసిన అభివృద్ధి చేసిన పనులకు, ప్రవేశ పెట్టిన పథకాలుకు ప్రత్యక్ష సాక్ష్యాలు అని గూడూరి ఎరిక్షన్ బాబు పత్రిక సమావేశంలో వెల్లడి చేశారు.

# ప్రకృతి వ్యవసాయ విధానాలతోనే భూమి, ఆరోగ్యం పరిరక్షణ




చిన్నగంజాం, మేజర్‌న్యూస్: చిన్న గంజాం మండల సమాఖ్య కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ ప్రజా భాగస్వామ్య ప్రకృతి వ్యవసాయ విభాగం ఆధ్వర్యంలో ప్రత్యేక మండల సమాఖ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఏపిఎం సుబ్బారావు అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా ప్రకృతి వ్యవసాయ విభాగం అడిషనల్ జిల్లా ప్రాజెక్టు మేనేజర్ జె. మోహన్ మాట్లాడుతూ, ప్రకృతి వ్యవసాయ విధానాలను రైతులకు చేరువ చేయడంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, డిఆర్‌డిఎ%-%వెలుగు, వ్యవసాయ శాఖ సిబ్బంది సమన్వయంతో కృషి చేయాలని సూచించారు. ప్రకృతి వ్యవసాయంలో ఏడాది పొడవునా భూమిపై పంటలు ఉండేలా చూడాలని, పంట వైవిధ్యానికి కంచ పంటలు, అంతర పంటలు సాగు చేయాలని తెలిపారు. దేశీ సొంత విత్తనాల వినియోగం, తేలికపాటి దుక్కులు దున్నడం, భూమిలో సూక్ష్మక్రిముల వ్యాప్తికి పిఎండిఎస్ సాగు చేయడం అవసరమన్నారు. ఘన, ద్రవ జీవామృ తాల వినియోగం, పురుగులు-తెగుళ్ల నియం త్రణకు ఔషధ గుణాలున్న ఆకులతో తయారైన కషాయాల వాడకం ముఖ్యమని చెప్పారు. మొక్కల పెరుగుదల, పూత, పిందే మెరుగుదలకు కోడిగుడ్డు%-%నిమ్మరసం ద్రావణం, చాప బెల్లం ద్రావణం ఉపయోగించాలని వివరించారు.వ్యవసాయ అధికారి చంద్రశేఖర్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు, మన ఆరోగ్యాన్ని కాపాడు కోవడానికి, భూమి ఆరోగ్యం మెరుగుపరచడానికి ప్రకృతి వ్యవసాయమే ఏకైక మార్గమని పేర్కొన్నారు. ప్రతి రైతు భూసార పరీక్ష చేయించుకొని భూమిలోని పోషకాలపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. రసాయన వ్యవసాయంలో పండించిన పంటల్లో పురుగు మందు అవశేషాలు గుర్తించబడుతున్నాయని, అటువంటి పంటలను ఎగుమతి చేయలేకపోతున్నామని తెలిపారు. అందువల్ల ప్రతి రైతు ప్రకృతి వ్యవసాయాన్ని అవలంబించాల్సిన అవసరం ఉందన్నారు.

వెలుగు ఏపిఎం సుబ్బారావు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయమే ప్రధాన జీవనోపాధిగా ఉందని, ప్రకృతి వ్యవసాయాన్ని అలవాటు చేసి వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చడం ద్వారా పేదరికాన్ని తగ్గించవచ్చని తెలిపారు. వెలుగు ద్వారా రైతు ఉత్పత్తిదారుల గ్రూపులు, సంఘాలను ఏర్పాటు చేసి ప్రకృతి వ్యవసాయ ఉత్ప్రేరకాలు, వ్యవసాయ పరికరాలు అందజేస్తామని, సేంద్రియ విధానంలో పండించిన పంటలను కొనుగోలు చేస్తామని చెప్పారు.ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయం చేస్తున్న ఆదర్శ రైతులు రాజేష్, జయరావుశ్‌లను సన్మానించారు. కార్యక్రమంలో ఎంఈఓ విజయబాబు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ శరణ్, ఐసిడిఎస్ సిడిపిఓ సులోచన రాణి, ప్రకృతి వ్యవసాయ మాస్టర్ ట్రైనర్ భారతి, వెలుగు క్లస్టర్ కోఆర్డినేటర్లు, వీఏఏలు, మండల సమాఖ్య ప్రతినిధులు, గ్రామ సమాఖ్య ప్రతినిధులు, యానిమేటర్లు, ఫార్మర్ మాస్టర్ ట్రైనర్లు బి. జయమ్మ, శ్రీలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# రేపల్లె సబ్ డివిజన్ కార్యాలయాన్ని తనిఖీ చేసిన ఎస్పీ



రేపల్లె, మేజర్‌న్యూస్: వార్షిక తనిఖీల్లో భాగంగా బాపట్ల జిల్లా రేపల్లె సబ్ డివిజన్ కార్యాలయాన్ని జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్ ఐపీఎస్ మంగళవారం తనిఖీ చేశారు.ఈ తనిఖీల్లో భాగంగా సబ్ డివిజన్ కార్యాలయానికి సంబంధించిన రికార్డులను క్షుణ్ణంగా పరిశీలిం చారు. ఎస్సీ/ఎస్టీ, ఫోక్సో కేసులు మరియు ఎస్‌డీపీవో గారి పరిధిలో ఉన్న ప్రత్యేక కేసుల దర్యాప్తుకు సంబంధించిన సీడీ ఫైళ్లను నిశితంగా పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. సబ్ డివిజన్ పరిధిలో నెలకొన్న పరిస్థితులు, శాంతి భద్రతల అంశాలపై క్షుణ్ణంగా చర్చించారు. ఎవరైనా శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని, అసాంఘిక, చట్టవ్యతిరేక కార్యకలాపాల నియంత్రణలో కఠినంగా వ్యవహరించాలని పోలీస్ అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ వార్షిక తనిఖీల్లో భాగంగా రేపల్లె డీఎస్పీ కార్యాలయాన్ని తనిఖీ చేయడం జరిగిందని తెలిపారు. కార్యాలయంలో పెండింగ్‌లో ఉన్న ఎస్సీ, ఎస్టీ కేసులు పెండింగ్‌లో ఉన్న ఫోక్సో కేసుల సీడీ ఫైళ్లను పరిశీలించి, వాటిని ఏ విధంగా త్వరితగతిన దర్యాప్తు చేయాలనే విషయమై పలు సూచనలు ఇచ్చామన్నారు.రాబోయే నూతన సంవత్సరం నుంచి ప్రతి శనివారం నో యాక్సిడెంట్ డే కార్యక్రమాన్ని సమర్ధవంతంగా నిర్వహించాలని ఆదేశించామన్నారు. దీని వల్ల రోడ్డు ప్రమాదాలు తగ్గే అవకాశం ఉందన్నారు. జిల్లాలో మహిళలు, బాలికల సంరక్షణకు పెద్దపీట వేస్తున్నామని, గంజాయి అక్రమ రవాణా, అమ్మకాలను నిరోధించేందుకు కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.డిసెంబర్ 31 రాత్రి నూతన సంవత్సర వేడుకలను ప్రజలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని కోరారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించినా, మద్యం సేవించి వాహనాలు నడిపినా ఉపేక్షించబోమని హెచ్చరించారు. జిల్లా వ్యాప్తంగా ముఖ్యమైన ప్రదేశాలు, కూడళ్ల వద్ద పోలీస్ పికెట్లు ఏర్పాటు చేసి తనిఖీలు నిర్వహిస్తామని తెలిపారు. యువతపై కేసులు నమోదైతే భవిష్యత్తులో ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యో గాలు పొందడం కష్టతరమవుతుందని తెలిపారు. ఇతరులకు ఇబ్బందులు కలగకుండా ఆహ్లాదకరంగా వేడుకలు జరుపుకోవాలని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో రేపల్లె డీఎస్పీ ఏ. శ్రీనివాసరావు, రేపల్లె సబ్ డివిజన్ పరిధిలోని సీఐలు పట్టణ సీఐ మల్లికార్జునరావు రూరల్ సీఐ సురేష్ బాబు వేమూరు సీఐ ఆంజనేయులు చుండూరు సిఐ ఆనందరావు , ఎస్సైలు తదితరులు పాల్గొన్నారు

# ప్రశాంత వాతావరణంలో వేడుకలు జరుపుకోవాలి: ఎస్పీ

**సూర్య ప్రతినిధి బాపట్ల**



నూతన సంవత్సర వేడుకలను జిల్లా ప్రజలు ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకోవాలని జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వరరావు ఒక ప్రకటనలో కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా శాంతియుత వాతావరణంలో నూతన సంవత్సర వేడుకలు నిర్వహించుకోవాలన్నారు. ఇతరుల మనోభావాలు దెబ్బతినకుండా, ఆకతాయి పనులకు పాల్పడకుండా, ఎదుటివారిని ఇబ్బంది పెట్టకుండా వ్యవహరించాలన్నారు. ట్రిపుల్ రైడింగ్, రాంగ్‌రూట్ డ్రైవింగ్ చేయవద్దని, బైక్ ల సైలెన్సర్ లు తీసివేసి రణగొణ ధ్వనులను సృష్టిస్తూ వాహనాలను నడిపినా, మద్యం సేవించి వాహనాలను నడిపిన సదరు వాహనాలను సీజ్ చేసి వాహన చోదకులపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించే వారిపై కేసులు నమోదు చేసి కోర్టులో హాజరు పరుస్తామ న్నారు. గుంపులు, గుంపులుగా తిరుగుతూ ఇతరులను ఇబ్బంది లకు గురిచేసే వారిని ఉపేక్షించ బోమన్నారు. బాణాసంచా కాల్చ డం, పరిమితికి మించిన ధ్వనితో డీజేలు ఏర్పాటు చేయడం చట్ట విరుద్ధమన్నారు. నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరంగా కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు. ముఖ్యంగా యువతపై కేసులు నమోదైతే భవిష్యత్‌లో ప్రభుత్వ, ప్రవేటు ఉద్యోగా లలో చేరాలంటే ఇబ్బందులు ఎదురవుతాయని గ్రహించాలన్నారు. చట్టాన్ని ఉల్లంఘించి నమోదైన కేసులతో నూతన సంవత్సరంలో అడుగు పెడతారో (లేదా) నూతన సంతోషంతో కొత్తగా ఎంచుకున్న ఆశయాలను సాధించే లక్ష్యంతో నూతన సంవత్సరంలో అడుగుపెడతారో అనేది దృష్టిలో ఉంచుకొని యువత శాంతియుత వాతావరణంలో వేడుకలు నిర్వహించుకోవాలని ఎస్పీ సూచించారు. అనుమతులు లేకుండా ఎలాంటి ఈవెంట్లు నిర్వహించినా కఠిన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ హెచ్చరించారు. న్యూ ఇయర్ సందర్భంగా రాత్రి ఒంటి గంట తర్వాత ప్రజలు రోడ్లపై తిరగరాదని తెలిపారు. జిల్లా పోలీస్ అధికారులు డిసెంబర్ 31 బుధవారం రాత్రి జిల్లాలో ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా పటిష్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసుకోవాలన్నారు. ముఖ్యమైన కూడళ్లలో పోలీస్ పికెట్ లను ఏర్పాటు చేయాలన్నారు. పెట్రోలింగ్ ముమ్మరంగా నిర్వహిస్తూ వాహన తనిఖీలు, డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపట్టాలన్నారు. బైక్ ల సైలెన్సర్ లు తీసివేసి రణగొణ ధ్వనులను సృష్టిస్తూ నడిపే వాహనాలను సీజ్ చెయ్యాలని ఎస్పీ వివరించారు.

# జిల్లా ప్రజలకు మెరుగైన వైద్యం: కుటుంబ సంక్షేమశాఖ కమిషనర్ వీరపాండ్యన్

**సూర్యప్రతినిధి, బాపట్ల**



అత్యాధునికమైన వైద్యం, మెరుగైన వైద్య సేవలు జిల్లా ప్రజలకు అందుబాటులోకి రానున్నాయని రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమశాఖ కమిషనర్ వీర పాండ్యన్ తెలిపారు. చీరాల ప్రాంతీయ వైద్యశాల ఆవరణలో రూ.2.5 కోట్లతో ఇండియన్ పబ్లిక్ హెల్త్ ప్రమాణాలతో నూతనంగా నిర్మిస్తున్న ఇంటిగ్రేటెడ్ ల్యాబ్ ను కమిషనర్ వీర పాండ్యన్, జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ కలిసి మంగళవారం ఆకస్మికంగా పరిశీలించారు. వైద్యశాల ప్రాంగణమంతా పరిశీలించారు. అధునాతనమైన సాంకేతిక పరిజ్ఞానంతో నిర్మిస్తున్న క్రిటికల్ కేర్ యూనిట్ ను కమిషనర్, కలెక్టర్ కలిసి పరిశీలించారు. రూ.25 కోట్లతో నాలుగు అంతస్తులు ఉండేలా చేపట్టిన భవనం నిర్మాణ పనులను పరిశీలించారు. క్రిటికల్ కేర్ యూనిట్ 50 పడకలతో నిర్మిస్తున్నట్లు చెప్పారు. ఈ భవన నిర్మాణం పూర్తయితే ప్రజలకు ఎంతో మంచి సేవలు అందుతాయన్నారు. జిల్లాలో చేపట్టిన భవనం నిర్మాణ పనులను కలెక్టర్ వివరించారు. ఏపీఎంఐ డి సి ద్వారా జరుగుతున్న పనులపై ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నామని కమిషనర్ కు కలెక్టర్ వివరించారు. ప్రస్తుతం చీరాల ప్రాంతీయ వైద్యశాలకు రోగులు అధికంగా వస్తున్నారన్నారు. ప్రతిరోజు 200 మంది నుంచి రక్త నమూనాలు సేకరిస్తున్నందున ఇంటిగ్రేటెడ్ ల్యాబ్ అవసరం అవుతుందన్నారు. ప్రజల అవసరాలను గుర్తించి బాపట్లకు ప్రభుత్వం ఇంటిగ్రేటెడ్ ల్యాబ్ మంజూరు చేసిందని వివరించారు. ఆయన వెంట జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ ఎస్ విజయమ్మ, వైద్యాధికారులు ఉన్నారు.

# తిరుమలనాథస్వామి దేవస్థానంలో ముక్కోటి ఏకాదశి



సిఎస్ పురం,మేజర్‌న్యూస్: వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని మంగళవారం మండలంలోని అయ్యలూరివారిపల్లె పంచాయతీ తిరుమల కొండపై వెలసిన శ్రీదేవి భూదేవి సమేత తిరుమలనాథస్వామి దేవస్థానం నందు ముక్కోటి ఏకాదశి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా దేవ స్థానం నందు ఉత్తర ద్వారద ర్శనం ఏర్పాటు చేసి ఉదయం శ్రీదేవి భూదేవి సమేత తిరుమలనాథస్వామికి పంచామృత అభిషే కం పూజలు నిర్వహించి అనంతరం పట్టువస్త్రాలు పూలమాలలతో అలంకరణ చేసి పూజలను నిర్వహించారు. తదుపరి ఉత్తరద్వార దర్శనం స్వామిఅమ్మవార్లను ప్రత్యేక పల్లకీ నందు ప్రతిష్టించి పూజలుచేసి భక్తులకు ఉత్తర ద్వారదర్శనం ద్వారా స్వామిఅమ్మవార్లను దర్శించుకుని పూజలుచేసి తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం శ్రీదేవి భూదేవి సమేత తిరుమలనాథస్వామిని దేవస్థానం ఆవరణలో భక్తుల గోవిందనామస్మరణల మధ్య ప్రదక్షిణలు నిర్వహించి తదుపరి మహా నైవేద్యం సమర్పించి హారతులు ఇచ్చి తీర్థప్రసాదాలు అందజేశారు.అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు.వైకుంఠ ఏకాదశి పర్వదినం సందర్భంగా పరిసర గ్రామాల నుండి భక్తులు అధికసంఖ్యలో పాల్గొని స్వామివార్లను దర్శించుకున్నారు. భక్తులకు ఇబ్బందులు లేకుండా దేవస్థానం అభివృద్ధి కమిటీ చైర్మన్ డాక్టర్ తులాబందుల చలమయ్యనా యుడు, దేవస్థానం నిర్వాహకులు, గ్రామపెద్దలు, స్వామివారి సేవకులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.



## 'సూర్య' నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: సమస్యలు అధికారులకు చేరేలా కలు రాసి వాటి పరిష్కారానికి కారణమవుతున్న నేటి దినపత్రిక సూర్య పని తీరు భేష్ అని దోర్నాల తాసిల్దార్ సిహెచ్ అశోక్ కుమార్ రెడ్డి ప్రశంసించారు. మంగళవారం తన చాంబర్‌లో సూర్య 2026 క్యాలెండర్ ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో సూర్య దినపత్రిక క్రమశిక్షణతో పని చేసి అధికారులకు పూర్తి సహాయ సహకారాలు అందించి ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరేలా కృషి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో సూర్య రిపోర్టర్ కందుల కాశిరెడ్డి, ఆర్ఐ వెలుదండ్ల నాగేశ్వరరావు, వీఆర్వో రవికుమార్, రిపోర్టర్ నాయక్ పాల్గొన్నారు.



## సూర్య క్యాలెండర్ ఆవిష్కరణలో బిజెపి నాయకులు

గిద్దలూరు, మేజర్‌న్యూస్: నేటి దినపత్రిక సూర్య నూతన క్యాలండర్‌ను గిద్దలూరు సూర్య రిపోర్టర్ మోతుకూరి నెమలిగుండం సమక్షంలో గిద్దలూరు పట్టణ బీజేపీ అధ్యక్షులు అప్పిసెట్టి ఉదయ్ శంకర్ ఆధ్వర్యంలో జిల్లా బీజేపీ ప్రధాన కార్యదర్శి డాక్టర్ జెవి నారాయణ ముఖ్య అతిథిగా క్యాలండర్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా మాజీ ఉపాధ్యక్షులు భవనాసి వెంకట రామాంజనేయులు, మాజీ ఎస్‌సి మోర్చ ప్రధాన కార్యదర్శి మట్టే మల్ల పుల య్య, పట్టణ బీజేపీ ఉపాధ్యక్షులు కొప్పరపు నాగేశ్వర రావు, మునగనూరి రామకృష్ణ, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు పాల్గొన్నారు.



## స్వామి సన్నిధిలో పువ్వాడి వెంకటేశ్వర్లు

పీసీపల్లి, మేజర్‌న్యూస్: ముక్కోటి ఏకాదశి పండుగను పురస్కరించుకుని పట్టణంలోని సత్యనారాయణ స్వామి దేవస్థానంలో మంగళవారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ మండల మాజీ అధ్యక్షుడు పువ్వాడి వెంకటేశ్వర్లు పాల్గొని దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేదపండితుల ఆశీస్సులతో స్వామివారికి ప్రత్యేక అర్చనలు నిర్వహించి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. ప్రజల సంక్షేమం, గ్రామాభివృద్ధి, ప్రాంతంలో శాంతి సౌభాగ్యాలు నెలకొనాలని ఆయన స్వామివారిని ప్రార్థించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల సీనియర్ నాయకులు ప్రముఖ బిల్డర్ పువ్వాడి వెంకటేశ్వర్లు, నియోజకవర్గ మాజీ తెలుగు యువత అధ్యక్షుడు తడికమల్ల సుబ్బారావు, కంబాలదిన్నె గ్రామ టిడిపి అధ్యక్షుడు మన్నం రమణయ్య పాల్గొన్నారు.



## కటాకనిపల్లి, రామచేంద్రకోటలో అవగాహన

పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: డ్రోన్ టెక్నాలజీ ద్వారా పురుగు మందుల పిచికారీపై రైతులకు ప్రదర్శన క్షేత్రం, అవగాహనా కార్యక్రమం కటాకనిపల్లి, రామచేంద్రకోట గ్రామాలలో వ్యవసాయ శాఖ, దోర్నాల వారు నిర్వహించారు. ఈ డ్రోన్ ద్వారా మినుము, మొక్కజొన్న పంటలలో డ్రోన్ ద్వారా పురుగు మందులు, నానో యూరియా పిచికారీ చేపించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి డి.జవహర్ లాల్ నాయక్ మాట్లాడుతూ ఈ డ్రోన్ ప్రభుత్వం 80శాతం రాయితిపై రైతులకు అందజేస్తున్నట్లు తెలిపారు.

# కలెక్టర్ ఆదేశాలను కూడా పట్టించుకోలేదు

### కలెక్టరేట్ వద్ద బాధితులతో నీలం ఆందోళన, డిఆర్వోకి వినతి



ఒంగోలు, మేజర్‌న్యూస్ : దళిత ఎంటెక్ పోస్ట్ గ్రాడ్యుయేట్ మైరాల నళినీ బలవన్మరణం కేసులో దళిత హక్కుల నేత నీలం నాగేంద్రరావు డిమాండ్ మేరకు నిందితుల అరెస్టుకు, ఆర్డీఓ విచారణకు కలెక్టర్ రాజాబాబు ఆదేశాలు జారీ చేశారు. మంగళవారం కలెక్టరేట్ ముందు దళిత హక్కుల పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో మైరాల నళినీ బలవన్మరణం, ఎస్సీ ఎస్టీ కేసులో నిందితుల అరెస్టు కోరుతూ ఆందోళన జరిగింది. ఈ సందర్భంగా నీలం నాగేంద్ర రావు మాట్లాడుతూ నళినీ మాల కులస్తురాలు కాబట్టే కేసు దర్యాప్తుపై కుల వివక్ష, అధికార పార్టీ నాయకుల ప్రభావం ఉందన్నారు. ఈ నెల 10న కలెక్టర్ రాజాబాబుని కలిసి, నళినీ కేసు గురించి మాట్లాడానని, నిందితుల్ని అరెస్టు చెయ్యాలని కలెక్టర్ ఎస్పీకి లేఖ రాశారన్నారు. కలెక్టర్ లేఖకు కూడా పోలీసులు స్పందించలేదన్నారు. నళినీ బలవన్మరణానికి పాల్పడి 24రోజులు, కలెక్టర్ లేఖకు 20 రోజులు దాటినా న్యాయం బాధిత కుటుంబం దాకా రాలేదన్నారు. అందుకే కలెక్టరేట్ ముందు ఆందోళన చేస్తున్నామన్నారు. కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్‌లో ఉండటంతో డీఆర్ఓ ఓబులేసు తన ఛాంబర్‌కు వచ్చి నాగేంద్రతో మాట్లాడారు. కలెక్టర్ ఆదేశాలైనా అమలు జరిగేలా చూడాలని నాగేంద్ర డీఆర్వోను కోరారు. సమస్య తీవ్రతను గ్రహించిన డీఆర్ఓ ఓబులేసు కలెక్టర్‌కు విషయం చెప్పారు. నిందితుల్ని అరెస్టు చెయ్యాలని, బాధిత కుటుంబాన్ని ఆదుకునేందుకు ఆర్డీఓ విచారణ నివేదిక ఇవ్వాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు యాదాల రాజ్ శేఖర్, కట్టా సుధా, జమున, మాల మహానాడు నాయకులు కాకుమాను రవి, దళిత నాయకులు పత్రా బంగారం, జీవరత్నం, కబాడీ పాలెం యూత్ రాజేష్, పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు.

# రిమ్స్ అవుట్ పోస్టు కానిస్టేబుల్‌పై చర్యలు తీసుకోవాలి

### ఫిర్యాదుల తారుమారుపై ఎస్పీకు ఫిర్యాదు చేసిన సుజన్ మాదిగ బృందం

ఒంగోలు, మేజర్‌న్యూస్: ఒంగోలు రిమ్స్ వైద్యశాలలో సెక్యూరిటీ గార్డ్‌గా పని చేస్తున్న దళిత మహిళ అలేఖ్యను కులంపేరుతో దూషించి, కత్తితో దాడిచేసిన భాషతో పాటు అతని కుటుంబ సభ్యులపై హత్యాయత్నంతో పాటుగా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసును నమోదు చేయాలని మాదిగ సంక్షేమ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు కొమ్మ సుజన్ మాదిగ తెలియజేశారు. మంగళవారం జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజుకు మాదిగ సంక్షేమ పోరాట సమితి ఆధ్వర్యంలో, వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన జిల్లా ఎస్‌పితో మాట్లా డుతూ రిమ్స్ ఆసుపత్రిలో కుల దూషణకు పాల్పడి, దాడులు జరపబడి బాధితులు రిమ్స్ ఆసుపత్రికి వెళితే, అక్కడ అవుట్ పోస్టులో ఉన్న కానిస్టేబుల్ ఏడుకొండలు బాధితుల ఇచ్చిన ఫిర్యాదు కాకుండా, వాటిని మార్చి నిందితులతో కుమ్మక్కయి ఫిర్యాదు లను తారుమారు చేస్తున్నారని, సుజన్ మాదిగ ఎస్పి దృష్టికి తీసుకువచ్చారు. దీంతోపాటుగా 307 హత్యాయత్నం చట్టం కింద మాత్రమే కేసు నమోదు చేశారని, దీనిని ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద సెక్షన్ ఆల్టర్ చేయాలని కోరారు. బాధిత మహిళ అలేఖ్య కు జరిగిన అవమానం, కత్తితో దాడి చేసిన విషయాలను ఎస్పీకి వివరించారు. దీంతోపాటుగా అవుట్ పోస్టులో బాధితుల ఫిర్యాదును తారుమారు చేస్తున్న కానిస్టేబుల్ ఏడుకొండలు పై చర్యలు చేపట్టాలని కోరగా, ఆ సమాచారాన్ని పూర్తిగా తెలుసుకున్న ఎస్ పి, కానిస్టేబుల్ ఏడుకొండలను తక్షణమే విఆర్‌కి పిలిపించాలని, సంబంధిత పోలీసు అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఇటీవల చీమకుర్తి మండలం కె.వి పాలెం లో జడ్పిటిసి వేమా శ్రీనివాసరావు ఇంటిలో జరిగిన దొంగతనం కేసును సత్వరమే పరిష్కరించమని ఎస్పీని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో దళిత సంఘాల ఐక్యవేదిక జాతీయ అధ్యక్షులు డాక్టర్ చప్పిడి వెంగళరావు, ఎం ఎస్ పి ఎస్ ప్రతినిధులు గద్దె త్యాగరాజు, కొలకలూరి విజయ్ కుమార్, తేళ్ల జయరాజ్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి నాయకుల ప్రత్యేక పూజలు



సిఎస్ పురం,మేజర్‌న్యూస్,వైకుంఠ ఏకాదశి సందర్భంగా మంగళవారం మండలంలోని శీలంవారిపల్లె గ్రామంలోని శ్రీదేవి భూదేవి సమేత వెంకటేశ్వరస్వామి అదేవిధంగా బోయమడుగుల పంచాయతీ బాలుపల్లె గ్రామంలోని శ్రీవెంకటేశ్వరస్వామి దేవస్థానంలలో ప్రత్యేక పూజలు చేశారు.ఈసందర్భంగా దేవస్థానాలను పూలమాలలతో అలంకరణ చేసి వైకుంఠ ద్వారదర్శనం ఏర్పాటుచేసి పూజలను నిర్వహించారు. ఉదయం స్వామివార్లకు పంచామృత అభిషేకం పూజలుచేసి అలంకరణ చేసి పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈసందర్భంగా బాలుపల్లె వెంకటేశ్వరస్వామి దేవస్థానంలో మండల టిడిపి నాయకులు ప్రముఖులు ప్రత్యేక పూజలు చేశారు. ఈసందర్భంగా దేవస్థానం నిర్వాహకులు స్వామివారి శేషవస్త్రంతో నాయకులను సత్కరించారు. ఈకార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు, ప్రజా ప్రతినిధులు, అభిమానులు పాల్గొన్నారు.

## ముక్కోటి ఏకాదశి ఉత్తర ద్వార దర్శనానికి భక్తుల రద్దీ

పుల్లలచెరువు, మేజర్‌న్యూస్: మండలంలో మంగళవారం వైకుంఠ ఏకాదశి ఘనంగా నిర్వహించారు.కోదండ రామస్వామి దేవస్థానంలో తెల్లవారుఝాము నుంచే ఉత్తర ద్వార దర్శనం కోసం భక్తులు భారీగా తరలివచ్చారు. హరిదాసుల నగర సంకీర్తనతో పురవీధులన్నీ మారుమోగాయి. ఆలయ ధర్మకర్తలు జానకీరఘు, ఆర్యవైశ్య సంఘ అధ్యక్షులు గోపవరపు గురునాధం మాట్లాడుతూ వైకుంఠ ఏకాదశి రోజున ఉత్తర ద్వారం ద్వారా దర్శనం చేస్తే మోక్షప్రాప్తి కలుగుతుందని పురాణాల విశ్వాసమన్నారు.పూజారి శేషభట్టారు.

## బీజేపీ నాయకులు కార్యకర్తలపై దాడులు ఖండిస్తున్నా

### అప్పిశెట్టి ఉదయ్ శంకర్ భారతీయ జనతా పార్టీ గిద్దలూరు పట్టణ అధ్యక్షులు



గిద్దలూరు మేజర్ న్యూస్ గిద్దలూరు పట్టణము లో భారతీయ జనతా పార్టీ నాయకుల మీద దాడులు చేస్తూ కార్య కర్తల మనోధైర్యం దెబ్బతీస్తున్న వ్యక్తుల కు అపి శెట్టి ఉదయ్ శంకర్ అనే నేను మీరు దాడులు చేస్తే ఊరుకునేది లేదు ఎవరు అయినా సమస్యలు ఉంటే పరిష్కారము చేసుకోవాలి అంతే కాకుండా ఈ రోజు సాయంత్రము మా నాయకుడు చిరు వ్యాపారము చేసుకుంటూ జీవనము సాగిస్తున్న జనార్దన్ ఊరిలో లేని సమయంలో వారు నిర్వహిస్తున్న షాప్ నుంచి అతని కుమారుని అపహరించి అతని మొబైల్ పగులగొట్టడము జరిగింది ఇటువంటి పిరికి చర్యలకు భయపడేదిలేదు ఇటువంటి చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నా ఈ సంఘటన ను పోలీస్ డిపార్ట్మెంట్ వెంటనే చర్యలు తీసుకోవాలని మరల ఇటువంటి ఘటనలు జరగకుండా చూడాలని కోరుతున్నాను.

## విశ్రాంత అర్చకులు దక్షిణామూర్తి మృతి

### పలువురు ప్రముఖుల నివాళి

పంగులూరు, మేజర్‌న్యూస్: మండలంలోని పలు దేవాలయాల్లో అర్చకులుగా పనిచేసే నిత్యం దైవారాధన చేసిన చందలూరి దక్షిణామూర్తి (90) సోమవారం సాయంత్రం అనారోగ్యంతో మృతి చెందారు. కొద్దికాలంగా వయోభారంతో విశ్రాంత అర్చకులు గా ఉన్న దక్షిణామూర్తి మరణించడంతో గ్రామంలో విషాద ఛాయలు అలముకున్నాయి. దక్షిణామూర్తి కుమారులు వెంకట్రావు గ్రామీణ వైద్యులుగా అందరికీ సుపరిచితులు, రెండవ కుమారుడు నారాయణ రావు ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్నారు. దక్షిణామూర్తి పార్థీవ దేహానికి పలువురు నివాళులర్పించారు. త్రిపురాంతకం సర్కిల్ ఇన్స్పెక్టర్ అస్సాన్ , తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు రావూరి రమేష్ దక్షిణామూర్తి పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. నాయకులు బాచిన చౌదరి బాబు, బాచిన త్రివేణి బాబు, రాయిని రామకృష్ణ, రాయిని వెంకట సుబ్బారావు, చిలుకూరి సాంబశివ, ఐ సుబ్బారావు పలువురు గ్రామస్తులు దక్షిణామూర్తి మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులు అంత్యక్రియలు నిర్వహించారు.

## మార్కాపురం జిల్లాను ఏర్పాటు హర్షణీయం



ఒంగోలు, మేజర్‌న్యూస్: మార్కాపురం ప్రత్యేక జిల్లాగా చేసి పశ్చిమ ప్రాంతవాసుల కలను కూటమి సర్కార్ సకారం చేసిందని గజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు వినుకొండ రాజారావు హర్షం వ్యక్తంచేశారు. బేస్తవారిపేట మండలం కొత్తపేట గ్రామ నివాసిగా తాను రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకి ప్రత్యేక కృతజ్ఞతలను మంగళవారం పత్రికా ప్రకటన ద్వారా తెలియజేశారు. గతంలో ప్రకాశం జిల్లా ఏర్పాటు మూడు వెనుకబడిన ప్రాంతాలు నుండి గుంటూరు, నెల్లూరు కర్నూలు నుండి కొంత భాగం తీసుకుని ప్రకాశం జిల్లాను ఏర్పాటుచేశారు. కూటమి ప్రభుత్వానికి మార్కాపూర్ డివిజన్ వాసులందరూ కృతజ్ఞతలు తెలుపుకునే అవకాశం వచ్చిందని, మా ప్రాంత ప్రజల ఆకాంక్ష నెరవేర్చినందుకు రాష్ట్ర నలుమూలల నుంచి మార్కాపూర్ డివిజన్ వాసులమైనమేము హర్ష వ్యక్తం చేస్తున్నామన్నారు.

## అటల్ స్మృతి సమ్మేళనంలో బీజేపీ నాయకులు



గిద్దలూరు మేజర్‌న్యూస్: జిల్లా పర్యటనలో భాగంగా గిద్దలూరు అసెంబ్లీలో జిల్లా బీజేపీ అధ్యక్షులు సెగ్గం శ్రీనివాసులు సాయి బాబా ఫంక్షన్ లో అటల్ స్మృతి సమ్మేళనంలో పాల్గొనడం జరిగింది. ఈ కార్య క్రమం పట్టణ బీజేపీ అధ్యక్షులు అప్పిశెట్టి ఉదయ్‌శంకర్ ఆధ్వర్యంలో జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ జె వి నారాయణ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్య క్రమం లో దండు శ్రీనివాసులు,మాజీ జిల్లా ఉపాధ్యక్షులు భవ నాని వెంకట రామాంజనేయులు,సీనియర్ నాయకులు పిడతల రమేష్ రెడ్డి,బాదుల్ల,మాజీ ఎస్ సి మోర్చ ప్రధాన కార్యదర్శి మట్టె మల్ల పుల్లయ్య,పట్టణ ఉపాధ్యక్షులు కొప్పరపు నాగేశ్వర రావు,ముప్పు రీ శ్రీనివాసులు,రాజ గోపాల్ రెడ్డి,దూదేకుల మహేష్,గుమ్మ రాముడు కె నరసింహులు,వెంకట రామిరెడ్డి,వెంకటేశ్వర రెడ్డి బాదం కిషోర్ మరియు నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది. ఈ కార్య క్రమం లో అటల్ బిహారీ వాజ్ పాయ్ చేపట్టిన ప్రభుత్వ పథకాలు,పార్టీ పునర్నిర్మాణం చేయవలసిన అవసరం చాలా ఉందని తెలియ చేయడం జరిగింది,రాబోయే రోజుల్లో పార్టీ అభివృధి బలోపేతానికి నాయకులు కార్యకర్తలు అందరూ తప్పకుండా కృషి చేయాలని సూచించడం జరిగింది.

## పిల్లలపై లైంగిక దాడులను అరికట్టాలి

### ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ భగీరధి దేవి

ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఒంగోలు రిమ్స్‌లోని బాల భవిత కేంద్రంలో మంగళవారం 'బాలలపై లైంగిక దాడుల నివారణ' గురించి జిల్లా స్థాయి శిక్షణ కార్యక్రమాన్ని రాష్ట్రీయ బాల స్వస్థ్య కార్యక్రమం ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ భగీరధి దేవి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా బాలల సత్వర చికిత్స కేంద్రం మెడికల్ ఆఫీసర్ ప్రీతం, డిఈఐసి మేనేజర్ స్టెఫీగ్రాఫ్, చైల్డ్ సైకాలజిస్ట్ కరవది అనిల్ పాల్గొని మాట్లాడారు. పిల్లలపై లైంగిక దాడులు రకాలు, పిల్లలపై మానసిక గాయాలు వాటి ప్రభావాలు, పిల్లల ప్రవర్తనపై శిక్షణ ఇచ్చారు. అలాగే పిల్లలపై అకృత్యాలు జరగకుండా చూడవలసిన బాధ్యత అందరిపై ఉందని పిల్లలకు అవగాహన హద్దులు కమ్యూనికేషన్ గురించి చెప్పాలని సిబ్బందికి తెలియజేశారు. ముఖ్యంగా పిల్లల రక్షణ చట్టాలైన ఫోక్సో -2012 చట్టం గురించి అలాగే చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ 1098 టోల్ ఫ్రీ నెంబర్ గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో బాల భవిత కేంద్రం ఫిజియోథెరపిస్ట్ డాక్టర్ సునీత, డెంటిస్ట్ డాక్టర్ జయలక్ష్మి, ఎర్లీ ఇంటర్వెన్షనిస్ట్ విద్య, సోషల్ వర్కర్ రాము, జిల్లా నలుమూలల నుంచి మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్లు ఏఎన్ఎంలు పాల్గొని విజయవంతం చేశారు.

